www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
వెలుతురు
తెలుగు దినపత్రిక
శనివారం 14 జూన్ 2025
సంపుటి :07 సంచిక : 18 , పేజీలు : 12 వెల:రూ.5/-



అదిలాబాద్ ఇంచార్జి మినిస్టర్ గా నియమించబడిన జూపల్లి కృష్ణా రావు గారిని తెలంగాణ అంబేద్కర్ సెక్రటేరియట్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువ తో సన్మానించి అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే పాయల్ శంకర్

హైదరాబాద్ వెలుతురు జూన్ 13:

# ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభం

- హెచ్ఎండీఏ, మున్సిపల్ లేఅవుట్లలో పాఠశాలలు ఏర్పాటు
- పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపే తమ లక్ష్యం
- విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కల్పించేలా బోధన
- అందుకు అనుగుణంగా విద్యా వ్యవస్థలో మార్పులు
- అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం రేవంత్

**హైదరాబాద్,జూన్13( వెలుతురు):** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపే తమ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం విద్యాశాఖపై సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్.. ప్రతీ విద్యార్థికి నాణ్యమైన అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. ఇందుకు అవసరమైన మౌలిక వసతులు, ఉపాధ్యాయులకు శిక్షణ, ఇతర సదుపాయాల కల్పనకు ఎంత వ్యయమైనా వెనుకాడేది లేదని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో 20 మంది కన్నా ఎక్కువ పిల్లలున్న





## సిఎం రేవంత్‌ను కలిసిన సిపిఆర్‌వో మల్సూర్

**హైదరాబాద్,జూన్13( వెలుతురు):** సిఎం రేవంత్ రెడ్డికి కొత్తగా సీపీఆర్వో గా గుర్రం మల్సూర్ నియమితులయ్యారు. గతంలో అనేక కీలక పదవులు నిర్వహించిన మల్సూర్ నాటి కేంద్రమంత్రి వేణుగోపాలాచారి వ్యవ పిఎస్‌గా కూడా పని చేశారు. తనను సిపిఆర్‌వోగా నియమించిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సిఎం మల్సూర్‌ను అభినందించారు. ఇప్టపి వరకు సిపిఆర్‌వోగా పనిచేసిన అయోధ్యారెడ్డి సమాచార కమిషనర్‌గా నియమితులయ్యారు.



## సీజీఎఫ్ నిధులు పారదర్శకంగా వినియోగించాలి

- టెంపుల్ టూరిజాన్ని విస్తృతంగా ప్రోత్సహించాలి.
- రాష్ట్ర దేవాదాయ శాఖ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ
- సచివాలయంలో ఎండోమెంటు సీజీఎఫ్ కమిటీ మీటింగులో పాల్గొన్న మంత్రి

**హైదరాబాద్ వెలుతురు జూన్ 13:**

రాష్ట్రవ్యాప్తంగా టెంపుల్ టూరిజాన్ని విస్తృతంగా ప్రోత్సహించాలని తెలంగాణ దేవాదాయ, ధర్మాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. ఎండోమెంటు డిపార్టుమెంటు అధికారులు ప్రధానంగా ఈ అంశంపైనే ఫోకస్ పెట్టాల్సిన అనివార్యత


# ప్రమాదస్థలాన్ని పరిశీలించిన మోడీ



అహ్మదాబాద్ ప్రమాదంలో బ్లాక్‌బాక్స్ లభ్యం

దర్యాప్తులో కీలకం కానున్న డేటా



- ప్రమాద వివరాలపై అధికారులతో ఆరా
- ప్రధాని వెంట సిఎం భూపేంద్రపటేల్, రామ్మోహన్ నాయుడు
- ఘటనపై విమానాశ్రయంలో అధికారులతో సమీక్ష
- ఆస్పత్రిలో క్షతగాత్రులకు పరామర్శ

**అహ్మదాబాద్,జూన్13( వెలుతురు):** అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిరిండియా విమానం గురువారం ఘోర ప్రమాదానికి గురైన ప్రాంతాన్ని ప్రధాని మోడీ పరిశీలించారు. ప్రమాద ఘటనలో మొత్తం 265 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ శుక్రవారం అహ్మదాబాద్ చేరుకున్నారు. ఘటనాస్థలానికి వెళ్లి అక్కడి పరిస్థితిని పరిశీలించారు. ప్రమాద వివరాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ప్రమాదస్థలిలో కేంద్రమంత్రి రామ్మోమన్ నాయుడు, గుజరాత్ సిఎం భూపేందర్ పటేల్ కూడా ఉన్నారు. అక్క వీరంతా కలియతిరిగి ప్రమాద తీరును

## విజయ్ మన మధ్యలో లేరన్న నిజాన్ని జీర్ణించుకోలేను



- పాలనలో తనదైన ముద్ర వేసిన నేత రూపానీ
- విజయ్ రూపానీ కుటుంబానికి మోడీ పరామర్శ

*ప్రధాని నరేంద్రమోదీ గుజరాత్ మాజీ సీఎం విజయ్‌భాయ్ రూపానీ కుటుంబాన్ని కలిసి పరామర్శించారు. గురువారం జరిగిన ఘోర విమాన ప్రమాదంలో అసువులు బాసిన వాళ్లలో విజయ్ రూపానీ కూడా ఉన్న సంగతి తెలిసిందే. ప్రమాదం నేపథ్యంలో గుజరాత్ వెళ్లిన ప్రధాని మోదీ ప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రుల యోగక్షేమాలు అడిగారు. అనంతరం విజయ్ రూపానీ ఇంటికివెళ్లి కుటుంబసభ్యులతో తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.*

## సీటు విరిగి ఎగిరిపడడంతో బతికిపోయా

- అంతా క్షణాల్లో జరిగిపోయింది
- ఎలా బతికానో ఆశ్చర్యంగా ఉంది
- మృత్యుంజయుడు రమేశ్ విశ్వాస్ వెల్లడి
- ఆస్పత్రిలో రమేశ్‌ను పరమార్శించిన ప్రధాని మోడీ



*అహ్మదాబాద్‌లో చోటుచేసుకున్న ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం యావద్దేశాన్ని విషాదంలో ముంచెత్తింది. టేకాఫ్ అయిన కొద్ది నిమిషాలపై ఏఐ-171 విమానం కుప్పకూలడం తో 241 మంది ప్రాణాలు కోల్పోయారు. జరిగిందేమిటో తెలుసుకునే లోపు అందరి ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసిపోయాయి. అయితే ఒక్కరు మాత్రం ఈ ప్రమాదం నుంచి ప్రాణాలతో బయపడి మృత్యుంజయుడుగా నిలిచారు.*

## ఎసిబి కేసుల్లో నిజాలు తేలుద్దామా

- లై డిటెక్టర్ పరీక్షకు సిఎం రేవంత్ సిద్ధమా
- ఎక్స్ వేదికగా సవాల్ విసిరిన బిఆర్ఎస్ నేత కెటిఆర్

**హైదరాబాద్,జూన్13( వెలుతురు):** సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైరయ్యారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా కేటీఆర్ ట్వీట్ చేశారు. ముఖ్యమంత్రి ప్రజల దృష్టి మరల్చేందుకు పూటకో వేషం వేస్తున్నాడు.. రోజుకో కుట్ర చేస్తున్నాడు..ఫార్ములా ఈ రేసు నిర్వహణ కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం, బ్యాంకు ద్వారా పంపిన 44 కోట్ల రూపాయలు ఇప్పటికీ ఫార్ములా ఈ సంస్థ అకౌంట్ లోనే ఉన్నా, వాటిని వెనక్కి రప్పించడం చేతకాని ముఖ్యమంత్రి మరోసారి ఏసీబీ నోటీసులు పంపాడు. చట్టాలను గౌరవించే పౌరుడిగా, తప్పకుండా సోమవారం ఉదయం 10 గంటలకు ఏసీబీ విచారణకు హాజరవడంతోపాటు-.. విచారణకు అన్నివిధాలుగా



## ఆర్థిక పరిస్థితి ఎలా ఉన్నా రైతుభరోసా ఆగదు

- రైతులు రసాయన ఎరువుల వాడకం తగ్గించాలి
- కులగణన చేసి దేశానికి ఆదర్శంగా నిలిచిన రేవంత్ రెడ్డి
- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతుంది
- ఖమ్మం పర్యటనలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

**ఖమ్మం,జూన్13( వెలుతురు):** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నా రైతు భరోసా విషయంలో వెనకడుగు వేయబోమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరేలా కాంగ్రెస్ కార్యకర్తలు ప్రచారం చేయాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక వ్యాఖ్యలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలిచి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం రఘునాథపాలెం మండలంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటించారు.



నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి తుమ్మల పాల్గొన్నారు. రేగులచలక, కోయచెలక గ్రామాల్లో సీసీ రోడ్లు బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అనంతరం రఘునాథపాలెం మండలం కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంత్రి తుమ్మల పాల్గొని మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కులగణన చేసిన దమ్మున్న నాయకుడు రేవంత్‌రెడ్డి అని అభివర్ణించారు. దేశమంతా పాదయాత్ర చేసి కులగణనకు ఆలోచన చేసిన నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. ఎస్సీ

## కొమ్మినేనికి బెయిల్..చంద్రబాబుకు చెంపపెట్టు

- మహిళల ముసుగుతో సాక్షి కార్యాలయాలపై దాడులు
- వైకాపా అధినేత జగన్ ఘాటు వ్యాఖ్యలు

**అమరావతి, జూన్13( వెలుతురు):** నిరంకుశంగా, అప్రజాస్వామికంగా, అరాచకంగా వ్యవహరిస్తున్న..ఎపి సిఎం చంద్రబాబు నాయుడుకు సుప్రీం కోర్టు గట్టిగా బుద్ధి చెప్పిందని వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సీనియర్ జర్నలిస్టు కెఎస్ఆర్ ను



## కొమ్మినేనికి సుప్రీంలో ఊరట

- బెయిల్ మంజూరు చేసిన ధర్మాసనం
- మరోమారు ఇలాంటి చర్చలు చేయరాదని హెచ్చరిక



## తల్లికి వందనంపై దుష్ప్రచారాలు

- అసత్య ఆరోపణలపై క్షమాపణలు చెప్పాలి
- వైకాపా నేతలకు మంత్రి లోకేశ్ హెచ్చరిక



**విజయవాడ,జూన్13( వెలుతురు):** తల్లికి వందనంలో రూ.13వేలు ఇచ్చి రూ.2వేలు తన ఖాతాల్లో పడ్డాయన్న వైకాపా నేతల ఆరోపణలపై మంతరి లోకేశ్ ఘాటుగా స్పందించారు. వీటిపై తీవ్ర పరిణామాలు తప్పవని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ హెచ్చరించారు.

## 16న విచారణకు రండి

- కెటిఆర్‌కు మరోమారు ఎసిబి నోటీసులు



**హైదరాబాద్,జూన్13( వెలుతురు):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు ఏసీబీ మరోమారు నోటీసులు ఇచ్చింది. ఫార్ములా ఈ రేసు కేసుకు

వెలుతురు

(మొదటి పేజీ తరువాయి..)

## ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభం

గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభిస్తున్నామని సీఎం తెలిపారు. విద్యార్థులకు భాషా పరిజ్ఞానంతో పాటు- నైపుణ్యాల పెంపునకు వీలుగా విద్యా వ్యవస్థను మార్పు చేయాలని సీఎం రేవంత్ సూచించారు. హైస్కూల్ స్థాయి నుంచే విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కల్పిస్తే భవిష్యత్‌లో వారు తమకు ఇష్టమైన రంగంలో రాణించే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో పట్టణీకరణ వేగంగా సాగుతున్న నేపథ్యంలో విద్యా శాఖ పురపాలక శాఖతో సమన్వయం చేసుకొని హెచ్‌ఎండీఏ, మున్సిపల్ లేఅవుట్లలో సామాజిక వసతుల కోసం గుర్తించిన స్థలాల్లో పాఠశాలలు ఏర్పాటు చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ- ఇలా వివిధ విభాగాల కింద ఇంటర్మీడియట్ వరకు ఉన్న వివిధ విద్యా సంస్థలను హేతుబద్ధీకరించి ప్రతి పాఠశాలలో నిర్దిష్ట సంఖ్యలో విద్యార్థులు ఉండేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. నాణ్యమైన భోజనం, యూనిఫాంలు, పాఠ్య పుస్తకాలు అందిస్తుండడంతో పెద్ద సంఖ్యలో విద్యార్థులు గురుకులాల వైపు మొగ్గు చూపుతున్నారని.. డే స్కాలర్స్‌కూ ఆ పాఠశాలల్లోనే అవన్నీ అందించే విషయంపై అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. పిల్లలకు కుటుంబం, సమాజం ప్రాధాన్యాన్ని వివరించడంతో పాటు- కుటుంబం, సమాజం పట్ల వారి బాధ్యతను తెలియజేసేలా కౌన్సెలింగ్ ఇప్పిస్తే వారు మానసికంగా దృఢంగా తయారవడంతో పాటు- బాధ్యతాయుతమైన పౌరులుగా రాణిస్తారని సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. అందరికీ విద్యనుచేరువ చేయాలన్న లక్ష్యంతో ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభిస్తున్నామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించాలని తెలిపారు. విద్యార్థులకు భాషా పరిజ్ఞానంతో పాటు- నైపుణ్యాలు పెంచేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. లేఅవుట్లలో ప్రజల అవసరాల కోసం కోటాయించిన స్థలాల్లో బడులు నిర్మించాలని ఆదేశించారు. గురుకులాల తరహాలో సౌకర్యాల కల్పనపై అధ్యయనం చేయాలని సూచించారు. డేస్కాలర్లకూ భోజనం, యూనిఫామ్, పుస్తకాల సరఫరాపై అధ్యయనం చేయాలని పేర్కొన్నారు. పిల్లలకు కుటుంబం, సమాజంపై బాధ్యత తెలిసేలా కౌన్సిలింగ్ ఇప్పించాలని స్పష్టం చేశారు.

## ఆర్థిక పరిస్థితి ఎలా ఉన్నా రైతుభరోసా ఆగదు

వర్గీకరణ చేసి మిగతా రాష్ట్రాలకు తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని ఉద్ఘాటించారు. దివంగత ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ పాలనలో దేశమంతా రూ. 70 వేల కోట్లు రుణమాఫీ చేస్తే.. తెలంగాణలో రూ. 21 వేల కోట్లు- రుణమాఫీ చేశారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గుర్తుచేశారు. ఇతర జిల్లాల వారు ఖమ్మంలో నివసించాలనే ఆలోచనలు వచ్చేలా ఖమ్మం నగరాభివృద్ధి జరుగుతోందని తెలిపారు. అధికార పార్టీ వారు సర్పంచ్‌లు.. ఎంపీటీసీ జెడ్పీటీసీలుగా ఎన్నికైతే ప్రజలకు చేరువ కావొచ్చని మంత్రి చెప్పారు. గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం చేయడం తన రాజకీయ లక్ష్యమని మంత్రి తుమ్మల ఉద్ఘాటించారు. రైతు సంక్షేమమే ప్రజా పాలన ధ్యేయమని చెప్పారు. పనిచేసే కార్యకర్తలకు పార్టీ పదవుల్లో పెద్దపీట వేస్తామని అన్నారు. ప్రజాభిమానం ఉంటే పదవులు అవే దక్కుతాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. రైతుల రుణభారం తగ్గించేందుకు పాత రుణాల మాఫీ పూర్తయ్యిందని మంత్రి తెలిపారు. రైతు బంధు పేరుతో గతంలో అన్ని పథకాలు ఆపేశారు. కానీ ఇప్పుడు అన్నింటినీ ఒక్కొక్కటిగా తీర్చుకుంటూ వస్తున్నాం. ఇప్పటి వరకు రైతుల ఖాతాల్లోకి నేరుగా వెళ్లింది రూ.36,000 కోట్లని వెల్లడించారు. విత్తనాల విషయంలో నకిలీ విత్తనాలను అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. నకిలీ విత్తనాల విషయంలో పీడీ యాక్ట్ అమలు చేస్తామని హెచ్చరించారు. ఎరువుల విషయంలో షిప్ రాకపోవడం వల్ల ఇబ్బందులు వచ్చాయని చెప్పారు. యూరియా వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. అన్ని జబ్బులకూ కారణం యూరియా. కేంద్రానికి కూడా సలహా ఇచ్చాను. యూరియా తగ్గిస్తే మన పంటలకు ప్రపంచ మార్కెట్ లో విలువ పెరుగుతుందని అన్నారు. డ్రై ల్యాండ్ పంటలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్టు-, గతంలో ఇచ్చినట్లే ఇప్పుడు కూడా మద్దతు ఇస్తామని చెప్పారు. తోటలు వేసిన రైతులకు కూడా రైతు భరోసా ఇచ్చే యోచనలో ఉన్నామన్నారు. పెంచిన మద్దతు మొత్తం రూ.6,000. మునుపు రూ.5,000 ఇస్తే, ఇప్పుడు పెంచాం అని తెలిపారు. పామాయిల్ ఉత్పత్తిపై ప్రాముఖ్యత పెరుగుతోంది. కొణిజర్లలో రిఫైనరీ, సీడ్ గార్డెన్ ఏర్పాటు- అవుతుంది. ఇది దేశంలో ఎక్కడా లేనిది. వచ్చే సీజన్‌కు వెంసూర్, కొణిజర్ల ఫ్యాక్టరీలు సిద్ధం చేస్తాం అని వెల్లడించారు. తెలంగాణలో మినిమం గ్యారెంటీ- ప్రైస్ ఉండాలని కోరారు. దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కలిసి ప్రధానిని కలిసి ఒత్తిడి తీసుకురాగలమని భావిస్తున్నాం అని తెలిపారు. తెలంగాణ వరి ఉత్పత్తిలో టాప్ లో ఉందని గుర్తుచేశారు. కాళేశ్వరంపై ఈటల రాజేందర్ ఆరోపణలపై స్పందిస్తూ, కమిషన్ రిపోర్ట్ వచ్చిన తర్వాత ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ప్రజాధనం దుర్వినియోగం కాకూడదు, కానీ అభివృద్ధి జరగాలని అన్నారు. అలాగే మార్కెట్ చైర్మన్ నియామకం ఎమ్మెల్యే పరిధిలో జరిగిందని పేర్కొన్నారు.

## కొమ్మినేనికి సుప్రీంలో ఊరట

**న్యూఢిల్లీ,జూన్13( వెలుతురు):**

అమరావతి మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన కేసులో సాక్షి యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావుకు సుప్రీం కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. రిమాండ్‌లో ఉన్న ఆయన బెయిల్ కోసం సుప్రీం కోర్టును ఆశ్రయించారు. కింది కోర్టులో బెయిల్ కోసం కొమ్మినేని దరఖాస్తు చేసుకున్నారు. అయితే అక్కడ ఆయన బెయిల్ పిటీషన్ పెండింగ్‌లో ఉండగానే సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై శుక్రవారం విచారణ జరిపిన జస్టిస్ పీకే మిశ్రా ధర్మాసనం బెయిల్ మంజూరు చేస్తూ.. వెంటనే విడుదల చేయాలని ఆదేశాలిచ్చింది. అయితే మరోసారి అమరావతిపై అసభ్యకర వ్యాఖ్యలు చేయవద్దని కొమ్మినేనికి సుప్రీం ధర్మాసనం సూచించింది. భవిష్యత్తులో మరింత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది. కింది కోర్టు విధించిన షరతులకు లోబడే బెయిల్ మంజూరీ చేస్తున్నామని పేర్కొంది. విడుదలకు సంబంధించిన అన్ని నిబంధనలు ట్రయల్ కోర్టు ఇస్తుందని న్యాయమూర్తి ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ మన్మోహన్ ధర్మాసనం స్పష్టం చేసింది. కొమ్మినేని నిర్వహించిన లైవ్ డిబేట్‌లో అమరావతి దేవతల రాజధాని కాదు... వేశ్యల రాజధాని అని కృష్ణంరాజు అనుచిత వ్యాఖ్యలు చేశారు. కొమ్మినేని ఆయనను వారించకుండా చర్చను కొనసాగించారు. దీనిపై రాజధాని ప్రాంతం సహా రాష్ట్రవ్యాప్తంగా ఆగ్రహావేశాలు పెల్లుబుకాయి. మహిళలు, ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున నిరసనలు తెలియజేస్తున్నా.. ఆ ఇద్దరు గానీ, సాక్షి యాజమాన్యం గానీ కనీసం క్షమాపణలు చెప్పలేదు. ఈ క్రమంలో రాజధాని ప్రాంత దళిత జేఏసీ నాయకురాలు కంభంపాటి శిరీష తుళ్లూరు పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేయగా.. కృష్ణంరాజు, కొమ్మినేని, సాక్షి యాజమాన్యంపై పోలీసులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీతోపాటు- పలు నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. సోమవారం ఉదయం తుళ్లూరు పోలీసులు హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని జర్నలిస్టుల కాలనీకి వెళ్లి కొమ్మినేని నివాసంలో ఆయనను అదుపులోకి తీసుకున్నారు. మంగళవారం ఉదయం మంగళగిరి కోర్టులో కొమ్మినేని హాజరుపర్చగా 14 రోజుల రిమాండ్ విధించింది. ఈ కేసులో మరో జర్నలిస్ట్ కృష్ణంరాజుకు కూడా కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది.

## ఎసిబి కేసుల్లో నిజాలు తేలుద్దామా

సహకరిస్తానని మాటిస్తున్నాను. అయితే, పదేళ్ల క్రితం నోటుకు ఓటు కుంభకోణంలో నోట్లకట్టలున్న నల్లబ్యాగుతో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డ రేవంత్ రెడ్డి కేసు కూడా ఇదే ఏసీబీ పరిధిలో పెండింగ్‌లో ఉంది. ఇద్దరిపై కూడా ఏసీబీ కేసులున్న నేపథ్యంలో.. ఇద్దరిలో దోషులెవరో, నిర్దోషులెవరో తేల్చేందుకు జడ్జి సమక్షంలో లైవ్ టెలివిజన్ సాక్షిగా లై డిటెక్టర్ టెస్టును ఎదుర్కొనే దమ్మూ, ధైర్యం ఈ పిరికి ముఖ్యమంత్రికి ఉన్నదా? అని ప్రశ్నించారు. ఓవైపు మీ దివాళాకోరు విధానాలతో రాష్ట్ర ఖజానా ఖాళీ అని ఓ ముఖ్యమంత్రిగా నిస్సిగ్గుగా మీ అసమర్థతను చాటుకుంటున్న ఈ తరుణంలో.. విచారణల కోసం ప్రజాధనాన్ని వృధా చేయడం మానుకుని, వెంటనే లై డిటెక్టర్ టెస్టుకు సీఎం రేవంత్ సిద్ధం కావాలని పేర్కొన్నారు. కేటీఆర్‌కు తాజాగా ఏసీబీ నోటీ-సులు జారీ చేసింది. ఫార్ములా ఈ కారు రేసు కేసులో జూన్ 16న విచారణకు హాజరు కావాలంటూ నోటీసుల్లో పేర్కొంది. ఆ నోటీసులపై కేటీఆర్ స్పందించారు. ఎక్స్ వేదికగా సీఎం రేవంత్‌పై దుయ్యబట్టారు.

## 16న విచారణకు రండి

సంబంధించి ఈనెల 16న సోమవారం ఉదయం పది గంటలకు విచారణకు హాజరుకావాల్సిందిగా నోటీసుల్లో పేర్కొంది. అయితే ఈ కేసుకు సంబంధించి గత నెల మే 28న విచారణకు హాజరుకావాల్సిందిగా మే 26వ తేదీన కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు పంపింది. అయితే ఆ సమయంలో కేటీఆర్ అమెరికా పర్యటనలో ఉన్నారు. ఈ నేపథ్యంలో విదేశీ పర్యటన ముగిసిన తర్వాత విచారణకు హాజరువుతానని ఏసీబీకి మాజీ మంత్రి సమాచారం ఇచ్చారు. దానికి అంగీకారం తెలిపిన ఏసీబీ.. తాజాగా మరోసారి కేటీ-ఆర్‌కు నోటీసులు జారీ చేసింది.

# సీజీఎఫ్ నిధులు పారదర్శకంగా వినియోగించాలి

ఉందని మంత్రి ఉద్ఘాటించారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఆమె వెల్లడించారు. ఇక ఆషాఢ బోనాలు ఈ దఫా వరంగల్ భద్రాకాళి టెంపుల్ లో ఘనంగా నిర్వహించాలని నిర్ణయించినట్టు చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి పండగను, సంస్కృతిని ప్రజల్లోకి తీసుకెళ్ళాలన్నదే తమ ఉద్దేశమన్నారు. మన రాష్ట్ర ప్రజలను ధార్మిక చింతన వైపు తీసుకెళ్ళడంలో తమ ప్రభుత్వం పూర్తి స్థాయిలో కృషి చేస్తుందని చెప్పారు. దేవాలయాలను సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు సీజీఎఫ్ నిధులను పారదర్శకంగా వినియోగించాలని మంత్రి సురేఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో ఎండోమెంటు డిపార్టుమెంటు సీజీఎఫ్ కమిటీ మీటింగు జరిగింది. ఈ సమావేశం మంత్రి సురేఖ నేతృత్వంలో జరగ్గా, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, దేవాదాయ శాఖ డైరెక్టర్ వెంకట్ రావు, అడిషనల్ కమిషనర్ కృష్ణవేణి, ఇతర ఉన్నతాధికారులు, ఈఓలు, సీజీఎఫ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### అధికారు కృషి అవసరం

రాష్ట్రంలో చిన్న చిన్న దేవాలయాల అభివృద్ధికి ఇవ్వాల్సిన నిధులపై మంత్రి కొండా సురేఖ సమీక్ష నిర్వహించారు. దేవాలయాల అభివృద్ధికి ఈఓలు, ఆ శాఖ ఉన్నతాధికారుల కృషి అనివార్యమని మంత్రి అభిప్రాయపడ్డారు. సీజీఎఫ్ లో భాగంగా, చిన్న దేవాలయాల అభివృద్ధికి ఇవ్వాల్సిన నిధులపై మంత్రి సురేఖకు అధికారులు వివరించారు. బడ్జెట్ అనుమతులు, సీజీఎఫ్ నిధుల కోసం వచ్చిన విజ్ఞప్తుల మీద అధికారులతో మంత్రి సమగ్రంగా చర్చించారు. శుక్రవారం జరిగిన సీజీఎఫ్ సమావేశంలో రూ. 72.47 కోట్ల విలువైన, మొత్తం 297 వర్కులు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను ఈఓ పాటించాలని పేర్కొన్నారు. సీజీఎఫ్ పనులపై క్షేత్రస్థాయిలో నిర్లక్ష్యం సరికాదన్నారు. సీజీఎఫ్ పనుల మీద రెండు రెండు సార్లు పనుల ప్రపోజల్స్ తమకు పంపకూడదన్నారు. ఏదీ ఉన్న తమకు ఒకే సందర్భంలో తెలపాలన్నారు. స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధుల నుంచి ఎస్టిమేషన్స్ ఎంత వస్తే అంత తమకు పంపకూడదని, వాటిని క్షేత్ర స్థాయిలో పరిశీలించి, సరైన విధంగా అంచనాలు వేయాలని సూచించారు. ఈఓలు ఫీల్డ్ లో సమగ్రంగా పరిశీలించి తగిన మేరకు అంచనాలు రూపొందించాలన్నారు.

### టెంపుల్ టూరిజం సర్క్యూట్లపై కసరత్తు

ఇక రాష్ట్రంలోని ఆలయాల్లో భక్తులకు సౌకర్యాలు కల్పించడంతో పాటు ఆలయాల అభివృద్ధి, ఆదాయ వనరులు పెంచేందుకు ప్రణాళికతో ముందుకెళ్ళాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. టెంపుల్ టూరిజం సర్క్యూట్లపై మరింత కసరత్తు చేయాలన్నారు. ఒక జిల్లాలోని మూడు ప్రధాన ఆలయాలను కలిపి ఒక సర్క్యూట్?గా ప్రణాళికలను రూపొంది వెళ్తున్నామని, ఈ ప్రక్రియ మూడు విడతలుగా చేయాల్సి ఉంటుందన్నారు. ప్రముఖ ఆలయాలకు భక్తులు, పర్యాటకులను తీసుకెళ్లడంతో పాటు మార్గం మధ్యలో ఉన్న సందర్శక ప్రాంతాలు తిలకించేలా రూపొందిస్తున్నామన్నారు.

# ప్రమాదస్థలాన్ని పరిశీలించిన మోడీ

పరిశీలించారు. విమానం కుప్పకూలిన ఆనవాళ్లను మోదీ నిశితంగా పరిశీలించారు. ఘటనాస్థలాన్ని పరిశీలించిన తర్వాత మోదీ అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టులో ప్రమాదంపై సమీక్ష నిర్వహించారు. అక్కడి నుంచి నేరుగా అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రికి చేరుకున్నారు. ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన ఏకైక విమాన ప్రయాణికుడు విశ్వాస్ కుమార్‌ను ప్రధాని పరామర్శించారు. గాయపడిన ఇతర మెడికోలతోనూ మోదీ మాట్లాడి ధైర్యం చెప్పారు. ఆయన వెంట గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్, కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర హోంమంత్రి హర్ష్ సంఘవి తదితరులు ఉన్నారు. అనంతరం ఈ ప్రమాదంపై మోదీ స్పందించారు. ఇది ఊహించని పెను విషాదమని, బాధిత కుటుంబాల బాధను తాను అర్థం చేసుకోగలననంటూ విచారం వ్యక్తం చేశారు. ఆప్తులను కోల్పోయిన బాధ దీర్ఘకాలం ఉంటుందని, ఆ వేదనను మాటల్లోనే చెప్పలేమని అన్నారు. ఈ విషాద సమయంలో తన ఆలోచనంతా బాధిత కుటుంబాల గురించేనని తెలిపారు. మరోవైపు ఎయిరిండియా ఎండీ, సీఈఓ క్యాంప్‌బెల్ విల్సన్ కూడా ప్రమాదం జరిగిన ప్రాంతానికి వెళ్లి ఘటన జరిగిన తీరును పరిశీలించారు. ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించారు. బ్రిటిష్ హైకమిషన్ అధికారులు కూడా నేడు అహ్మదాబాద్‌కు చేరుకున్నారు. ప్రమాద స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. జాగిలాల సాయంతో మృతదేహాల కోసం శిథిలాల కింద గాలిస్తున్నారు. ఈ ప్రమాద సమయంలో విమానంలో మొత్తం 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. వీరిలో 241 మంది ప్రాణాలు కోల్పోయారు. ఒకే ఒక్క ప్రయాణికుడు మృత్యుంజయుడిగా బయటపడ్డారు. గుజరాత్ మాజీ సీఎం, భాజపా నేత విజయ్ రూపాణీ కూడా ఈ ప్రమాదంలో మృతి చెందారు. ఇక, ఈ విమానం బీజే వైద్య కళాశాల మెడికోల వసతి గృహ సముదాయంపై కూలిన సంగతి తెలిసిందే. దీంతో అందులోని 24 మంది మృత్యువాత పడ్డారు. విమానంలో 169 మంది భారత పౌరులు కాగా.. 53 మంది బ్రిటన్‌వాసులు, ఇతర విదేశీయులు ఉన్నారు.

### అహ్మదాబాద్ ప్రమాదంలో బ్లాక్‌బాక్స్ లభ్యం

అహ్మదాబాద్‌లో ఘోర ప్రమాదానికి గురైన ఎయిరిండియా విమానానికి సంబంధించి అత్యంత కీలకమైన బ్లాక్ బాక్స్ లభ్యమైంది. భవన శిథిలాల నుంచి దీన్ని స్వాధీనం చేసుకున్నట్లు- ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో వెల్లడించింది. ప్రమాద ఘటనపై ముమ్మర దర్యాప్తు జరుగుతోందని పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన 40 మంది సిబ్బంది పౌరవిమానయాన శాఖ బృందాలతో కలిసి పనిచేస్తున్నట్లు- తెలిపింది. అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిరిండియా విమానం గురువారం ఘోర ప్రమాదానికి గురైన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో మొత్తం 265 మంది ప్రాణాలు కోల్పోయారు. అయితే, ఈ ప్రమాదానికి గల కారణాలు ఇప్పటివరకు తెలియలేదు. విమానంలో కీలకంగా ఉండే బ్లాక్ బాక్స్‌లోని సమాచారాన్ని విశ్లేషిస్తే ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలను తెలుసుకునే వీలు కలుగుతుంది. ప్రతి కమర్షియల్ విమానంలో రెండు బాక్స్‌లు ఉంటాయి. అందులో ఒకటి ఫ్లైట్ డేటాను రికార్డ్ చేయగా.. మరొకటి కాక్‌పిట్ వాయిస్ రికార్డుకు ఉపయోగపడుతుంది. విమానాలకు ఏదైనా ముప్పు వాటిల్లినప్పుడు, అత్యవసర పరిస్థితిని తెలియజేస్తూ 'మేడే' అంటూ సమీపంలోని ఏటీసీకి పైలట్ ఓ సందేశాన్ని పంపుతారు. వీటితోపాటు పైలట్-కోపైలట్‌ల సంభాషణలన్నీ డీఎఫ్‌డీఆర్‌లో రికార్డవుతాయి. ఈ డీఎఫ్‌డీఆర్‌నే బ్లాక్‌బాక్స్‌గా వ్యవహరిస్తారని ఏఏఐబీ తెలిపింది.

### విమాన ప్రమాదంతో అంటుకున్న ఇంధనం

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో చోటుచేసుకున్న ఎయిరిండియా విమాన ప్రమాదం వందల కుటుంబాల్లో పెను విషాదాన్ని నింపింది. టేకాఫ్ అయిన కొన్ని క్షణాలకే ఈ విమానం కుప్పకూలి మంటల్లో దగ్ధమైంది. ప్రమాదానికి కారణమేంటనే దానిపై స్పష్టత రానప్పటికీ.. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ విమానం కూలిన తర్వాత ఘటనా స్థలంలో 1000 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతతో మంటలు చెలరేగినట్లు అధికారులు వెల్లడించారు. దీంతో సహాయక చర్యలు అత్యంత క్లిష్టంగా మారినట్లు- పేర్కొన్నారు. ప్రమాదానికి గురైన విమానంలో 1.25 లక్షల లీటర్ల ఇంధనం ఉందని, మంటలు వ్యాపించడంతో ఎవరినీ కాపాడే పరిస్థితి లేకుండా పోయిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెల్లడించిన సంగతి తెలిసిందే. దీనిపై ఎన్‌డీఆర్‌ఎఫ్ అధికారి ఒకరు స్పందించారు. ప్రమాదం గురించి సమాచారం రాగానే మధ్యాహ్నం 2-2.30 గంటల ప్రాంతంలో మా సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. అంతకుముందే హాస్టల్‌లో శిథిలాల కింద చిక్కుకున్న కొంతమందిని స్థానికులు కాపాడారు. మంటలు వ్యాపించడం ఎక్కువైన తర్వాత పరిస్థితి చేదాటిపోయిందని ఆ అధికారి వివరించారు. గతంలో మేం ఎన్నో సహాయక చర్యలు చేపట్టాం. కానీ, ఇలాంటి విపత్తును ఇంతకుముందెప్పుడూ చూడలేదు. విమానంలోని ఇంధన ట్యాంక్ పేలిపోవడంతో అగ్నిగోళం ఏర్పడింది. క్షణాల వ్యవధిలోనే అక్కడి ఉష్ణోగ్రత 1000 డిగ్రీల సెల్సియస్‌కు పెరిగింది. దీంతో బయటపడే అవకాశం లేకుండా పోయింది. మేం పీపీఈ కిట్లు- వేసుకొని ఘటనాస్థలానికి చేరుకున్నా.. వేడి తీవ్రత చాలా ఎక్కువగా ఉండటంతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం కలిగింది. పక్షులు, శునకాలు కూడా పారిపోలేనంత స్థాయిలో ఉష్ణోగ్రత ఉంది. ప్రమాదం జరిగిన ప్రాంతంలో పలు పక్షులు, శునకాలు కాలిబూడిదయ్యాయి. ఎటుచూసినా శిథిలాలే కన్పించాయి. వాటి కింద తీవ్రంగా కాలిపోయిన ప్రయాణికులను గుర్తించడం సవాల్‌గా మారిందని మరో అధికారి ఆ భయానక దృశ్యాలను గుర్తుచేసుకున్నారు. ఈ ప్రమాదంలో విమానంలోని 241 మందితో పాటు- వైద్యకళాశాల హాస్టల్‌లో ఉన్న 24 మంది ప్రాణాలు కోల్పోయారు. వీరి మృతదేహాలకు అహ్మదాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో శవపరీక్ష నిర్వహించారు. ప్రమాదం ధాటికి చాలా మృతదేహాలు గుర్తుపట్టలేనివిధంగా కాలిపోయాయి. దీంతో డీఎన్ఏ పరీక్షలు నిర్వహించి మృతదేహాలను కుటుంబసభ్యులకు అప్పగిస్తున్నారు.

### విజయ్ మన మధ్యలో లేరన్న నిజాన్ని జీర్ణించుకోలేను

ఈ సందర్భంగా పీఎం మోదీ.. విజయ్‌భాయ్ మన మధ్య లేరనేది ఊహించలేనిదన్నారు. తనకు దశాబ్దాలుగా ఆయన తెలుసన్న మోదీ.. భుజం భుజం కలిపి.. తామిద్దరం కలిసి పనిచేశామని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అత్యంత సవాలుతో కూడిన సమయాల్లో కూడా విజయ్‌భాయ్ వినయపూర్వకంగా కష్టపడి పనిచేసేవారని మోదీ అన్నారు. పార్టీ సిద్ధాంతానికి దృఢంగా కట్టుబడి ఉండేవారని, ఉన్నత స్థాయికి ఎదిగి, వివిధ బాధ్యతలను నిర్వహించి, గుజరాత్ ముఖ్యమంత్రిగా ఎంతోశ్రద్ధాశక్తులతో సేవలందించారని మోదీ కీర్తించారు. రాజ్‌కోట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో అయినా, రాజ్యసభ ఎంపీగా అయినా, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడిగా అయినా, క్యాబినెట్ మంత్రిగా, రాష్ట్ర ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా అయినా, ఆయనకు కేటాయించిన ప్రతి బాధ్యతలోనూ ఆయన ఎల్లప్పుడూ ఒక ప్రత్యేకమైన ప్రతిభను కనబరిచారని మోదీ చెప్పారు. విజయ్‌భాయ్ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయనతో కలిసి పనిచేసే అవకాశం తనకు లభించిందని, గుజరాత్ అభివృద్ధి ప్రయాణాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ఆయన అనేక చర్యలు తీసుకున్నారని ప్రధాని మోదీ అన్నారు. వాటిలో

### సీటు విరిగి ఎగిరిపడడంతో బతికిపోయా

ఆ భయానక అనుభవాన్ని మీడియాతో పంచుకున్నారు. విమానం కూలిపోయిన భయానక క్షణాలను తలుచుకుని భారత సంతతికి చెందిన 40 ఏళ్ల బ్రిటిష్ పౌరుడు రమేష్ విశ్వాస్ కుమార్ రమేష్ చిగురుటాకులా వణికిపోయారు. ప్రస్తుతం ఆసుపత్రులో ఆయన చికిత్స పొందుతున్నారు. అకస్మాత్తుగా భవంతిలోకి విమానం దూసుకుపోయి పేలిపోయిందని, సెకండ్లలోనే అంతా జరిగిపోయిందని తెలిపారు. తన సీటు సమీపంలో భారీ డ్యామేజ్ జరిగిందని అన్నారు. సీటు ఊడిపోవడం తో పక్కకు పడడంతో తాను బతికానని అన్నారు. అనూహ్య రీతిలో ప్రాణాలతో బయటపడ్డారు విశ్వాస్ కుమార్ రమేశ్. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన.. ప్రమాద క్షణాలను గుర్తుచేసుకున్నారు. విమానం కూలగానే తాను కూర్చున్న సీటు- ఊడి పడిందని, అందువల్లే తాను బతికిబయటపడ్డానన్నారు. నేను విమానం నుంచి దూకలేదు. టేకాఫ్ అయిన కాసేపటికే విమానం ముక్కలైంది. నా సీటు విరిగిపోవడం తో దూరంగా ఎగిరిపడ్డా. అందుకే విమానంలో చెలరేగిన మంటలు నాకు అంటుకోలేదని విశ్వాస్ కుమార్ చికిత్స సమయంలో వైద్యులకు తెలిపారు. ఈ ప్రమాదంలో ఆయన శరీరంపై పలుచోట్ల గాయాలు అయ్యాయి. వాటినుంచి కోలుకుంటున్న ఆయన తాజాగా మీడియాతో మాట్లాడారు. అంతా నా కళ్ల ముందే జరిగింది. ఎలా బతికానో నాకే అర్థం కాలేదు. విమానం కింద పడగానే నేను కూడా చనిపోయానని అనుకున్నా. కళ్లు తెరిచి చూసేసరికి హాస్టల్ భవనం శిథిలాల్లో ఉన్నా. శిథిలాల నుంచి మెల్లగా నడుచుకుంటూ వెళ్లా. మంటల ధాటికి నా ఎడమ చేయికి గాయమైంది‘ అని విశ్వాస్ తెలిపారు. అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఈ ప్రయాణికుడిని శుక్రవారం ప్రధాని మోదీ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. విశ్వాస్‌కు ఎలాంటి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. బ్రిటన్‌లో నివాసముంటున్న విశ్వాస్‌కుమార్.. గుజరాత్‌లోని తన కుటుంబానికి కలిసేందుకు వచ్చారు. తిరుగు ప్రయాణంలో ఈ ఘటన చోటు-చేసుకుంది. ప్రమాదం జరిగిన ఎయిరిండియా విమానంలోని 11-ఏ సీటు-లో విశ్వాస్ కుమార్ కూర్చున్నారు. ప్రమాదం అనంతరం రక్తపుమరకలతో నడుచుకుంటూ వచ్చి ఆయన అంబులెన్సు ఎక్కారు. ఆ దృశ్యాలు వైరల్‌గా మారాయి. గురువారం జరిగిన ఈ ప్రమాదంలో విమానంలోని 241 మంది ప్రాణాలు కోల్పోగా.. విశ్వాస్ ఒక్కడే మృత్యుంజయుడిగా బయటపడ్డారు. ఈ ప్రమాదం వల్ల బీజే వైద్య కళాశాల వసతిగృహంలో మరో 24 మంది మృతి చెందారు.

# తల్లికి వందనంపై దుష్ప్రచారాలు



రూ.2వేలు నా ఖాతాలో పడినట్టు రుజువు చేయాలి, లేకుంటే క్షమాపణ చెప్పి.. ప్రకటన ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అలా చేయకుంటే వారిపై చట్టప్రకారం ముందుకెళ్తానని తేల్చి చెప్పారు. అసత్య ఆరోపణలని గతంలో మాదిరి ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. నిరాధార ఆరోపణలు చేసేవారు మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.వైకాపా హయాంలో విద్యాశాఖను నాశనం చేశారు. గతంలో విద్యాశాఖ మంత్రి ఏం చేశారో మాకు తెలియదు. ప్రభుత్వ బడుల్లో ఎంతమంది చదువుతున్నారో తెలుసుకునేందుకు వందరోజులు పట్టిందని మంత్రి లోకేశ్ అన్నారు.రాష్ట్రంలోని 80శాతం మంది పాఠశాల విద్యార్థులకు కిట్‌లు అందించామని లోకేశ్ తెలిపారు. స్కూళ్లు తెరిచిన మొదటి రోజే విద్యార్థులకు అందించాం. మిగిలిన 20శాతం మందికి ఈనెల 20వ తేదీ లోపు అందిస్తాం. ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తాం. కొందరి ఖాతాలు యాక్టివ్ లేక నిధులు తిరిగి వచ్చాయి. ఆయా ఖాతాలు యాక్టివ్ చేసుకోవాలని తల్లులను కోరుతున్నాం. ఖాతాలు యాక్టివ్ అయ్యాక తల్లికి వందనం నగదు వేస్తాం. మధ్యాహ్న భోజనంలో సన్న బియ్యం ఇవ్వాలని నిర్ణయించాం. 9,600 పాఠశాలల్లో వన్ క్లాస్- వన్ టీచర్ మోడల్ తీసుకొచ్చాం. ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ అంటే ఏంటో ఏడాదిలో చూపిస్తాం. ప్రభుత్వ పాఠశాలలు అన్నింటికీ ఉచిత కరెంట్ ఇస్తున్నాం. సోమవారం నాటికి ఉపాధ్యాయుల బదిలీలు పూర్తి చేస్తాం. మెగా డీఎస్సీ నియామక పక్రియ జరుగుతోంది. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల సంఖ్య పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ప్రభుత్వ బడుల్లో నాణ్యత పెంచాలనేదే మా లక్ష్యం అన్నారు. అంగన్వాడీ పిల్లలకు తల్లికి వందనం వర్తించదు.

## కొమ్మినేనికి బెయిల్..చంద్రబాబుకు చెంపపెట్టు

వెంటనే విడుదల చేయాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలు చంద్రబాబుకు చెంపపెట్టు వంటిదని అన్నారు. ప్రాథమిక హక్కులకు, స్వేచ్ఛకు..తీవ్ర భంగకరమని కోర్టు చెప్పడం ముదాహం అని జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. అమరావతి నిర్మాణం పేరిట వేల కోట్ల అవినీతి నుంచి, తన పాలనా వైఫల్యాల నుంచి, క్షీణించిన లా అండ్ ఆర్డర్ పరిస్థితులపై తీవ్రంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో ప్రజల దృష్టిని మళ్లించడానికి తన ఎల్లో ముఠాతో కలిసి చంద్రబాబు కృత్రిమ వివాదాన్ని సృష్టించారు. అబద్ధాలు, మోసాలతో కూడిన పాలననుంచి మళ్లించడానికి, తాను చేయని వ్యాఖ్యలను కొమ్మినేనికి ఆపాదించి, దానిచుట్టూ తన ఎల్లో గ్యాంగ్‌ద్వారా పథకం ప్రకారం విషప్రచారం చేయించారు. వాటిని పట్టుకుని రాష్ట్రవ్యాప్తంగా రౌడీయిజం చేశారు, ఆస్తులను ధ్వంసం చేశారు. మహిళల నిరసన పేరుతో ఒక ముసుగు వేసుకుని సాక్షి మీడియా యూనిట్ ఆఫీసులమీద, కార్యాలయాలమీద అరాచకంగా దాడులు చేయించారు. మీడియా స్వేచ్ఛను, ప్రజాస్వామ్యాన్ని కాలరాశారు. చంద్రబాబు తన తప్పును తెలుసుకోకుండా ఇంకా ఆ వ్యాఖ్యలను వైఎస్సార్‌సీపీకి, సాక్షి మీడియాకు ఆపాదిస్తూ జుగుప్సాకరంగా నిన్న మాట్లాడ్డంతోనే ఆయన రాజకీయ లబ్ధికోసం ఈ కుట్రపన్నారని అర్థం అవుతోంది. విశ్లేషకుడు వ్యాఖ్యలతో యాంకర్‌గా వ్యవహరించిన కొమ్మినేనికి ఏం సంబంధం అంటూ? ఇవాళ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆర్డర్ చంద్రబాబు కుట్రను బద్దలు చేసింది, ఎండగట్టింది. తద్వారా ఆంధ్రప్రదేశ్‌లో అక్రమ అరెస్టుల అంశం మరోసారి దేశం దృష్టికి వెళ్లింది. వక్రీకరణలు, అబద్ధాలు ఎల్లకాలం చెల్లుబాటు- కావు'అని ట్వీట్‌లో పేర్కొన్నారు.

# పారామిలిటరీ బలగాల్లో అత్యుత్తమం సీఆర్పీఎఫ్



## సీఆర్పీఎఫ్ బలగాల త్యాగాలు, సేవలను మరువలేం

## ఉగ్రవాద, మావోయిస్టుల నిర్మూలనలో సీఆర్పీఎఫ్ పాత్ర కీలకం

## అత్యాధునిక ఆయుధాలను అందిస్తాం

## కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

## జంషెడ్ పూర్ లో సీఆర్పీఎఫ్ నూతన భవనాలను ప్రారంభించిన బండి సంజయ్



**జంషేడ్ పూర్ వెలుతురు జూన్ 13:**
జమ్మూ కాశ్మీర్ సహా దేశంలోని ఉగ్రవాదం, వేర్పాటువాదం ఈశాన్య రాష్ట్రాల్లో తీవ్రవాదంతోపాటు మావోయిస్టుల ఏరివేతలో సీఆర్పీఎఫ్ బలగాలు చూపుతున్న తెగువ అద్భుతమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. దేశంలోని అంతర్గత శాంతి భద్రతలను పరిరక్షించడంలో సీఆర్పీఎఫ్ ప్రధాన పాత్ర పోషిస్తోందన్నారు. దేశ అంతర్గత భద్రత విషయంలో సీఆర్పీఎఫ్ బలగాల త్యాగాలను వెలకట్టలేనివని అభివర్ణించారు. శుక్రవారం రోజున మధ్యాహ్నం రాంచిలోని బిర్సాముండా విమానాశ్రయానికి విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ అక్కడి నుండి BSF హెలికాప్టర్ (MI-17) లో జంషేడ్ పూర్ వెళ్లారు. విప్లవ వీరుడు బిర్సా ముండా విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అక్కడి నుండి సీఆర్పీఎఫ్ కేంద్రానికి వెళ్లిన బండి సంజయ్ నూతనంగా నిర్మించిన పలు సీఆర్పీఎఫ్ భవనాలను ప్రారంభించారు. అందులో 480 టైప్-2 మరియు 24 టైప్-3 కుటుంబ నివాస గృహాలు, 20 పడకల ఆసుపత్రి, స్టోర్ బిల్డింగ్, ట్రేడ్స్‌మెన్ షాప్, 180 మందికి గల మెన్ బ్యారక్ లు ఉన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక ఎంపీ విద్యుత్ బరణ్ మహతో, అదనపు డీజీ అమిత్ కుమార్, ఐపీఎస్ అధికారులు శాలినీ, సాకేత్ కుమార్ తోపాటు పలువురు పోలీసు సీనియర్ అధికారులు పాల్గొన్నారు. అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో దుర్మరణం పాలైనవారికి సంతాపం తెలుపుతూ 2 నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు.... ప్రపంచంలోనే అత్యుత్తమ





పారామిలిటరీ బలగాల్లో సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (CRPF) ఒకటి. జంషెడ్ పూర్ లోని సీఆర్పీఎఫ్ కేంద్ర నూతన భవనాలను ప్రారంభించడం ఆనందంగా ఉంది. దేశ భద్రత కోసం సీఆర్పీఎఫ్ బలగాలు అందిస్తున్న సేవలు, త్యాగం అమూల్యమైనవి. దేశంలో అనేక విపత్కర పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనే సామర్థ్యం ఉన్న సంస్థ సీఆర్పీఎఫ్. సీఆర్పీఎఫ్ బలగాల నిష్కల్మషమైన నిబద్ధత, నిస్వార్థ సేవ ప్రశంసనీయం. సీఆర్పీఎఫ్ బలగాల అచంచల ధైర్యం, సహనం (Resilience), వృత్తిపరమైన నైపుణ్యం (Professionalism) వంటి అంశాలే దేశవ్యాప్తంగా సీఆర్పీఎఫ్ కు ప్రశంసలు పొందేలా చేశాయి. సీఆర్పీఎఫ్ వీర జవాన్ల ధైర్య సాహసాలను, మాతృభూమి కోసం చేసే త్యాగాలను స్మరించకుండా ఉండలేం. జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాదం మరియు వేర్పాటువాదంతో పోరాడటంలో, ఈశాన్య రాష్ట్రాల్లో తీవ్రవాదానికి ఎదురు నిలవడంలో, మధ్య భారతదేశంలోని వామపక్ష ఉగ్రవాద ప్రభావిత ప్రాంతాల్లోని మావోయిస్టుల ఏరివేతలో సీఆర్పీఎఫ్ చూపుతున్న తెగువ అద్భుతం. దేశంలోని అంతర్గత శాంతి భద్రతలను పరిరక్షించడంలో సీఆర్పీఎఫ్ ప్రధాన పాత్ర పోషిస్తోంది. దేశంలోని అన్ని రాష్ట్రాల శాసనసభ ఎన్నికల్లో సీఆర్పీఎఫ్ సేవలను వినియోగించుకోవడం ఆ సంస్థపై ఉన్న విశ్వాసానికి నిదర్శనం. ప్రజాస్వామ్యబద్ధంగా పోలింగ్ ప్రక్రియను నిష్పక్షపాతంగా, శాంతియుతంగా నిర్వహించడంలో కీలకపాత్ర పోషిస్తోంది. ప్రస్తుతం జమ్మూ కాశ్మీర్‌లో పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదానికి ఎదురు నిలిచి, శాంతి నెలకొల్పడంలో, ఉగ్రవాదుల ఏరివేతలో సీఆర్పీఎఫ్ ముఖ్యపాత్ర పోషిస్తోంది. అమర్నాథ్ యాత్రను సురక్షితంగా నిర్వహించడంలో సీఆర్పీఎఫ్ కీలకపాత్ర పోషిస్తోంది. ఈశాన్య రాష్ట్రాల్లో ముఖ్యంగా ఇటీవలి కాలంలో మణిపూర్‌లో పరిస్థితిని నియంత్రించి శాంతిభద్రతలను నెలకొల్పడంలో సీఆర్పీఎఫ్ బలగాలు చేసిన కృషి మరువలేం. జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో సీఆర్పీఎఫ్ బలగాలు చేపడుతున్న ఆపరేషన్లతో, ప్రభుత్వ విధానాల అమలులో భాగంగా చేపడుతున్న చర్యలతో ప్రేరణ పొందిన వందలాది మంది మావోయిస్టులను తుపాకులను వీడి జనజీవన ప్రవంతిలో చేరుతున్నారు. ఇప్పటి పరిస్థితుల్లో పెరుగుతున్న సవాళ్లను ఎదుర్కొనడానికి మన ప్రభుత్వం భద్రతా బలగాలకు ఆధునిక ఆయుధాలతోపాటు అత్యాధునిక పరికరాలు అందించేందుకు కృతనిశ్చయంతో ఉంది. దీంతోపాటు సీఆర్పీఎఫ్ సిబ్బందికి అవసరమైన అన్ని రకాల సదుపాయాలను అందిస్తూ జవాన్ల సంక్షేమం, జీవన స్థాయి మెరుగుపరచడం ప్రభుత్వం ప్రధాన బాధ్యతగా భావిస్తోంది. సి.ఆర్.పీ.ఎఫ్. జవాన్లు తమ కుటుంబాలకు దూరంగా ఉంటూ దేశ భద్రత కోసం, ప్రత్యేకించి తీవ్రమైన దుర్భర ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తూ మాతృభూమికి అందిస్తున్న సేవలు వెలకట్టలేనివి. వారి సేవలను దృష్టిలో ఉంచుకుని జవాన్లకు, అధికారులకు వారి



కుటుంబాలతో నివసించేందుకు వీలుగా గృహ నిర్మాణాల్ని నిర్మిస్తున్నాం. ఈ గృహ నిర్మాణాల సంఖ్యను పెంచేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది. అందులో భాగంగానే జంషేడ్ పూర్ లోని సీఆర్పీఎఫ్ గ్రూప్ కేంద్రంలో 165 ఎకరాల విస్తీర్ణంలో నిర్మితమైన 480 టైప్-2, 24 టైప్-3 కుటుంబ ఆవాసాలతోపాటు భండార్ భవనం, ట్రేడ్స్‌మెన్ షాప్, 20 బెడ్ల ఆసుపత్రి, అధికారుల మెస్, 180 మందికి సరిపడా మెయిన్ బ్యారక్ లను నిర్మించడంతోపాటు నా చేతుల ద్వారా వాటిని ప్రారంభించడాన్ని గర్వంగా భావిస్తున్నాను. విధుల్లో ఉన్న సీఆర్పీఎఫ్ జవాన్లు, అధికారులు తమ కుటుంబాలను సురక్షిత వాతావరణంలో ఉంచి, పిల్లలకు మంచి విద్య అందించడంలో వీలు కల్పించి, ఎటువంటి ఆందోళన లేకుండా దేశ సేవలో మునిగిపోవడానికి ఈ రెసిడెన్షియల్ క్వార్టర్స్ ఎంతగానో ఉపయోగపడతాయి.



జై తెలంగాణ !
జై సామాజిక తెలంగాణ !!
TELANGANA RASHTRIYA LOK DAL ఆధ్వర్యంలో...
Ministry of Skill Development & Entrepreneurship
Govt. of India
మరియు
Department of Employment & Training, Hyderabad, Telangana వారి సహకారంతో...
మెగా జాబ్ మేళా
స్కిల్ మేళా, లోన్ మేళా
ముఖ్య అతిథులు :


Shri. G. Kishan Reddy
Union Minister of Coal and Mines
Government of India


Shri. Jayanth Chaudhary
Minister of State (Independent Charge)
Ministry of Skill Development & Entrepreneurship
Government of India


Shri. D. Sridhar Babu
Minister for IT
Government of Telangana


Shri. T.Raja Sing Lodh
Member of the Telangna Legislative Assembly
Goshamahal Constituency


Shri. K. Dileep Kumar Garu
Ex MLC. President - Telangana Rashtriya Lok Dal
&
Chief Coordinator

Scan to Register :
Visit
www.jobmela.net
to Register

- Over 60 companies are participating with more than 3,000 job openings.
- 10 skill development companies from both the public and private sector will be participating.
- 6 national banks will be present to create awareness and facilitate Mudra, Startup, and Stand-up loans.

Tech Mahindra | HETERO | COVALENT | apollo | USHA | paytm | HDFC BANK | AYE | CorpOne BPO | Quantra quartz | BONDADA | Saras India | ADITYA BIRLA CAPITAL | VARUN GROUP | BIG C | YASHODA HOSPITALS
and many more.....

తేది : 16-06-2025
నిజాం లా కాలేజ్ హైదరాబాద్ గ్రౌండ్ లో
ఉ॥ 9 గంటల నుండి సా॥ 6 గంటల వరకు

## సంపాదకీయం..

# మితిమీరిన ట్రంపరితనం !

ట్రంప్ కాలుమోపి అప్పుడే ఆరునెలలు కావస్తోంది. ఈ ఆరు నెల్లలో అమెరికా పతననానికి పునాదులు వేశాడనే చెప్పాలి. అమెరికా ఫస్ట్ అన్న నినాదంతో చేస్తున్న చేష్టలు వెగటు పుట్టిస్తున్నాయి. ఎంతగా అంటే అమెరికన్‌లే ట్రంప్‌ను ఏకి పడేస్తున్నారు. అధ్యక్షుడి చర్యలను ఈసడించుకుంటున్నారు. చివరకు వీధుల్లోకి వచ్చి ఆందోళనలు చేస్తున్నారు. ఇలా లాస్ఎంజిల్స్‌లో ఆందోళనలు పరాకాష్టకు చేరిన నిరసనలుగా చూడాలి. వారిపై మిటిటరీని ప్రయోగించడం, విదేశీ హస్తం ఉందని చెప్పడం, ట్రంప్ చేతగాని పాలనకు నిదర్శనంగా చూడాలి. అమెరికాలో ఎప్పటినుంచో వలసవ చ్చి అకడే కూలీనాలీ చేసుకుంటున్న వారిపై దాష్టీకం ప్రదర్శించడం ట్రంప్‌కే చెల్లింది. నిజానికి వారు లేకుంటే అమెరికా ఆర్థిక వ్యవస్థ కుప్పకూలుతుంది. ఇతర దేశాల ప్రజలు చెమటోడ్చి అమెరికా ఆర్థికవ్యవస్థను నిలబెడుతున్నారు. ఇది ట్రంప్ గమనించక పోవడం దౌర్భాగ్యం. ట్రంప్ 'ప్రాజెక్టు 2025' పేరుతో అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాల్లో భాగంగా అధికారంలోకి రాగానే అనేక అంశాల్లో వేలు పెడుతూ పోతున్నాడు. తనకు తోచిన నిర్ణయాన్ని ప్రకటి స్తున్నాడు. ఇతర దేశస్తులను పురుగుల్లాగా చూస్తున్నాడు.. అక్రమంగా వలస వచ్చిన వారిని స్వదేశాలకు పంపాలి. లేకపోతే అరెస్టు చేసి జైల్లో పెట్టాలని ఇచ్చిన ఆదేశాలతో లాస్ ఏంజల్స్ నగరం ఇప్పుడు ఆందోళనలతో అట్టుడుకుతోంది. కొద్ది రోజులుగా అక్రమ వలసదారుల పేరుతో కొంత మందిని అరెస్టు చేసి జైల్లో పెట్టటంతో వారంతా వీధుల్లోకి వస్తున్నారు. వారిని అదుపు చేసేందుకు ట్రంప్ సర్కార్ మిలిటరీని దింపింది. వలసదారులు శత్రు దేశాల మాదిరి లాస్ ఏంజల్స్‌ను ఆక్రమించుకున్నట్లుగా చిత్రించి నగరాన్ని విముక్తి చేయాలని ట్రంప్ ఆదేశించడం అవివేక చర్య తప్ప మరోటి కాదు. ఆ రాష్ట్ర గవర్నరే దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాడు.. అక్రమ వలసదారులుగా చెబుతున్నవారు అమెరికాలో కోట్లాది మంది ఉన్నారు. అక్కడ తలెత్తిన ఆర్థిక, ఉపాధి సమస్యలను పరిష్కరించటంలో విఫలమైన పాలకులు వలస వచ్చిన వారే అన్నింటి కీ కారణమంటూ విద్వేషాన్ని రెచ్చగొడుతున్నారు. కాకపోతే ఈ విషయంలో ట్రంప్ ముందున్నాడు. అక్రమ వలసదారులను ఏరివేసే పేరుతో ఇమ్మిగ్రేషన్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది నగరమంతటా వందలాది మందిని అరెస్టు చేయటాన్ని జనం నిరసిస్తున్నారు. వీధుల్లోకి వచ్చి ఆందోళనలకు దిగారు. తమ అధికారాన్ని అతిక్రమించి మిలిటరీని దించటాన్ని కాలిఫోర్నియా రాష్ట్ర గవర్నర్ న్యూసమ్ కోర్టులో సవాలు చేశాడు. వెనక్కు తగ్గేది లేదని ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్ మరింతగా రెచ్చగొడుతూ ప్రకటించాడు. విదేశీ వ్యతిరేకత, ఉన్మాదాలను రెచ్చగొడుతున్నారు. కేవలం నిరసన ప్రదర్శనలు జరిగిన వెంటనే ట్రంప్ తీసుకున్న ఈ అసాధారణ చర్య ఏ పరిణామాలకు దారితీస్తుందో చూడాల్సి ఉంది.ట్రంప్ తీరుతో ప్రస్తుతం లాస్ ఏంజల్స్‌లో పరిస్థితి ఉద్రిక్తంగా ఉంది. అణచివేత ఏ రూపం తీసుకుంటుందో, దానికి ప్రతిఘటనలో ఏం జరుగుతుందో అన్న ఆందోళన నెలకొంది. నిజానికి చౌకగా పని చేయించుకొని లాభాలు పొందేందుకు అమెరికా వాణిజ్య, పారిశ్రామిక సంస్థలు, వ్యవసాయ క్షేత్రాల వారు వలసలను ప్రోత్సహించారు. చట్టబద్ధం గా వచ్చిన వారితో పాటు అక్రమంగా వచ్చిన వారిని చూసీచూడనట్లు అధికార యంత్రాంగం వ్యవహరిం చింది. అయితే వీరంతా చెమటోడ్చడం వల్లనే అక్కడి ప్రగతిరథచక్రాలు కదులుతున్నాయి. ఆర్థిక వ్యవస్థలో వారి పాత్ర తక్కువేమీ కాదు. వ్యవసాయం, సేవారంగం, నిర్మాణ రంగాలలో వారు కీలక పాత్ర పోషిస్తు న్నారు. ఇలాంటి వారివల్ల లాభాలు పొందుతున్న వారు మాత్రంకిమ్మనడం లేదు. వీరు వెళ్లిపోతే ఆయా పనులు చేసేందుకు అమెరికాలో ఒక్కరంటే ఒక్కరుకూడా మిగలరు. కరోనా తరువాత ఆర్థిక వ్యవస్థ పెరుగుదలకు, ద్రవ్యోల్బణం తగ్గటానికి వలస కార్మికులు తోడ్పడ్డారని డాలస్ ఫెడరల్ రిజర్వుబ్యాంకు అధ్యయనం తెలిపింది. అమెరికాలో పుట్టి పెరిగిన వారు ఉద్యోగ విరమణ చేయటం, జననాల రేటు తగ్గిన కారణంగా 2019-21 మధ్య 20 లక్షల మంది కార్మికులు తగ్గినట్లు, రానున్న పది సంవత్సరాలలో వలస కార్మికులు లేకపోతే వివిధ రంగాలలో ముఖ్యంగా వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణలో ఈ పరిణామం తీవ్ర ప్రభావం చూపుతుందని హెచ్చరికలు వెలువడ్డాయి. రానున్న సంవత్సరాల్లో వంట, ఇంటి పనివారు, డ్రైవర్లు, ఆరోగ్య, వ్యక్తిగత సంరక్షణ వంటి పనులు చేసేందుకు డిమాండ్ పెరగనుందని చెబుతున్నారు.వలస వచ్చిన వారి కారణంగానే స్థానికులకు అందాల్సిన సౌకర్యాలకు కోత పడుతున్నదని కొందరు సర్వేలు, బడ్జెట్ల పేరుతో రెచ్చగొట్టేందుకు పూనుకున్నారు. వలస వచ్చిన వారి గృహ వసతి కోసం న్యూయార్క్ వంటి నగరాల్లో బడ్జెట్ కేటాయింపులు చేస్తూ ఇతరులకు కోత పెడుతున్నారని చిత్రిస్తున్నారు. నిజానికి పైన చెప్పుకున్నట్లుగా వలస వచ్చిన వారి నుంచి వచ్చే రాబడితో పోల్చుకున్నపుడు ఇవి పెద్ద మొత్తాలేమీ కాదు. వారు పని చేస్తున్న పరిశ్రమలు, వాణిజ్య, వ్యవసాయ రంగాల నుంచి వారి సంక్షేమానికి ప్రభుత్వం పన్నులు మరొక రూపంలో అదనంగా నిధులు సేకరించటాన్ని ఎవరూ తప్పుపట్టరు. కానీ వారికి నానాటికీ మరిన్ని రాయితీలు ఇస్తున్నారు తప్ప అదనపు రాబడికి పూనుకోవటం లేదు. తక్కువ వేతనాలకు పని చేసే నైపుణ్యం అంతగా అవసరం లేని కార్మికులు ఇప్పుడు అమెరికాకు అవసరమని తెలిసినప్పటికీ ట్రంప్ వారి మీద దాడి ప్రారంభించాడు. లా÷-ఏంజిల్స్ భగ్గుమనడానికి కారణం కూడా ఇదే. ఎప్పుడో ఏళ్ల క్రితం వచ్చి అమెరికానే తమదేశంగా స్థిరపడిపోయిన వారిపై దాడి చేయడం దారుణం కాక మరోటి కాదు. వారు లేకుంటే ఏ పనీ నడవదని ట్రంప్‌కు కూడా తెలుసు. అయితే మూర్ఖుల నిర్ణయాలకు ప్రజలు బలి కావాల్సి ఉంటుందన్న నిజానన్ని ట్రంప్ రుజువు చేస్తున్నారు.

# ట్రంప్ తీరుతో అమెరికాలో అలజడి

- ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటుందన్న ఆందోళన
- స్థానిక గవర్నర్లు సైతం ట్రంప్‌పై అసంతృప్తి



**వాషింగ్టన్,జూన్13( వెలుతురు):**
ఎన్నికలకు ముందే వలస కార్మికులను పంపివేస్తానని ట్రంప్ వాగ్దానం చేశాడు. ఆ మేరకు ఇప్పుడు లాస్ ఏంజల్స్ నగరంలో చిచ్చు పెట్టాడు. సైన్యాన్ని వెనక్కు తీసుకోవాలని కాలిఫోర్నియా రాష్ట్ర గవర్నర్ గవిన్ న్యూసమ్ డిమాండ్ చేశాడు, ట్రంప్ చర్య రాష్ట్ర సార్వభౌమత్వాన్ని హరించటమే అన్నాడు. శాంతి భద్రతలకు విఘాతం కలగాలని వాంఛిస్తున్న ట్రంప్‌కు అలాంటి అవకాశం ఇవ్వవద్దని పౌరులను కోరాడు. నగర మేయర్ కరేన్ బాస్ కూడా గవర్నర్‌ను సమర్థిస్తూ ట్రంప్ చర్య అశాంతిని రెచ్చగొట్టినట్లు ఆమె వ్యాఖ్యానించారు. నగర కౌన్సిల్లోని 15 మంది సభ్యులు కూడా మిలిటరీ చర్యను ఖండించారు. వారి వైఫల్యం కారణంగానే తాను మిలిటరీని పంపినట్లు ట్రంప్ సమర్థించుకున్నాడు.అమెరికన్ కమ్యూనిటీ సర్వే ప్రకారం వలస వచ్చిన వారు ఫెడరల్ ప్రభుత్వానికి 2022లో 383 బిలియన్ డాలర్లు, రాష్ట్ర, స్థానిక సంస్థలకు 196 బిలియన్ డాలర్లు రాబడి చేకూర్చారు. నమోదు కాని కార్మికులు, ఆదాయ, సామాజిక భద్రత పన్నులే మొత్తం వంద బిలియన్ డాలర్లకు పైగా ఉన్నాయి. చిత్రం ఏమిటంటే నిరుద్యోగ, ఆరోగ్య బీమా వారికి వర్తించకపోయినా పన్ను చెల్లించారు. 2033 నాటికి మరో 5.2 శాతం వలస కార్మికులు పెరుగుతారని వారి వలన ఏడు లక్షల కోట్ల డాలర్ల మేర తోడవుతుందని, జిడిపి 8.7 లక్షల కోట్ల డాలర్లు పెరగటంతో పాటు ఫెడరల్ ప్రభుత్వానికి 1.2 లక్షల కోట్ల పన్ను ఆదాయం పెరిగి, 900 బిలియన్ డాలర్ల లోటు తగ్గుతుందని అంచనాలు వెలువడ్డాయి. అంటే తమకు ఎలాంటి హక్కులు లేకున్నా పన్నులు మాత్రం చెల్లిస్తున్నారు. వెట్టిచాకిరీ చేస్తున్నారు. అలాంటివారు అమెరికాలో భాగంగా అక్కడి ప్రజలు ఆమోదించారు. కానీ ట్రంప్ ఆలోచనలు చర్యలు వేరుగా ఉన్నాయి. విదేశీ చొరబాటుదార్లు, నేరగాళ్లు ఆక్రమించినట్లుగా ట్రంప్ ప్రచారం చేసుకుంటున్నాడు. రికార్డుల్లో నమోదు కాని వారితో సహా విదేశాల్లో జన్మించిన కార్మికులు 18.6 శాతం (2.91 కోట్ల మంది) అని 2023 కార్మిక శాఖ వివరాలు తెలిపాయి.అంతకు ముందు ఏడాది 18.1 శాతం ఉన్నారు. వీరిలో 47.6 శాతం మంది మెక్సికో, ఇతర లాటిన్ అమెరికా దేశాల నుంచి వచ్చిన వారు కాగా 25.1 శాతం ఆసియా ఖండం నుంచి ఉన్నారు. అధికారికంగా నమోదు కాని వారు 83 లక్షల మంది ఉన్నట్లు, వారిలో మెక్సికో నుంచి 30 శాతం, మధ్య, దక్షిణ అమెరికా దేశాల నుంచి 20, ఆసియా నుంచి 15 శాతం ఉన్నట్లు న్యూయార్క్ వలస అధ్యయన కేంద్రం అంచనా వేసింది. జనాభాలో వలస వచ్చిన వారు 13.8 శాతం, వీరిలో కొందరు వాణిజ్యాలను కూడా ప్రారంభించారు, వారి ద్వారా 2022 ఒక్క ఏడాదే 110 బిలియన్ డాలర్ల రాబడి వచ్చిందని లెక్కలు చెబుతున్నాయి. వీరందరినీ పంపించివేయాలంటే ఏడాదికి 500 బిలియన్ డాలర్లు ఖర్చు అవుతాయని, రానున్న పది సంవత్సరాలలో కార్మికుల కొరత ఏర్పడుతుందని, జిడిపి 5.1 లక్షల కోట్ల డాలర్లు తగ్గుతుందని తెలుసు. వలసదారులను బహిష్కరిస్తామని ట్రంప్ వాగ్దానం చేశాడు. మిలిటరీని దించటాన్ని డెమోక్రటిక్ పార్టీకి చెందిన 22 రాష్ట్రాల గవర్నర్లు ఒక ప్రకటనలో ఖండించారు. ట్రంప్ అధికార దుర్వినియోగం, దుర్మార్గమైన, విభజించే చర్య అన్నారు. మెక్సికన్లు లాస్ ఏంజల్స్ నగరంలో నివశించటాన్ని మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షెయిన్‌బామ్ సమర్థించారు. వారు మంచి వారు, నిజాయితీ పరులు, నేరస్తులు కాదు, తమ కుటుంబాలకు తోడుగా ఉండేందుకు, మెరుగైన జీవితం కోసం వారంతట వారే వెళ్లారని ఆమె అన్నారు.

నిరసనకారులు అమెరికా పతాకాలతో పాటు మెక్సికో జాతీయ జెండాలను కూడా ప్రదర్శించారు. వాటిని చూపుతూ చూడండి విదేశీయులు మన దేశాన్ని ఎలా ఆక్రమించుకున్నారో వారిని బయటికి పంపవద్దా అంటూ రెచ్చగొడుతున్నారు. తాము అమెరికాకు వలస వచ్చామని, ఇక్కడే పిల్లలను కని పౌరులమయ్యామని, తమ వారసత్వానికి చిహ్నంగా మెక్సికో పతాకాలను ప్రదర్శిస్తూ దమనకాండకు నిరసన తెలుపుతున్నట్లు- ప్రదర్శకులు సమర్థించుకుంటున్నారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్నవారిని రెచ్చగొట్టేందుకు ముసుగులు ధరించిన రహస్య పోలీసులను వినియోగించి భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. నిరసన కారులు అనుమానం వచ్చి ఎవరని ప్రశ్నిస్తే సమాధానం లేకపోగా బెదిరింపులకు దిగుతున్నారు. తమకు అడ్డుపడితే గవర్నర్, నగర మేయర్లనూ అరెస్టు చేస్తామని ట్రంప్ యంత్రాంగం బెదిరించింది. ఈ దమనకాండకు నిరసనగా అనేక నగరాల్లో ప్రదర్శనలు జరపాలని పిలుపు నిచ్చారు. అనేక మంది స్థానిక అమెరికన్లు వలస వచ్చిన వారు తమ సోదరులే అంటూ మద్దతు తెలుపుతున్నారు. ఒకవైపు ప్రతికూల పన్నులతో ప్రపంచ దేశాల మీద దాడికి దిగిన ట్రంప్ దేశీయంగా వలసలు వచ్చారనే పేరుతో మిలిటరీ దాడులకు దిగాడు. అమెరికా ఆర్థిక వ్యవస్థలో ముదురుతున్న సమస్యలకు ప్రతిరూపాలే ఈ దాడులని చెప్పుకోవాలి. ట్రంప్ విధానాలతో ఇప్పుడు అమెరికా ఆర్థికంగా చితికిపోవడం ఖాయమని అంటున్నారు. సుంకాలతో ప్రపంచ దేశాలను రెచ్చగొడుతున్నారు. వలసల పేరుతో దేశంలో అలజడి సృష్టిస్తున్నారు. దీంతో ఓట్లు వేసి గెలిపించిన వారే విమర్శలకు దిగుతున్నారు.

# రెండు ఇంజన్లు ఫెయిల్ కావడం అరుదు

- టేకాఫ్ కాగానే ప్రమాదానికి అదే కారణం
- బ్లాక్‌బాక్స్ ఆధారంగా ప్రమాద కారణాల విశ్లేషణ




**అహ్మదాబాద్,జూన్13( వెలుతురు):**
గుజరాత్ రాష్ట్రంఅహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా విమానం కుప్పకూలి 241 మంది ప్రాణాలు కోల్పోవడం దేశాన్ని దిగ్భ్రమలో ముంచింది. ఎందుకిలా జరిగిందన్న విశ్లేషణలు మొదలయ్యాయి. విమానానికి ఉన్న రెండు ఇంజన్లు ఫెయిల్ కావడం అన్నది అరుదైన విషయంగా పలువురు నిపుణులు భావిస్తున్నారు. అదికూడా టేకాఫ్ అయిన నిముషాల్లోనే జరగడం వంది అరుదని చెబుతున్నారు. ఇంజన్‌లో సాంకేతిక సమస్య వల్లే అహ్మదాబాద్‌లో విమాన ప్రమాదం జరిగిందని చెబుతున్నారు. విమానానికి ఉన్న రెండు ఇంజన్లు ఫెయిల్ కావడం వల్ల ప్రమాదం జరిగినట్లు నిర్ధారణకు వచ్చారు.ఒక ఇంజన్‌లో సాంకేతికంగా లోపం వస్తే మరో ఇంజిన్‌తో విమానం నడుస్తుంది. కానీ గురువారం జరిగిన అహ్మదాబాద్ ప్రమాద సంఘటనలో రెండు ఇంజన్లు ఫెయిల్ కావడంతో ప్రమాదం జరిగిందని అంటున్నారు. ఇదో అరుదైన ఘటనగా వారు చెబుతున్నారు. ఇలాంటి సందర్భాలు తక్కువని భావిస్తున్నారు.రెండు ఇంజన్లకు ఇంధనం అందకపోవడం వల్ల ఒక్కసారిగా కుప్పకూలి పోయి ఉంటుందని అన్నారు. టేకాఫ్ అయిన క్షణాల్లోనే విమానానికి సిగ్నల్ వ్యవస్థ కట్ అయిందని... ఇంధనం కూడా అందలేదని అందుకే విమానం కూలిందని అన్నారు. విమాన ప్రమాదాలను మూడు రకాలుగా చూస్తారు. పక్షులు ఢీ కొట్టినా , వాతావరణం ప్రతికూలంగా ఉన్నా, టెక్నికల్ ఎర్రర్ వచ్చినా ప్రమాదాలు జరుగు తుంటాయి. దేశంలో ఇప్పటి వరకు రెండు ఇంజన్లు ఫెయిల్ అయ్యి ప్రమాదం జరగడం ఇదే మొదటిసారి. బ్లాక్ బాక్స్‌ను డీకోడ్ చేస్తే కెప్టెన్, ఫైలెట్ ఏం అలర్ట్ ఇచ్చారో తెలుస్తుంది. కెప్టెన్ మే డే అని అలర్ట్ అయితే ఏటీసీకి అందజేసినట్లు తెలుస్తోంది. రెండు ఇంజన్లు ఫెయిల్ అయినప్పుడు ఏటీసీ కూడా ఏమీ చేయలేదు . ఏటీసీ కేవలం సిగ్నల్ వ్యవస్థతో పాటు అబ్జర్వేషన్‌ను మాత్రమే చేయగలదని చెప్పుకొచ్చారు. 787 డ్రీం లైనర్ విమానం అత్యంత పటిష్టమైనదన్నారు. టెక్నికల్ సమస్యలు తక్కువగా వస్తాయన్నారు.

గత 11 ఏళ్లుగా ఈ విమానం సేవలు అందిస్తోంది. కానీ తాజాగా జరిగిన ప్రమాదంలో మాత్రం 787 డ్రీమ్ లైనర్ కూడా ఫెయిల్ అయింది. నిజానికి విమానం బయలుదేరడానికి ముందు టెక్నికల్ సిబ్బంది తనిఖీలు చేస్తారు. వారు ఎలాంటి ఎర్రర్‌ను గుర్తించకపోవడం అన్నది అనుమానాలకు తావిస్తోంది. అందుకే అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై బ్లాక్ బాక్స్ డీకోడ్ చేస్తే అసలు విషయం తెలుస్తుందని నిపుణులు అంటున్నారు. బ్లాక్ బాక్స్‌లో కేవలం పైలట్, కో పైలట్ మాత్రమే వాయిస్ రికార్డు అవుతాయి తప్ప.. ప్రయాణికుల వాయిస్‌లు రికార్డ్ కావు. పైలెట్, కో పైలట్ ప్రయాణికులకు ఏదైనా అలర్ట్ చేసినా, సూచనలు చేసినా అవి రికార్డు అయ్యే ఛాన్స్ ఉంటుది. బ్లాక్ బాక్స్ అనేది మంటల్లో కాలిపోకుండా ఉండే విధంగా దాన్ని రూపొందిస్తారు. ఇప్పటి వరకు జరిగిన ప్రమాదాలు చూస్తే టేక్ ఆఫ్ అయ్యే సమయంలో మాత్రమే ఎక్కువగా టెక్నికల్ సమస్యలు వచ్చిందన్నారు. ఇప్పటి వరకు టెక్నికల్ సమస్యల ఆధారంగానే ప్రమాద ఘటనపై విచారణ సాగుతోంది. ఇకపోతే ఇందులో విద్రోహానికి సంబంధించిన ఆనవాళ్లు ఉన్నాయా లేవా అన్న కోణంలోనూ దర్యాప్తు చేస్తారు.

**(ఆధ్యాత్మికం )**

# చింత జీవితాన్ని దహిస్తుంది !

**తిరుమల,జూన్13( వెలుతురు):**
చిత..చింతలో కేవలం సున్నా మాత్రమే తేడా. కానీ చితి మనిషిని దహనం చేస్తే..చింత జీవితాన్ని దహించేస్తుంది. అందువల్ల చింత కలిగివుంటే అది జీవితాన్ని నిలువెల్లా దహిస్తూనే ఉంటుంది. అందుకే ఏ కార్యమైనా సులువుగా పూర్తి కాదు. కార్యాన్ని పూర్తి చేసేందుకు సంకల్పంతో పాటు ఓపికా, లక్ష్యం కూడా అవసరం. పని కాకున్నా చింతించకుండా దానిని సాధించేందుకు దృష్టి పెట్టాలి. భవితకోసం చేసే ఆలోచనలు, కనే కలలు, అభిలాషలు, లక్ష్యాలు, కార్యాచరణ పథకాలు... వేటినైనా ఈ క్షణం నుంచే అమలుపరచాలి. జ్వరానికి ఔషధం ఈ క్షణం నుంచే తీసుకోవాలి. కూతురి పెళ్ళి చేయాలను కొంటే ఆ శు భకార్యానికి అవసరమైన యత్నాలకు ఈ క్షణమే శుభకరం. ఈ క్షణం ఎలా ఉపయోగించు కొన్నామా అన్నదానిపైనే రాబోయే క్షణాల్లో ఫలితాలు ఉంటాయి. నిన్న అన్నది గతం. రేపు అనేది ఎవరూ ఊహించని రహస్యం. ఈ క్షణాలు ఒక బహుమానం. వాటిని ఆస్వాదించాలి. చింతించడం వల్ల నిన్నటి బాధ తీరదు. ఏమవుతుందోననే దిగులువల్ల రేపు సంభవించే సంఘటనలో మార్పు రాదు. గతానికి, భవితకు వారధి ఈ క్షణం. మన వెనక గతం ఉంది. దానినుంచి నేర్చుకోవాలి. మన ముందు భవిష్యత్తు ఉంది. దానికోసం సిద్ధం కావాలి. కానీ ఈ క్షణం మనది... దానిలో జీవించాలి. క్షణాలు గడిచే కొద్దీ గంట గడచి పోతుంది. గంటలు గడచిపోతే రోజులు గతాలవుతాయి. మనం విశ్రాంతి తీసుకోవలసింది ఎప్పుడంటే... అందుకు బొత్తిగా మనకు సమయం లేనప్పుడే! అందువల్ల కార్యం ఏదైనా వెంటనేచేసే అలవాటు చేసుకోవాలి. వాయిదా పద్ధతి సరికాదు. చింతించం కూడా అంతమంచిదీ కాదు.



# అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటన పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన కాసం వెంకటేశ్వర్లు..

- కాంగ్రెస్ చేసింది కులగణన కాదు... కేవలం కులాల సర్వే మాత్రమే...
- ప్రభుత్వం కులాల సర్వే వివరాలను ఎందుకు బయట పెట్టడం లేదు....
- ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీ ముస్లింలు, ఓసి ముస్లింల పేరిట కొత్త రాజకీయం మొదలుపెట్టి , బీసీల జనాభాను 46 శాతానికి తగ్గించి మోసం చేశారు.
- కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో వ్యతిరేకత పెరిగింది అనే కారణంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు వెనుకంజ వేస్తున్నారు.
- బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు యాదవ్



**హైదరాబాద్ వెలుతురు జూన్ 13:**
గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటన పట్ల బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. శుక్రవారం రోజున భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం పట్ల భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ తీవ్ర దిగ్భాంతి వ్యక్తం చేస్తోంది. విమాన ప్రమాద ఘటన హృదయ విదారకమైనది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారికి మనోధైర్యాన్ని కల్పించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాం. వారం రోజులుగా కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వం, కర్ణాటక, తెలంగాణ ముఖ్యమంత్రులు, ముఖ్య నాయకులను పిలిచి ఏం చేయాలో అర్థంకాని పరిస్థితుల్లో మదనపడుతోంది. ముఖ్యంగా కులగణన విషయంలో ఏం చేయాలో, ఏమి చేశామోననే అంశాన్ని పునః పరిశీలించుకోవాల్సిన పరిస్థితి కాంగ్రెస్ అధిష్టానానికి ఎదురవుతోంది. కర్ణాటకలో సిద్ధరామయ్య నేతృత్వంలో మొట్టమొదటిగా కులగణన చేశామని దేశవ్యాప్తంగా కాంగ్రెస్ గొప్పలు చెప్పుకుంటోంది. కానీ ఆ రాష్ట్రంలో చేసినది కులగణన కాదు. కేవలం సర్వే మాత్రమే. అయినా దాన్ని కులగణనగా చెప్పుకుంటూ ప్రజలను మోసం చేశారు. ఫలితంగా అక్కడి ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఏర్పడింది. అశాస్త్రీయమైన కుల సర్వేతో కులాల మధ్య కలహాలు చోటుచేసుకున్నాయి. తెలంగాణలోనూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులగణన చేశామని చెప్పుకుంటూ మరో నాటకానికి తెరతీశారు. ఒక్కొక్కటిగా కాంగ్రెస్ పార్టీ నాటకాలు బయటపడుతున్నాయి. 2011లో యూపీఏ ప్రభుత్వం చేసిన "సోషియో ఎకనామిక్ కుల సర్వే" వివరాలను ఇప్పటివరకు బయటపెట్టలేదు. కానీ మోదీ ప్రభుత్వం 2026 జనగణనలో కులగణనను కూడా చేపడతామని స్పష్టంగా ప్రకటించింది. దీంతో కాంగ్రెస్ నాయకుల్లో, ముఖ్యంగా రాహుల్ గాంధీలో ఆందోళన మరింత పెరిగింది. తెలంగాణలో చేసింది కులగణన కాదు. కేవలం కులాల సర్వే మాత్రమే. ఇందులో కులాల జనాభా ఎంత అనేది కాకుండా తరగతుల వారీగా మాత్రమే వివరాలు సేకరించారు. సంపూర్ణ లెక్కలు తేల్చలేదు. తెలంగాణ ప్రభుత్వం కులాల సర్వే వివరాలను ఎందుకు బయటపెట్టడం లేదు? ఇదే ప్రశ్న బీసీ సంఘాలతో పాటు ప్రజల్లో అనేక అనుమానాలకు దారి తీస్తోంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కులాల లెక్కలు చేయలేదా? లేకపోతే చెప్పడానికి భయపడుతున్నదా? ఎందుకు వెల్లడించడం లేదు? 1986లో మురళీధర్ రావు కమిటీ తెలంగాణలో బీసీ జనాభా 52 శాతం అని పేర్కొంది. జనాభా పెరగడం సహజం. అయితే 40 సంవత్సరాల్లో బీసీ జనాభా 52 శాతం నుంచి 46 శాతానికి ఎలా తగ్గింది? ప్రపంచంలో ఎక్కడా హిందూ ముస్లింలు, బీసీ ముస్లింలు, ఓసీ ముస్లింలు అనే వర్గీకరణలు కనిపించవు. కాని రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాత్రం బీసీ ముస్లింలు, ఓసీ ముస్లింలు అని చేర్చింది. బీసీల్లో 10 శాతం ముస్లిం ఉన్నారని బీసీ జాబితాలో చేర్చి, బీసీల జనాభాను 46 శాతానికి తగ్గించి మోసం చేశారు. ముస్లింల ఓటుబ్యాంకును స్థిరీకరించుకోవడానికే ఈ సర్వే చేశారని స్పష్టమవుతోంది. కానీ బీసీలకు న్యాయం చేయడం కాంగ్రెస్ లక్ష్యం కాదు. కర్ణాటకలో కులగణన రిపోర్టు తప్పేనంటూ మల్లికార్జున్ ఖర్గే మరోసారి రీసర్వే చేయాలని ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణలో కూడా మేధావులు, బీసీ కుల సంఘాలు, విభిన్న వర్గాల వారు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కులాల సర్వే తప్పులతడకగా ఉందని అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని కర్ణాటకలో రీ-సర్వే చేపట్టాలని చూస్తున్నారు. మరి తెలంగాణలో కూడా కులాల సర్వేపై అనేక అభ్యంతరాలు వచ్చాయి కదా.. వాటన్నింటిని ఎలా సరిచేస్తరనేది తేల్చాలి. లేకుంటే అవన్నీ తప్పులతడకనేనని భావించాల్సి వస్తుంది. తెలంగాణలో పట్టణ జనాభా 52 శాతంగా ఉంది. 20 శాతం మంది గ్రామాల నుంచి పట్టణాలకు మైగ్రేట్ అవుతున్నారు. వీరంతా బీసీ సామాజిక వర్గానికి చెందినవారే. అయితే ఈ మైగ్రేట్ అయిన బీసీలను లెక్కలో చేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల సంఖ్యను తక్కువగా చూపించింది. స్థానిక సంస్థలను నిర్వీర్యం చేయడంలో కాంగ్రెస్ పార్టీ దిట్ట. హైదరాబాద్, వరంగల్, ఖమ్మం కార్పొరేషన్లు తప్ప రాష్ట్రంలోని స్థానిక సంస్థల కాలం పూర్తయినా ఇప్పటివరకు ఎన్నికలు జరగలేదు. కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో వ్యతిరేకత పెరిగిందనే కారణంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల నిర్వహణకు వెనుకంజ వేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. 42 శాతం ఇస్తే బీసీలు లబ్ధిపొందుతారని తెలిసి, ఓటుబ్యాంకు రాజకీయాలతోనే బీసీల సంఖ్యను తక్కువ చూపించారు. కులాల సర్వేను 9వ షెడ్యూల్‌లో చేర్చాల్సిన అవసరం లేదు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి స్వేచ్ఛ ఉంది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 ప్రకారం సర్వే చేయించి, శాస్త్రీయత నిరూపించి వెంటనే ఎన్నికలు జరిపే అవకాశం రాష్ట్రానికి ఉంది. ప్రజలకు ఇచ్చిన హామీలను, గ్యారంటీలను అమలు చేయని కారణంగానే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు జరిపకుండా కాలయాపన చేస్తూ, స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసే కుట్ర చేస్తోంది. బీసీలకు ఎక్కువ సీట్లు ఇవ్వాల్సి వస్తుందనే ఎన్నికలు జరిపేందుకు రేవంత్ రెడ్డి ఆలోచిస్తున్నారా? ఎన్నికల్లో ఓడిపోతే రాహుల్ గాంధీ ఏం చేస్తారోనన్న భయంతో రేవంత్ రెడ్డి ఆలోచిస్తున్నారు. ఇప్పటికైనా భయాన్ని వీడి ప్రజల పక్షాన నిలవాలని డిమాండ్ చేస్తున్నాం. 1935లో మొట్టమొదటిగా శాస్త్రీయంగా కులగణన జరిగింది. కానీ ఈరోజు టెక్నాలజీ అభివృద్ధి చెందినప్పటికీ కాంగ్రెస్ పార్టీ కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో కులగణన చేయలేక ఆపసోపాలు పడుతోంది. దేశానికి తామే ఆదర్శమని చెప్పుకునే నైతిక హక్కు రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి, సిద్ధరామయ్య లాంటి కాంగ్రెస్ నాయకులకు లేదు.

# అక్రమ మద్యం అమ్మకాలపై కళ్ళు మూసుకున్నారా?

- భోజనం హెూటళ్లలో జోరుగా మద్యం అమ్మకాలు
- ఆబ్కారీ శాఖ మంత్రి జిల్లాలోనే ఎదేచ్ఛగా అక్రమ దందా
- హద్దు మీరుతున్న మందుబాబుల వీరంగాలు
- చోద్యం చూస్తున్న అబ్కారీ శాఖ అధికారులు
- ఎక్సైజ్ అధికారుల తీరుపై రాచాల ఫైర్



**వనపర్తి వెలుతురు జూన్ 13:**
వనపర్తి జిల్లాలో భోజనం హెూటళ్లలో చట్ట విరుద్ధంగా మద్యం అమ్మకాలు జరుగుతున్న కూడా కళ్ళు మూసుకొని చోద్యం చూస్తున్నారా? అని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఎక్సైజ్ అధికారుల తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈమేరకు శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ గారిని కలిసి అక్రమ మద్యం అమ్మకాలపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....భోజనం పేరుతో హెూటళ్లు నడుపుతున్న కొందరు గుట్టు చప్పుడు కాకుండా మద్యం అమ్మకాలను అక్రమంగా నిర్వహిస్తున్నారని, కట్టడి చేసి కఠిన చర్యలు చేపట్టాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. స్వయంగా రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలోనే ఈ విధంగా అక్రమ మద్యం అమ్మకాలు భోజన హెూటళ్లలో జరుగుతుంటే మిగతా జిల్లాల పరిస్థితి ఏమిటని ఆవేదన వ్యక్తం చేశారు. హెూటళ్లలో అక్రమ మద్యం దందా కొనసాగుతుండటంతో మహిళలు, సాధారణ పౌరులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అక్రమ మద్యం అమ్మకాల వల్ల మందుబాబులు తాగిన మైకంలో వీరంగం సృష్టించిన సంఘటనలు కూడా జిల్లాలో ఇప్పోటుచేసుకున్నాయని పేర్కొన్నారు. మహిళలు భోజనం చేయడానికి హెూటళ్లకు వెళ్లాలంటే జంకుతున్నారని, ఈ తతంగం జిల్లాలో కొనసాగుతున్న విషయం అధికారులకు తెలిసిన కూడా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించి నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో బీసీ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పాండురంగ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు గూడుషా, వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు ధర్మేంద్ర సాగర్, ప్రధాన కార్యదర్శి అస్కని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు పీఏస్ (E.M) లో డిఈఓ బిక్షపతి చేతుల మీదుగా ఘనంగా అక్షరాభ్యాసం

**మునుగోడు వెలుతురు జూన్ 13:**
శుక్రవారం రోజున మునుగోడు గవర్నమెంట్ ప్రైమరీ స్కూల్ లో ఈ రోజు వరకు 1 వ తరగతి లో జాయిన్ అయిన నూతన విద్యార్థులకు నల్లగొండ డిఈఓ బొల్లారం బిక్షపతి గారి చేతుల మీదుగా అంగ రంగ వైభవంగా అక్షరాభ్యాసం నిర్వహించారు. పాఠశాల







ప్రధానోపాధ్యాయులు సుంకరి భిక్షం గౌడ్ గారి ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లితండ్రులు, గ్రామ పెద్దలు హాజరయ్యి ఈ సారి గ్రామం లోని విద్యార్థులు అందరూ మీ పాఠశాల లోనే జాయిన్ చేస్తామని, ఈ పాఠశాలలో ఉత్తమ ఇంగ్లీష్ విద్యను అందిస్తున్నారు అని వారు కొని యాడారు. ఈ సందర్భముగా డిఈఓ మాట్లాడుతూ ఈ పాఠశాల విద్యలో ఎంతో ముందుకు వెళ్తుంది అని, ఈ పాఠశాలలో చదువుతున్న వారికి గురుకులాలు సీట్లు వస్తున్నాయ్ అని ,ఈ స్కూల్ లో మంచి స్టాఫ్ ఉందని ఇంకా విద్యార్థులు జాయిన్ ఐతే ఇంకా అదనంగా ఇద్దరు టీచర్స్ ను ఇస్తా అని చెప్పారు. ఏంఈఓ గారు మాట్లాడుతూ ఈ పాఠశాల కార్పొరేటర్ స్థాయిని మించి ఉందని, ఈ గ్రామ ప్రజల విశ్వాసాన్ని పొందిన హెచ్ ఏమ్ గారు మరియు స్టాఫ్ అదృష్ట వంతులని వారు కొని యాడారు. అందరూ కూడా ఈ సారి ఎంపీపీఏస్ మునుగోడు లోనే జాయిన్ చేయిస్తాం అని పేరెంట్స్ అందరూ హామీ ఇచ్చినందుకు వారికి శుభాకాంక్షలు తెలియ చేశారు కాంప్లెక్స్ హెచ్ ఏమ్ అంజయ్య మాట్లాడుతూ మా ఉన్నత పాఠశాల కూడా ఈ సారి క్రమశిక్షణ తో కూడిన మంచి విద్యను అందిస్తామని ఈ సారి హైస్కూల్ విద్యార్థులు అందరినీ మా పాఠశాలకు పంపమని తల్లి తండ్రులను కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో పాఠశాల ఛైర్మెన్ శాహద, PRTU మునుగోడు మండల ప్రధాన కార్యదర్శి మేకల అన్నపు రెడ్డి పాఠశాల బృందం జయశ్రీ, అపర్ణ, భవాని, నవ్య, లక్ష్మి ప్రసన్న, సవిత పాల్గొన్నారు.

# గుజరాత్ విమాన ప్రమాదంపై టీడీపీ నేత జె.దశరథ్ తీవ్ర దిగ్భ్రాంతి..

**వెలుతురు, హైదరాబాద్ జూన్ 13:**
గుజరాత్ అహ్మదాబాద్ లో జరిగిన ఘోర విమాన ప్రమాదంలో ప్రయాణికులు, స్థానికులు, వైద్య విద్యార్థులు సహా పలువురు మర ణించడంతో టిడిపి జాతీయ ప్రచార కార్యదర్శి జె.దశరథ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ విషాద ఘటనపై మృతుల కుటుంబాలకు ప్రగాఢ సా నుభూతి తెలియజేస్తూ, ఎక్స్‌గ్రేషి యా ప్రకటించి ఆర్థికంగా ఆదుకోవా లని, క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఈ ఘటన బాధిత కుటుంబాలకు ఆత్మస్థైర్యం కలగాలని, పవిత్రమైన వారి ఆత్మల కు శాంతి చేకూరాలని ఆయన ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకు ఎస్.కృష్ణ, సత్యం, జె. భీమ్ రావు తదితరులు పాల్గొన్నారు.



# మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు

- వాహనదారులకు కాచిగూడ ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్ ఎ.శ్రీనివాస్ హెచ్చరిక



**వెలుతురు, హైదరాబాద్ జూన్ 13 :**
మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కాచి గూడ ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్ ఎ.శ్రీనివా స్ హెచ్చరించారు. ట్రాఫిక్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు శుక్ర వారం కాచిగూడ నింబోలిఅడ్డలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, విస్తృతం గా వాహన తనిఖీలు చేపట్టారు. సరైన ధ్రువపత్రాలు లేని వారికి జరిమానా విధించారు. ఈ సంద ర్భంగా సీఐ ఎ.శ్రీని వాస్ మాట్లాడుతూ.. మైనర్లకు వాహనాలు ఇవ్వడం, నడపమని ప్రోత్సహించడం చట్టరీత్యా నేరమన్నారు. మైనర్లు వాహనాలు నడిపితే వారి తల్లిదండ్రులపైనా, వాహన యజమానులపైనా కేసులు నమోదు చేస్తామని హెచ్చరిం చారు. మైనర్ల డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని, ఎవరైనా మైనర్లు బైక్ లు నడుపుతుంటే జరిమానాతో పాటు బైక్ ను స్వాధీనం చేసుకుంటామని స్పష్టం చేశారు. మైనర్లు నడుపుతున్న వాహనాలపై గత రెండు నెలల పాటు ప్రత్యేక తనిఖీ నిర్వహించి 70కేసులు నమోదు చేసినట్లు తెలి పారు. అందులో 25 వాహనాల రిజిస్ట్రేషన్లు రద్దు అయినట్లు, మరో 45రద్దు అవుతాయని వివరించా రు. వాహన దారులు సరైన ధ్రువ పత్రాలు కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. త్రిబుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, డ్రైవింగ్ లైసెన్స్, వాహనా ల ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ కాగితా లు తప్ప నిసరిగా ఉండాలని సూ చించారు. అన్నిటి కంటే ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు రక్షణ కవచమైన హెల్మెట్ విధిగా ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని సూచిం చారు. అనంతరం మైనర్లకు కౌన్సి లింగ్ ఇచ్చి ఇంటికి పంపా రు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

# బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యం సివిల్ సర్వీస్ లాంగ్ టర్మ్ (ప్రిలిమ్స్ కమ్ మెయిన్స్) కోచింగ్ తరగతులు ప్రారంభం

- శ్రీనివాస్ రెడ్డి బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్

**హైదరాబాద్ వెలుతురు జూన్ 13:**
సివిల్ సర్వీస్ లాంగ్ టర్మ్ (ప్రిలిమ్స్ కమ్ మెయిన్స్) పరీక్ష, 2026 కోసం కోచింగ్ తరగతులు 25.07-2025 నుండి 30-04-2026 వరకు టి.జీ.బీ.సి.ఐ.ఎస్.డి.టి.సి (టిజి బిసి స్టడీ సర్కిల్), లక్ష్మీనగర్ కాలనీ, సైదాబాద్ లో నిర్వహించబడుతుందని బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. 150 మంది అభ్యర్థులకు కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని ,వీరిలో 100 మంది ప్రతిభావంతులైన విద్యార్థులను తేది 12.07.2025న నిర్వహించే ఆన్ లైన్ స్క్రీనింగ్ టెస్ట్ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.
మరో 50 మంది అభ్యర్థులను, గతంలో సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్) పరీక్షలో ఉత్తీర్ణులైన వారిని ఎంపిక చేయడం జరుగుతుంది. వీరు సంబందిత పత్రాలతో నేరుగా టీ.జీ.బీ.ఐ.ఎస్.డి.టి.సి. (టీబీ బీసీ స్టడీ సర్కిల్), రోడ్ నంబర్ 8, లక్ష్మీనగర్ కాలనీ, సైదాబాద్, హైదరాబాద్-500059లో తేదీ 16-06-2025 నుంచి 08-07-2025లోగ దరఖాస్తు సమర్పించిన వారిని ఎంపిక చేయబడుతుందన్నారు.
ప్రవేశం పొందిన అభ్యర్థులకు లాడ్జింగ్ బోర్డింగ్ మరియు రవాణా ప్రయోజనం కోసం నెలకు రూ.5000/- స్టైఫండ్ మరియు రూ.5000/- బుక్ ఫండ్ ఒక్కసారి మాత్రమే అందించబడుతుంది. గ్రంథాలయ సదుపాయం కూడా కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు.
100 మంది ప్రతిభావంతులైన విద్యార్థుల ఎంపికకు సంబంధించి 16-06-2025 నుంచి 08-07-2025 వరకు అర్హులైన అభ్యర్థుల ఆన్ లైన్ లో దరఖాస్తులు "www.tgbcstudycircle.cgg.gov.in" ద్వారా అప్ లోడ్ చేయాలి. మరిన్ని వివరాలకు 040-24071178 నంబరును సంప్రదించవచ్చు.

# సమాచార కమిషనర్ సభ్యులుగా బీసీలకు అవకాశం కల్పించాలి

బీసీలకు ప్రాదాన్యత గల మంత్రిత్వ శాఖలు కేటాయించాలని టిపిసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారిని కలిసి విజ్ఞప్తి బీసీ నేత జాజుల లింగంగౌడ్




**హైదరాబాద్ వెలుతురు జూన్ 13:**
ఇటీవల నియమించిన సమాచార కమిషనర్లలో ఒక్క బీసీకీ కూడా అవకాశం కల్పించలేదని సమాచార కమిషనర్ సభ్యులుగా బీసీలను నియమించి న్యాయం చేయాలని అలాగే బీసీలకు ప్రాధాన్యత గల మంత్రిత్వ శాఖలు కేటాయించాలని న్యూ ఎంఎల్ఏ క్వార్టర్స్ లో టిపిసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారిని కలిసి విజ్ఞప్తి చేసినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ప్రధాన కమిషనర్ మరియు ఐదుగురు కమిషనర్ సభ్యులలో ఒక్క బీసీ కూడా లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు. బీసీలకు కీలకమైన ప్రాధాన్యత గల మంత్రిత్వ శాఖలు,బడ్జెట్ ఎక్కువ ఉన్న, పరిపాలన విధమైన శాఖలు ఇవ్వాలని టిపిసిసి మహేష్ గౌడ్ గారిని కోరగా సానుకూలంగా స్పందించినట్లు లింగంగౌడ్ తెలిపారు.



మినిస్టర్ క్వార్టర్స్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ గారిని మర్యాద పూర్వకంగా కలిసిన హైదరాబాద్ నూతన కలెక్టర్ దాసరి హరిచందన..

**హైదరాబాద్ వెలుతురు జూన్ 13:**

# ఎల్వెర్తి ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం





**శంకర్‌పల్లి వెలుతురు జూన్ 13**
ప్రభుత్వ బడులలో ప్రైవేటుకు దీటుగా విద్యాబోధన ఉంటుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పించాలని ప్రధానోపాధ్యాయిని శాంతి అన్నారు. శుక్రవారం శంకర్‌పల్లి మండల పరిధిలోని ఎల్వర్తి గ్రామ ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయిని ఆధ్వర్యంలో విద్యార్థులతో సామూహిక అక్షర అభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, ఉపాధ్యాయులు చిన్నారుల చేత అక్షరాలు దిద్దించారు. అనంతరం తల్లిదండ్రులకు బడి ప్రాముఖ్యతను వివరించారు. పాఠశాల ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఉపాధ్యాయులు సమయపాలన పాటించి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ, ఉపాధ్యాయులు పద్మ, యాదగిరి, ఏఏపిసి మంగ, సంతోష, విజయలక్ష్మి, అంగన్వాడీలు, ఆయాలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికల్లో మహేశ్వరంలో కాషాయ జెండా ఎగరేయడం ఖాయం

- రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్

**మహేశ్వరం వెలుతురు జూన్ 13:**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల్ నాగారం గ్రామంలో భారతీయ జనతా పార్టీ కార్యశాల సమావేశం మండల అధ్యక్షులు యాదిష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్ హాజరయి మాట్లాడుతూ మహేశ్వరంలో వచ్చే ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరేయడం ఖాయమని, గతంలో 9 మంది సర్పంచులు, 5 ఎంపీటీసీలు, 14 గ్రామాలలో బిజెపి బహుట ఎగరేసింది అని గుర్తు చేశారు, ఈసారి మహేశ్వరం నియోజకవర్గం కాషాయమయం అవుతుందని తెలిపారు. పర్యావరణం కాపాడడానికి చెట్లు మొదటి ప్రాముఖ్యత అని చెట్లను నాటడం జరిగింది 11 సంవత్సరాల మోడీ పాలనను,కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు.పర్యావరణ, శక్తి కేంద్రాలలో రచ్చ బండ



కార్యక్రమాల,రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు పై ప్రశ్నించాలని ఆదేశించారు, ఏమర్జెన్సీ విధించి 50 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా నిరసన కార్యక్రమాలపై కార్యకర్తలకు, నాయకులకు దిశా నిర్దేశం చేశారు. పాహల్గామ దాడి ఘటన పై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీసుకున్న ఆపరేషన్ సింధూర్ లాంటి కఠిన నిర్ణయాలపై, శత్రుదేశం పట్ల నిర్వహించిన తీరూపై



చర్చించుకున్నట్లు తెలిపారు. అహ్మదాబాద్ ఘటనలో మరణించినటువంటి కుటుంబాలకు నివాళులర్పించి మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో బొక్క నర్సింహారెడ్డి, పాపయ్య గౌడ్, జంగయ్య యాదవ్, సుదర్శన్ రెడ్డి, అనంతయ్య గౌడ్, యాదయ్య గౌడ్, కుండే వెంకటేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు గుణాత్మక విద్య

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 13**

ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని జైపూర్ మండలం ఇందారంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, టేకుమట్ల, కిష్టాపూర్ లలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలు, టేకుమట్లలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి హాజరు పట్టికలు, రిజిస్టర్లు, తరగతి గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేసే దిశగా అనేక చర్యలు చేపడుతుందని తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా త్రాగునీరు, విద్యుత్ సరఫరా, మూత్రశాలలు, వంటశాల, భోజనశాల ఇతర అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు. ఉపాధ్యాయులు తమకు అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకొని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని తెలిపారు. విద్యార్థులందరికీ పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, వర్క్ పుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ చేయాలని, అంగన్వాడీ కేంద్రంలో నూతనంగా చేరిన విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమంలో భాగంగా పిల్లలతో అక్షరాలు దిద్దించారు. అంగన్వాడీ కేంద్రాల నుండి పాఠశాలలకు వచ్చే విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రభుత్వం పెంచిన డైట్ చార్జీలను అమలు చేస్తూ నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లల ఎత్తు, బరువు, కొలతలు ఎప్పటికప్పుడు పరిశీలించి వారి శారీరక, మానసిక ఎదుగుదలను పర్యవేక్షిస్తూ



లోపం గల పిల్లలను గుర్తించి వారు సాధారణ స్థితికి చేరుకునే వరకు పోషకహారం, అవసరమైన మందులను అందించాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించాలని, విద్యార్థులు ఇంగ్లీష్లో వ్రాయడం, చదవడం, మాట్లాడటం నేర్పించాలని తెలిపారు. బడి వయస్సు గల ప్రతి ఒక్కరు పాఠశాలలో ఉండాలని, బడి బయట పిల్లలు, మధ్యలో బడి మానివేసిన పిల్లలను గుర్తించి విద్య ఆవశ్యకతపై వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి పిల్లలు పాఠశాలకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాఠశాలలలో అందిస్తున్న ఆహారం, సౌకర్యాలపై విద్యార్థులను అడిగి వివరాలు తెలుసుకొని బడికి రాని తమ స్నేహితులను పాఠశాలకు తీసుకురావాలని వారికి తెలిపారు. చక్కగా చదువుకొని ఉన్నత స్థానాలలో నిలువాలని ఆకాంక్షించారు. టేకుమట్ల, కిష్టాపూర్ గ్రామాలలోని గ్రామపంచాయతీ కార్యాలయాలలో కొనసాగుతున్న భూభారతి రెవెన్యూ సదస్సులను మండల తహశిల్దార్ వనజారెడ్డితో కలిసి సందర్శించి దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. ప్రభుత్వం భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంలో భాగంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూసమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ



దరఖాస్తులను రికార్డులతో సరి చూసి, క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 20వ తేదీ వరకు జిల్లాలోని అన్ని మండలాలలో (పైలెట్ మండలం అయిన భీమారం మినహా) కార్యచరణ ప్రకారం రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. నూతన చట్టంలో రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం కల్పించడం జరిగిందని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసేందుకు ముందు భూముల వివరాలు పూర్తి స్థాయిలో సర్వే చేసి, మ్యాప్ తయారు చేయడం జరుగుతుందని, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిష్కరించడం జరుగుతుందని, వారసత్వంగా వచ్చిన భూములకు విరాసత్ చేసే ముందు నిర్ణీత కాలంలో సమగ్ర విచారణ చేయడం, సంబంధిత వారసులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తుతో పాటు రిజిస్టర్డ్ దస్తావేజులు, రెవెన్యూ రికార్డులు జతపరిచినట్లయితే త్వరగా పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ. శ్రీధర్, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్రాస్ రోడ్డు వద్ద కాపు కాసి 25 క్విం. బెల్లం పట్టుకున్న నెల్లికుదురు పోలీస్..

- **అశోకా లీలాండ్ ట్రాలీ సీజ్, 5 గురి పై కేసు నమోదు.**
- **ఎస్సై రమేష్ బాబు.**

**నెల్లికుదురు వెలుతురు జూన్ 13:**



మానుకోట జిల్లా నెల్లికుదురు సమీపం రామకృష్ణ క్రాస్ రోడ్డు వద్ద మాటు వేసి నిషేధిత నల్ల బెల్లం పటిక స్థానిక ఎస్సై చిర్ర రమేష్ బాబు ఆధ్వర్యంలో పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై రమేష్ బాబు తెలిపిన వివరాల ప్రకారం.. పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో బీదర్ నుంచి నాటు సారాయికి ఉపయోగించే నల్ల బెల్లం మహబూబాబాద్ పరిసర ప్రాంతాలకు తరలిస్తున్నారని సమాచారం అందింది. ఈ మేరకు శుక్రవారం రామకృష్ణ క్రాస్ రోడ్డు వద్ద పోలీసులతో కలిసి తాము అశోక్ లీ లాండ్ దోస్త్ ట్రాలీ వాహనం పట్టుకున్నాము. అందులో 45 బస్తాల నల్ల బెల్లం 5 బస్తాల పటిక పట్టుకున్నట్లు తెలిపారు. ఇది 25 క్వింటాలు ఉంటుందన్నారు. దీని విలువ రూ.2 లక్షల 50 వేలు.స్వాధీనం చేసుకుని వాహనం సీజ్ చేశామన్నారు. బాబు నాయక్ తండాకు చెందిన భూక్య అరుణ్, మానుకోట మండలం వేమునూరు అద్రసి కుంట తండ కు చెందిన బాధావతు సుమన్, వేమునూరు శివారు రాయకుంట తండాకు చెందిన బానోతు గణపతి తో పాటు పరారైన మహబూబాబాద్ మండలం వీరాంతండా కు చెందిన బానోతు రవీందర్, మహబూబాబాద్ కు చెందిన కార్తీక్ లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు. నిషేధిత బెల్లం తో పాటు ఇతరత్రా ఏవైనా అక్రమ రవాణాకు పాల్పడితే ఉపేక్షించమని హెచ్చరించారు.

# వైద్యరంగంలో గౌరవనీయ వ్యక్తి డాక్టర్. భూంరెడ్డి

- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి..



**కరీంనగర్ వెలుతురు జూన్ 13:**

ప్రముఖ వైద్య నిపుణులు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ భూంరెడ్డి అకాల మరణం బాధాకరమని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం రోజున కరీంనగర్ బిజెపి శ్రేణులతో కలిసి గంగాడి కృష్ణారెడ్డి డాక్టర్ భూంరెడ్డి నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి, ఘన నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వైద్య రంగంలో భూంరెడ్డి పేరు తెలియని వాళ్ళు ఉండరని, . వైద్య రంగంలో గౌరవనీయ వ్యక్తి డాక్టర్ భూంరెడ్డి అని కొనియాడారు. కరీంనగర్ లో మొట్ట మొదటి ప్రైవేట్ ఆసుపత్రిని ప్రారంభించారన్నారు. స్వతహాగా సర్జన్ అయిన డాక్టర్ భూంరెడ్డి తన దగ్గరకు వచ్చే రోగులకు అన్ని రకాల వైద్య సేవలు అందించే వారిని తెలిపారు. దాతృత్వంతో నిరుపేదలకు ఉచిత వైద్య సేవలు అందించి , వారి మన్నలను పొందిన మహానుభావుడు డాక్టర్ భూంరెడ్డి అని కొనియాడారు. డాక్టర్ భూంరెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలిగించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా చెప్పారు.

# నకిలీ విత్తనాలను అరికట్టడంలో రైతుల పాత్ర కీలకం

- జిల్లా వ్యవసాయ అధికారి కల్పన

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 13**

జిల్లాలో నకిలీ /నిషేధిత విత్తనాలను అరికట్టడంలో రైతుల పాత్ర కీలకమైదని, రైతులు పత్తి విత్తనాల నాణ్యత నిర్ధారించేందుకు లైసెన్స్ కలిగిన డీలర్ల నుండి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి కల్పన ఒక ప్రకటనలో తెలిపారు. విత్తన కొనుగోలు సమయంలో డీలర్ల ప్రమాణాలు నిర్ధారించుకోవడంతో పాటు కొనుగోలు చేసిన విత్తనాల సంబంధిత రశీదులను భద్రపరుచుకోవాలని, మార్గదర్శకాలను పాటించాలని తెలిపారు. నకిలీ / నిషేధిత విత్తనాల అరికట్టడం ద్వారా పంట సామర్థ్యాన్ని పెంచుకోవచ్చని, సాగు సమయంలో ఏమైనా ఇబ్బందులు ఎదురైనా, పంట దిగుబడి సరిగా రాకపోయినా ఎవరైతే లైసెన్స్ ఉన్న డీలర్ల వద్ద కొనుగోలు చేశారో వారికి మాత్రమే నష్టపరిహారం పొందే అవకాశం ఉ ంటుందని తెలిపారు. రైతులు పత్తి, వరి ఇతర విత్తనాలను లైసెన్స్ కలిగిన డీలర్ల వద్ద మాత్రమే కొనుగోలు చేయాలని, లైసెన్స్ లేని డీలర్ల వద్ద కొనుగోలు చేసినట్లయితే వారికి ఎలాంటి నష్టపరిహారం పొందే అవకాశం ఉండదని తెలిపారు.

# రేషన్ కార్డుదారులు 3 నెలల రేషన్ సన్న బియ్యం పొందాలి

జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 13**

రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం ఒకేసారి 3 నెలల రేషన్ సన్న బియ్యం పంపిణీ చేస్తుందని, కార్డుదారులు రేషన్ బియ్యంను పొందాలని జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు ఒక ప్రకటనలో తెలిపారు. రేషన్ కార్డుదారులు జూన్, జులై, ఆగస్టు నెలలకు సంబంధించిన రేషన్ సన్న బియ్యం ప్రజా పంపిణీ వ్యవస్థలో చౌక ధరల దుకాణాల నుండి ఈ నెల 30వ తేదీ వరకు పొందవచ్చని తెలిపారు. తహసిల్దార్లు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి తమ పరిధిలో రేషన్ బియ్యం పంపిణీ ప్రక్రియను పర్యవేక్షిస్తారని, జిల్లాలో ఇప్పటివరకు 2 లక్షల 23 వేల 844 మంది రేషన్కార్డుదారులకు గాను 64.82 శాతంతో 1 లక్షా 30 వేల 493 కార్డుదారులకు బియ్యం పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో సరిపడా బియ్యం నిల్వలు ఉన్నాయని, ఈ నెల 30వ తేదీ వరకు పంపిణీ ప్రక్రియ కొనసాగుతుందని కార్డుదారులు తొందర పడకుండా తమకు కేటాయించిన రేషన్ సన్నబియ్యం తీసుకోవచ్చని తెలిపారు. రేషన్ డీలర్ కానీ, కార్డుదారులు కానీ రేషన్ సన్న బియ్యం పక్కదారి మల్లించి విక్రయించినట్లయితే తెలంగాణ ప్రజా పంపిణీ వ్యవస్థ చట్టం ప్రకారం సదరు రేషన్ డీలర్ లైసెన్స్ రద్దు చేయడమే కాకుండా క్రిమినల్ కేసు నమోదు చేయడం జరుగుతుందని, రేషన్ కార్డుదారుడు విక్రయించినట్లయితే సదరు కార్డును రద్దు పరచి క్రిమినల్ కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.

# జిల్లాలోని ప్రతి ఒక్కరు ఆధార్ కలిగి ఉండాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 13**

జిల్లాలో పిల్లల నుండి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరు ఆధార్కార్డు కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శు క్రవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో యు.ఐ.డి. అసిస్టెంట్ మేనేజర్ మహ్మద్ శౌభన్, ప్రత్యేక ఉప పాలనాధికారి డి.చంద్రకళ, ఎ.సి.పి. ప్రకాష్ లతో కలిసి జిల్లా స్థాయి ఆధార్ పర్యవేక్షణ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి ఒక్కరు ఆధార్కార్డు కలిగి ఉండేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు, ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, వసతి గృహాలలో పిల్లలను చేర్పించే సమయంలో ఆధార్కార్డు తీసుకోవాలని, 0-8 సం॥ల వయస్సు గల వారికి ఆధార్ నమోదు కొరకు జనన ధృవీకరణ పత్రం తీసుకోవాలని, ఆధార్కార్డులో మార్పుల కొరకు నివాస ధృవీకరణ పత్రంను ప్రామాణికంగా తీసుకోవాలని, ఇతర ఏదైనా ఆధారం కలిగి ఉంటే సరి చేయాలని తెలిపారు. తహశిల్దార్ల పరిధిలో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను త్వరగా




పరిష్కరించాలని తెలిపారు. జిల్లాలో 7 మంది అనాథలకు ఆధార్కార్డులు జారీ చేయడం జరిగిందని, ఆధార్ కార్డు నమోదు కొరకు జిల్లాలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించి విస్తృత ప్రచారం నిర్వహించాలని, ఇంటింటికి ప్రచారం చేపట్టాలని తెలిపారు. ఆధార్కార్డు లేనట్లయితే అర్హత ఉన్నా ప్రభుత్వం నుండి లభించే సదుపాయాలు కోల్పోతారని వివరించాలని తెలిపారు. ఆధార్కార్డు కలిగిన వారు పుట్టిన తేదీ ఒకసారి, పేరు 2 సార్లు మాత్రమే మార్చుకోవచ్చని తెలిపారు. ఆధార్కార్డు ఇంటికి రాకపోతే తపాలా కార్యాలయంలో పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ సునీల్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 13**

జిల్లాలో నిరక్షరాస్యులైన ప్రతి ఒక్కరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శు క్రవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వయోజన విద్యాధికారి ఎ.పురుషోత్తం నాయక్, జిల్లా షెడ్యూల్డ్ కులముల సహకార సంస్థ ఈ.డి. చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్ లతో కలిసి సి.సి.లు, ఎ.పి.ఎం.లు, ఆపరేటర్లతో న్యూ ఇండియా లిటరసీ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన న్యూ ఇండియా లిటరసీ కార్యక్రమం ద్వారా జిల్లాలో నిరక్షరాస్యులైన ప్రతి ఒక్కరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని అన్నారు. జిల్లాలో 15 సం?లపై బడిన 1 లక్షా 20 వేల మంది నిరక్షరాస్యులను గుర్తించడం జరిగిందని, కార్యక్రమం మొదటి విడతలో భాగంగా 30 వేల 600 మందిని అక్షరాస్యులుగా మార్చేందుకు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని కాసిపేట మండలాన్ని ఎంపిక చేసి 100 శాతం అక్షరాస్యత మండలంగా మార్చడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ఉల్లాస్ యాప్ ద్వారా ఈ నెల 20వ తేదీ లోగా నిరక్షరాస్యుల వివరాలను నమోదు చేయాలని, అక్షరాస్యులుగా మారిన వారికి ధృవీకరణ



పత్రం అందజేయడం జరుగుతుందని తెలిపారు. వయోజనులు చదువుకున్నట్లయితే పిల్లలకు విద్య అభ్యసించేందుకు ఆసక్తి పెరుగుతుందని, రైసింగ్ తెలంగాణ 2047లో భాగంగా న్యూ ఇండియా లిటరసీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, లక్ష్యాలను 100 శాతం సాధించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. విద్య బోధనలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చే వాలంటీర్లు ఉల్లాస్ యాప్లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని, ఆ దిశగా సెర్ప్, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేసి అక్షరాస్యుల సంఖ్యను పెంపొందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీదారుల సమస్యలు త్వరగా పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 13**

వివిధ రకాల సమస్యల పరిష్కారం, ధృవపత్రాల జారీ కొరకు వచ్చే అర్జీదారుల సమస్యలను త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలోని తహశిల్దార్ కార్యాలయాన్ని తహశిల్దార్ సదానందంతో కలిసి సందర్శించి రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తులకు సంబంధించి రికార్డులను సరి చూసి క్షేత్రస్థాయిలో విచారించి సమస్యను త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వివిధ రకాల సమస్యల పరిష్కారం, ధృవపత్రాల జారీ కొరకు వచ్చే దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, కార్యాలయానికి వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని, విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని తెలిపారు. భూసమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చేపట్టిన భూభారతి చట్టంలో రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం కల్పించడం జరిగిందని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసేందుకు ముందు భూముల వివరాలు పూర్తి స్థాయిలో సర్వే చేసి, మ్యాప్ తయారు చేయాలని, వారసత్వంగా వచ్చిన భూములకు విరాసత్ చేసే ముందు నిర్ణీత కాలంలో సమగ్ర విచారణ చేసి సంబంధిత వారసులకు నోటీసులు జారీ చేయాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో నిర్మితమవుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు, గుత్తేదారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్థానిక ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 13**

మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఐ.బి. చౌరస్తా, వెంకటేశ్వర టాకీస్ చౌరస్తా, లక్ష్మిటాకీస్ చౌరస్తాలను మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ శివాజీతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీలలో జిల్లా క్రీడాకారుల ప్రతిభ

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 13**

ఈ నెల 4వ తేదీ నుండి 7వ తేదీ వరకు గోవాలో జరిగిన జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలలో జిల్లా ఖేలో ఇండియా బాక్సింగ్ క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్లో జిల్లా యువజన క్రీడా సేవాల శాఖ అధికారి జి.హనుమంత్రెడ్డి, బాక్సింగ్ శిక్షకులు సిహెచ్. రాజేష్ లతో కలిసి క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గోవాలో జరిగిన జాతీయ స్థాయి బాక్సింగ్ జూనియర్ విభాగం పోటీలలో 48 నుండి 50 కిలోల విభాగంలో ఎండి. ఉబైద్ఖాన్, 50 నుండి 52 కిలోల విభాగంలో క్రితి అగర్వాల్ లు వెండి పతకాలు సాధించారని తెలిపారు. మున్ముందు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పతకాల సాధనలో విశేష కృషి బాక్సింగ్ శిక్షకుడు సిహెచ్.రాజేష్ను అభినందించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పశ్చిమ జోన్ సంకల్ప సభ ను విజయవంతం చేయండి..

బిజెపి పశ్చిమ జోన్ సంకల్ప సభ కన్వీనర్ ఏన్నం ప్రకాష్



**కరీంనగర్ వెలుతురు జూన్ 13:**

భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు 11 సంవత్సరాల మోడీ ప్రభుత్వం-సంకల్ప సాకారం పేరిట చేపట్టిన కార్యక్రమాల్లో భాగంగా కరీంనగర్ పశ్చిమ జోన్ ఆధ్వర్యంలో 14వ తేదీ శనివారం రోజున సాయంత్రం ఐదు గంటలకు నిర్వహించుచున్న సంకల్ప సభను విజయవంతం చేయాలని సంకల్ప సభ కన్వీనర్ ఎన్నం ప్రకాష్ పిలుపునిచ్చారు. మోడీ 11 సంవత్సరాల సుపరిపాలన, సేవ, సంక్షేమ కార్యక్రమాలతో , అమృత కాలంగా కొనసాగిందని ఈ సందర్భంగా తెలిపారు. సంకల్ప సభ ఏర్పాట్ల కోసం శుక్రవారం రోజున సన్నాక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఇట్టి ప్రధాని మోదీ 11 ఏళ్ల కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లే విధంగా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని చెప్పారు. అందులో భాగంగా చేపట్టిన సంకల్ప సభ శనివారం రోజున కరీంనగర్ లోని వివేకానంద చౌక్ లో ( శివ టాకీస్ దగ్గర) నిర్వహించడం జరుగుతుంది. ఇట్టి సంకల్ప సభకు పశ్చిమ జోన్ పరిధిలోని బిజెపి రాష్ట్ర, జిల్లా, జోన్ నాయకులు, కార్యకర్తలు, పోలింగ్ బూత్ బాధ్యులు , శక్తి కేంద్ర ప్రముక్ లు , మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ మోర్చా ల బాధ్యులు ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కో కన్వీనర్ లు రాపర్తి ప్రసాద్, కొండపల్లి సతీష్, శానగొండ శ్రీనివాస్ (వాసు) రెడ్డెడ్డి శ్రీనివాస్ ( బాలు) తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నాం

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ వెలుతురు జూన్ 13:**

శుక్రవారం రోజున కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే గారి నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారిని కలిసి పలు ఆహ్వానాలు, వినతులు అందజేయగా సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. నియోజకవర్గ ప్రజలు ఏ సమస్యలు ఉన్నా



తనను కలవవచ్చని, ప్రజాసమస్యల పరిష్కారానికై 24 గంటలు తన ఇంటి తలుపులు తెరిచే ఉంటాయని అన్నారు.

## తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల లోని ప్రవేశాలను నిరుపేద మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

- బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ వెలుతురు జూన్ 13:**

శుక్రవారం రోజున కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే గారి నివాస కార్యాలయం వద్ద తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల జగద్గిరిగుట్ట( శామీర్ పేట) కాలేజి 2025-26 సంవత్సరానికి గాను ప్రవేశాలకు సంబంధించిన కరపత్రం, గోడ పత్రికను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా విద్య దేశాభివృద్ధికి తోడ్పాటు నందిస్తుందని, మహిళా విద్యతో ఆ కుటుంబమే కాదు, ఆ ప్రాంతం, రాష్ట్రం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన బడుగు, బలహీన వర్గాలకు చెందిన మహిళలు సాంఘిక సంక్షేమ హాస్టలలోని ప్రవేశాలను సద్వినియోగం చేసుకొని బంగారు భవిష్యత్తును రూపొందించుకోవాలన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇష్రత్ మాట్లాడుతూ మా కళాశాలలో బిఎస్సీ- (బిజెడీస్, ఎంజెడీస్, ఎం.ఎస్.డి.ఎస్, ఎం.ఎస్.సీ.ఎస్, ఏఐఎంఎల్), బి.కాం (కంప్యూటర్స్, బిఏ) కోర్సులలో సీట్లు కలవని, ఇంటర్మీడియట్ పూర్తి చేసిన మహిళా అభ్యర్థులు ఈ కోర్సులకు అర్హులు. ఈనెల



23/06/2025 లోపు అభ్యర్థులు పదవ తరగతి మార్కుల మెమో, ఇంటర్ మార్కులు మెమో, క్యాస్ట్ సర్టిఫికెట్, ఇన్కమ్ సర్టిఫికెట్ ( వార్షిక ఆదాయం పట్టణ ప్రాంతాల వారు - రెండు లక్షల రూపాయలు, గ్రామీణ ప్రాంతాల వారు లక్షా యాభై వేల రూపాయలకు మించకుండా), ఆధార్ కార్డు, ఇంటర్ టీసీ, ఎనిమిది పాస్ పోర్ట్ సైజు ఫోటోలతో కళాశాలకు వచ్చి దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. ఈ కళాశాల శామీర్ పేటలోని సిద్దిపేట్ హైవే ఎలక్ట్రిక్ సబ్ స్టేషన్ ఎదురుగా కలదు. కావున విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరని, మరింత సమాచారం కోసం 9640373202, 8309042565, 9666762726, 6301211683 నంబర్లను సంప్రదించగలరని తెలియజేశారు.దఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ చేతన, అడ్మిషన్స్ కోఆర్డినేటర్ డాక్టర్ స్రవంతి కలిశారు.

## సంజీవిని ఆంజనేయస్వామి కృపా కటాక్షాలతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో జీవించాలి

- బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కొంపల్లి వెలుతురు జూన్ 13:**

శుక్రవారం రోజున కొంపల్లి మున్సిపాలిటీ పరిధి జయభేరి పార్క్ కాలనీలోని శ్రీ సీతారామ సంజీవని అంజనేయస్వామి దేవాలయంలో శ్రీ ఆంజనేయ స్వామి వారిని ప్రతిష్టించి నేటితో మండలం (41 రోజులు) పూర్తవుతున్న సందర్భంగా నిర్వహించిన అభిషేక, హోమ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అంజనీపుత్ర హనుమాన్ కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంజనీ సుతుడు అయినా ఆంజనేయుడు లక్ష్మణుడిని కాపాడేందుకు సంజీవని తీసుకొచ్చాడని, అంతటి పరాక్రమవంతుడైన ఆంజనేయుడు తిరిగి జయభేరి నందు సంజీవని ఆంజనేయుడిగా ప్రతిష్టించబడ్డాడని, స్వామివారి దయతో ప్రజలంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు వాసుదేవా రెడ్డి, జీవన్ రెడ్డి, వినోద్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, నరసింహారెడ్డి, రవీందర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, బాగా రెడ్డి, మన్మోహన్ పాండే, సుభాష్, సీతారామరాజు, పిఎస్ఎన్ రాజు, శేఖర్ రెడ్డి, గిరి, శ్రీధర్ రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## తూప్రాన్ ఆర్ట్ అండ్ స్మార్ట్ ప్లే స్కూల్ లో మొదటి రోజు చిన్నారుల సందడే సందడి

**తూప్రాన్, వెలుతురు జూన్, 13:**

బుడిబుడి నడకల ముద్దులొలికే చిన్నారులు శుక్రవారం ఉదయం తూప్రాన్ లోని ఆర్ట్ అండ్ స్మార్ట్ ప్లే స్కూల్ లో సందడి చేశారు. ముచ్చట కొలిపే మాటలు, అలరించే ఆటలు రైమ్స్ తో పాటలు పాడుతూ పాడిస్తూ విద్యార్థులను క్లాస్ టీచర్ రామలక్ష్మి ఒక్కొక్కరిని అలరించారు. స్నాక్స్ టైం కాగానే పండ్లు, బిస్కెట్లు, పలహారంగా ఇచ్చి చిన్నారులను సేద దీర్చారు. తూప్రాన్ ఆర్ట్ అండ్ స్మార్ట్ ప్లే స్కూల్ యాజమాని సైనతు హుసేన్ సారథ్యంలో చిన్నారి విద్యార్థుల పై వ్యక్తి గత శ్రద్ధ తో ప్రతి ఒక్కరికీ ల్యాబ్ సామాగ్రి, ప్లే సామాగ్రి అన్ని కార్పొరేట్ స్కూల్ స్థాయిలో ఏర్పాటు చేశారు. అంతటితో ఆగకుండా అన్ని విధాలుగా మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థుల బాగోగులు చూస్తూ 2025 - 26 నూతన విద్యా సంవత్సరానికి గాను పకడ్బందీ ప్రణాళికతో కార్యాచరణ రూపొందించి విద్యార్థులను కార్యోన్ముఖులను చేయడం పరమావధిగా ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి లక్ష్య సాధన కోసం విశేష కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం ఏరువాక పౌర్ణమి రోజున బాసర సరస్వతి క్షేత్రంలో అక్షర అభ్యాసం గావించిన చిరంజీవి సి.ఆర్. హనీష్ వర్ధన్ గౌడ్ శుక్రవారం ఉదయం తూప్రాన్ లోని ఆర్ట్ అండ్ స్మార్ట్ ప్లే స్కూల్ లో గ్రాండ్ ఎంట్రీ ఇచ్చాడు. అన్ని హంగులతో సర్వాంగ సుందరంగా చిన్నారుల కోసం దేవాలయం లాగా కోవెలగా ఆర్ట్ అండ్ స్మార్ట్ ప్లే స్కూల్ అనే విద్యాలయాన్ని తీర్చి దిద్దిన ఆ స్కూల్




మేనేజింగ్ డైరెక్టర్ సైనతు హుసేన్ టీచర్లకు ముందస్తు ట్రైనింగ్ ఇచ్చి విజయవంతంగా నూతన సంవత్సరం ప్రారంభం లో ఘనంగా స్వాగతం పలికి విద్యార్థులను ఆహ్వానించారు. దీనితో చిన్నారి విద్యార్థులు అహో.. హోహో.. అంటూ కేరింతల మధ్య అత్యంత ప్రాధాన్యతతో తరగతులు నిర్వహించిన ఘనత యాజమాని సైనతు హుసేన్ కే దక్కుతుంది. మరెందుకు ఆలస్యం మీ చిన్నారులను సైతం తూప్రాన్ లోని ఆర్ట్ అండ్ స్మార్ట్ ప్లే స్కూల్ లో చేర్పించండి. మంచి తరుణం మించిన దొరకదు. అప్పుడే అడ్మిషన్లు ప్రారంభై కొత్త విద్యార్థుల రాక కోసం 12x7 సర్వం సిద్ధంగా ఉంచినట్లు పేర్కొన్నారు.

## గుజరాత్ ఎయిరిండియా ప్రమాద ఘటనపై దిగ్భ్రాంతిని వ్యక్తంచేసిన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్

**కుత్బుల్లాపూర్ వెలుతురు జూన్ 13:**

గుజరాత్ లో నిన్న జరిగిన ఘోర విమాన ప్రమాదం తనను ఎంతగానో దిగ్భ్రాంతికి గురిచేసిందని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు తమ సంతాపాన్ని ప్రకటిస్తూ ఒక ప్రకటనలో తెలియజేశారు. అహ్మదాబాద్ నుంచి లండన్ వెళ్తున్న విమానం టేకాఫ్ అయిన కొద్ది సమయానికే అకస్మాత్తుగా జనావాసాలపై కూలిన ఘటనలో విమాన ప్రయాణికులతో పాటు స్థానికులు, మెడికోలు మరణించడం అత్యంత బాధకరం. ప్రమాదంలో మృతిచెందిన వారి ఆత్మకు శాంతి కూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. అదేవిధంగా మృతుల కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని అందించాలి. ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను.

## బోయింగ్ విమానాల్లో భద్రతా తనిఖీలు

- పరిశీలించి సమగ్రనివేదిక ఇవ్వండి
- ఎయిర్ ఇండియాకు డిజిసిఎ ఆదేశాలు

**అహ్మదాబాద్,జూన్13( వెలుతురు):**

ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం నేపథ్యంలో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ కీలక ఆదేశాలు జారీ చేసింది. అన్ని బోయింగ్ 787 విమానాల్లో భద్రతా తనిఖీలు చేపట్టాలని ఎయిరిండియాను ఆదేశించింది. ఈ మేరకు తనిఖీలు చేసి నివేదిక ఇవ్వాలని పేర్కొంది.అహ్మదాబాద్-గాట్విక్ ఎయిరిండియా విమానం ప్రమాదానికి గురైన దృష్ట్యా.. బోయింగ్ విమానాల్లో మెరుగైన భద్రతా తనిఖీలు చేయాలి. సంబంధిత ప్రాంతీయ డీజీసీఏ కార్యాలయాల సహకారంతో తక్షణమే వీటిని చేపట్టాలని ఎయిరిండియాను డీజీసీఏ ఆదేశించింది. విమానాలు బయలుదేరే ముందు ఇంధనం పర్యవేక్షణ, క్యాబిన్ ఎయిర్ కంప్రెసర్, ఎలక్ట్రానిక్ ఇంజిన్ నియంత్రణ వ్యవస్థ, హైడ్రాలిక్ వ్యవస్థ, టేకాఫ్ ప్రమాణాల పున:పరిశీలన వంటి తనిఖీలు తప్పనిసరిగా చేపట్టాలని స్పష్టం చేసింది. వీటితోపాటు- ÷-లఫైట్ కంట్రోల్ ఇన్స్పెక్షన్ను ప్రవేశపెడుతున్నామని, ఇంజిన్ సామర్థ్యాలకు సంబంధించిన తనిఖీలను రెండు వారాల్లో పూర్తిచేయాలని ఎయిరిండియాకు సూచించింది. బోయింగ్ డ్రీమ్లైనర్ విమానాల్లో గత పదిహేను రోజుల్లో తరచుగా సంభవించిన సమస్యలను వీలైనంత త్వరగా సమీక్షించుకోవాలని సూచించింది. సమీక్ష తర్వాత నిర్వహణ చర్యలను ముగించాలని తాజా ఆదేశాల్లో పేర్కొంది. సంబంధిత తనిఖీల నివేదికను డీజీసీఏకు అందజేయాలని సూచించింది. గురువారం మధ్యాహ్నం అహ్మదాబాద్లో జరిగిన విమాన ప్రమాదం యావత్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. బోయింగ్ కంపెనీకి చెందిన 787 డ్రీమ్లైనర్ విమానం క్రాష్ అయ్యింది. ఈ ప్రమాదంలో 241 మంది మృతిచెందగా ఒకే ఒక్క ప్రయాణికుడు ప్రాణాలతో బయటపడ్డాడు. విమాన ప్రమాదం వందలాది కుటుంబాల్లో పెను విషాదాన్ని నింపింది. ఈ నేపథ్యంలో భారత పౌర విమానయాన డైరెక్టరేట్ జనరల్ కీలక నిర్ణయం తీసుకుంది. ఎయిర్ ఇండియా సంస్థకు చెందిన బోయింగ్ విమానాలను తనిఖీ చేసి రిపోర్ట్ అందజేయాలని ఆదేశించింది. గత 15 రోజుల్లో బోయింగ్ డ్రీమ్లైనర్ విమానాలలో వచ్చిన పునరావృత సాంకేతిక లోపాలు (స్నాగ్లు) సమీక్షించాలని, వాటికి సంబంధించిన అన్ని నిర్వహణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కూడా ఆదేశాలు జారీ చేసింది.

## కెటిఆర్కు ఎసిబి నోటీసులు

- కక్షసాధింపు చర్యగా అని కవిత విమర్శలు

**హైదరాబాద్,జూన్13( వెలుతురు):**


ఫార్ములా-ఈ కేసులో మాజీ మంత్రి కేటీఆర్కు ఏసీబీ అధికారులు మరోసారి నోటీసులు జారీ చేయడాన్ని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత ఖండించారు. రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే మా వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్కు నోటీసులు ఇచ్చారు. కాంగ్రెస్ సర్కార్ మళ్లీ నోటీసులు జారీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. మీరు ఎన్ని కుట్రలు పన్నినా మీ వైఫల్యాలను ప్రజా క్షేత్రంలో ఎండగడతాం అని పేర్కొన్నారు. ఫార్ములా ఈ కేసులో ఈనెల 16న విచారణకు రావాలని అవినీతి నిరోధక శా(ఏసీబీ) మరోసారి కేటీ-ఆర్కు నోటీ-సులు జారీ చేసింది. మే 26నే ఈ కేసులో విచారణకు హాజరు కావాలని గతంలో ఏసీబీ నోటీ-సులు ఇచ్చింది. విదేశీ పర్యటన షెడ్యూల్ ఉందని.. తిరిగి వచ్చాక హాజరవుతానని కేటీ-ఆర్ సమాధానం ఇచ్చారు. దీంతో తాజాగా ఇప్పుడు విచారణకు హాజరు కావాలని కేటీ-ఆర్కు ఏసీబీ మరోసారి నోటీసులు ఇచ్చింది.

## ఆత్మీయ సమ్మేళనం అందరూ హాజరు కావాలి..

- 37 ఏళ్ల తర్వాత పూర్వ స్మృతులు గుర్తు..
- మిత్ర బృందం ట్రస్ట్ ఏర్పాటు...5 సంవత్సరాలు పూర్తి..
- జులై 7న మిత్ర బృందం ఆత్మీయ సమ్మేళనం..
- తెలంగాణ న్యూస్ ఎడిటర్ ప్రసాద్...

**శంకరపట్నం వెలుతురు జూన్, 13:**

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం, మిత్ర బృందం 5 పూర్తి పూర్తి చేసుకున్న సందర్భంగా పూర్వ విద్యార్థులందరం ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ న్యూస్ దినపత్రిక ఎడిటర్ డిఎస్ ప్రసాద్ కోరారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడారు. 37 సంవత్సరాల క్రితం నాటి ఉమ్మడి ఆదిలాబాద్ నేడు ప్రత్యేక రాష్ట్రంలో ఏర్పడిన మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పట్టణంలో గల జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థి దశ నుండి పదవ తరగతి వరకు 1987/1988 సంవత్సరం వరకు కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులందరం కావాలనే లక్ష్యంతో తోటి మిత్రులైన, మెట్టు రవీందర్, జక్కుల భూమయ్య,బట్టు సుధాకర్ నాగుల రాజేందర్ జోగు వెంకన్న రామిడి కుమారులు తో పాటు మరికొంతమంది మిత్రులు ముందుకు వచ్చి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించేందుకు కృషిచేసి, గత ఐదు సంవత్సరాల క్రితం మిత్ర బృందం ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, ప్రతి సంవత్సరము మిత్రబృందం వార్షికోత్సవాన్ని వివిధ జిల్లాలలో పట్టణాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు జరుపుకోవడం జరుగుతుందని, నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అదిలాబాద్ జిల్లా , నేటి తెలంగాణ రాష్ట్రంలోని మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో, 87/88 పూర్వ విద్యార్థుల అదరం సుమారు నాడు 100 మందికి పైన రామకృష్ణాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యను అభ్యసించడం జరిగిందని, ప్రసాద్ గుర్తు చేశారు. కొంతమంది పూర్వ విద్యార్థులం మాత్రమే మిత్ర బృందం కొనసాగిస్తున్నామని, ఆందోళన



చెందారు. పూర్వము విద్యను అభ్యసించిన పూర్తిస్థాయి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంకు పూర్తిగా సమ్మేళనంలో పాల్గొనేందుకు కృషి చేయాలని మిత్ర బృందం సభ్యులను , ప్రతి ఒక్కరూ తమ గ్రూపులలో పూర్వ విద్యార్థులను ఆహ్వానించాలని, ప్రసాద్ కోరారు. పూర్వ విద్యార్థుల మిత్రబృందం గ్రూపులో ఉన్న ప్రతి సభ్యులు కృషిచేసి జులై 7న మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పట్టణంలో ఐదు సంవత్సరాల వార్షికోత్సవం, పూర్వం విద్యను అభ్యసించిన మన ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం, మిత్ర బృందం ఆత్మీయ కలయిక, ఏర్పాటు చేయడం కోసం మిత్రబృందం సభ్యులు కోరుచున్నారని, దీనికి చాలామంది మిత్రులు ముందుకు వస్తున్నట్లు పేర్కొన్నారు. పూర్వము విద్యను అభ్యసించిన ప్రతి ఒక్కరు హాజరయ్యేందుకు తమతో కలయిక ఉన్న పూర్వ విద్యార్థులను జూలై 7న నిర్వహించే పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంకు హాజరయ్యేందుకు తమ వంతు కృషిచేసి, పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవతం చేయాలన్నారు. గత 5 సంవత్సరాల క్రితం ఏర్పడిన మిత్ర బృందం 5 సంవత్సరాల వార్షికోత్సవం నిర్వహించడం జరుగుతుందని, ఈ వార్షికోత్సవానికి పూర్వ విద్యార్థులు పూర్తిగా హాజరై మిత్రబదం కోరిక మేరకు మిత్రబృందం ట్రస్ట్ ను, ఏర్పాటు చేయడానికి తమ వంతు కృషి చేయాలని, సూచనలు, సందేహాలు ఉన్న మన గ్రూపులో వారి అభిప్రాయాలను తెలియపరచాలని, మిత్ర బృందం కలయికకు కృషి చేస్తున్న ప్రతి ఒక్క పూర్వ మిత్ర బృంద సభ్యులకు , ప్రస్తుతం మిత్రబృందం సభ్యులకు కుటుంబాల్లో ఎలాంటి శుభకార్యాలు, ఇబ్బందులు ఏర్పడిన, ఆ కుటుంబాలకు అండగా నిలుస్తూ సహకరించడం జరుగుతుందని, కొంతమంది మిత్రులు మిత్రబృందం అపూర్వ కలయికలో మిత్ర బృందం తరఫున కమిటీని ఏర్పాటు చేసి కమిటీ ఆధ్వర్యంలో బ్యాంకు ఖాతాను తెరిచి ప్రతినెల 50/100 రూపాయలు జమ చేస్తామని సూచన చేస్తున్నారని, కావున జూలై 7న రామకృష్ణాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించే పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనానికి ప్రతి ఒక్కరూ హాజరై తమ సహాయ సహకారాలను అందించి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ప్రసాద్ కోరారు.

# కేపీహెచ్ బీలో గజం 3 లక్షలా...



**హైదరాబాద్, జూన్13( వెలుతురు):**
హైదరాబాద్ కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు కాలనీలోని ప్రభుత్వ ఖాళీ స్థలాలను అధికారులు వేలం వేశారు. ఈ వేలంలో స్థలాలు రికార్డు స్థాయి ధర పలికాయి. వేలంలో గజం ధర భారీగా పలకడం ఇటీవలి కాలంలో ఇదే తొలిసారి అని హౌజింగ్ బోర్డు అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా కేపీహెచ్‌బీ–హైటెక్ సిటీ ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న ఖాళీ స్థలాలకు భారీ డిమాండ్ ఏర్పడింది.కాలనీ ఫేజ్–7లో ఖాళీగా ఉన్న 18ప్లాట్లకు స్థానిక కమ్యూనిటీ హాల్ లో బుధవారం అధికారులు బహిరంగ వేలం నిర్వహించారు. ఇందులో జేఎన్టీయూ నుంచి హైటెక్ సిటీకి వెళ్లే రోడ్డులో హైటెక్ ఆర్వోబీ సమీపంలోని 151.92 గజాల 10వ నంబర్ ప్లాట్ గజం రూ.2.98లక్షలకు అమ్ముడుపోయింది. మొత్తం 18 ప్లాట్లలో 13ప్లాట్లు గజం రూ.2లక్షలకుపైగా పలకగా.. ఐదు ప్లాట్లు గజం రూ.2లక్షలలోపు ధర పలికాయి.18వ నంబర్ ప్లాట్ అత్యల్పంగా రూ.1.14లక్షలకు అమ్ముడుపోగా.. 10 నెంబర్ ప్లాట్ అత్యధికంగా రూ. 2.98లక్షలు పలికింది. మొత్తం ప్లాట్లలో 17ప్లాట్లు కాలనీ ఏడో ఫేజ్ లోనివి కాగా.. ఒక్క ప్లాట్ మాత్రం కైత్లాపూర్ లో ఉంది. అయితే, మొత్తం ప్లాట్ల విస్తీర్ణం 6,236.33 గజాలు కాగా.. వాటి వేలం ద్వారా ప్రభుత్వానికి మొత్తం రూ. 141,36,89,100 ఆదాయం సమకూరింది.ప్లాట్ల వేలంలో మొత్తం 84 మంది పాల్గొన్నారు. ప్రభుత్వం నిర్వహించిన ప్లాట్ల వేలానికి ఈ స్థాయిలో డిమాండ్ రావటం ఇటీవల కాలంలో ఇదే మొదటిసారి అని అధికారులు వెల్లడించారు. ఇది హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ రంగానికి డిమాండ్ పెరుగుతున్నట్లు సూచిస్తుందని చెప్పారు. మరోవైపు కేపీహెచ్‌బీ ప్రాంతంలో స్థిరాస్తి విలువ ఎంతగా పెరిగాయో బుధవారం జరిగిన ప్రభుత్వం వేలంలో స్పష్టమైందని వ్యాపారులు పేర్కొంటున్నారు.

# డెంగ్యూ టెన్షన్...




**మెదక్, జూన్13( వెలుతురు):**
వర్షాకాలం వచ్చింది అంటే చాలు దోమల బెడద స్టార్ట్ అవుతుంది. అలాగే డెంగ్యూ, మలేరియా లాంటి ప్రాణాంతక వ్యాధులు కూడా మొదలవుతాయి. డాక్టర్స్, నిపుణులు కూడా డెంగ్యూ పట్ల అస్సలు నిర్లక్షయం చేయకూడదని హెచ్చరిస్తున్నారు. ముందు నుండే జాగ్రత్తలు తీసుకూలికోవడం మంచిది అంటున్నారు. నిజానికి డెంగ్యూ వల్ల ప్రాణాలు కోల్పోతున్నవారి సంఖ్య కూడా అధికంగానే ఉంటుంది. అందికే.. ఇప్పుడు వర్షాకాలం మొదలయ్యింది కాబట్టి డెంగ్యూ, మలేరియా లాంటి వ్యాధుల పట్ల జాగ్రత్తలు వహించాలని చెప్తున్నారు. దోమల ద్వారా సంక్రమించే ఒక అంటువ్యాధి. ఆడ ఈడిస్ ఈజిప్టి , ఈడిస్ ఆల్బోపిక్టస్ అనే దోమలు కుట్టడం వల్ల ఈ వ్యాధి వ్యాప్తి చెందుతుంది. ఈ దోమలు కొన్నిసాలు జికా వైరస్ , చికెన్‌పాక్స్‌ను వైరస్ ను కూడా వ్యాప్తి చెందిస్తాయి. ఇది ప్రాణాంతకం కూడా కావచ్చు. కాబట్టి, మనం నివసించే ప్రదేశాలు ఎప్పుడు దోమలు వ్యాప్తి చెందకుండా శుభ్రంగా ఉండేలా చూసుకోవాలి. డెంగ్యూ వ్యాధి లక్షణాల్లో ప్రధానమైనది జ్వరం, తీవ్రమైన తలనొప్పి ఉంటుంది. చర్మంపై దద్దుర్లు, కీళ్లనొప్పులు, కండరాల నొప్పులు ఎక్కువగా ఉంటాయి. ఎలాంటి లక్షణాలు కనిపిస్తే మాత్రం అస్సలు నిర్లక్ష్యం చేయకూడదని చెప్తున్నారు డాక్టర్స్.డెంగ్యూ వ్యాధి నివారణకు వ్యాక్సిన్ లేదు. కేవలం జ్వరం యొక్క లక్షణాలను బట్టి మాత్రమే ప్రస్తుతం చికిత్స అందిస్తున్నారు. అందుకే ఇది ప్రాణాంతకంగా మారింది. కాబట్టి, డెంగ్యూ వ్యాధికి చికిత్స కంటే నివారణ చాలా ప్రధానం. కాబట్టి, వర్షాకాలం వచ్చింది అంటే డెంగ్యూ లాంటి సమస్యలు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం మంచిది. ముందుగా మన ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి. ఇంట్లోకి దోమలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. బకెట్లు , డ్రమ్ములలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. లేదండి అవి దోమల వ్యాప్తికి కారణం అవ్వొచ్చు. రాత్రి పడుకునేటప్పుడు దోమతెరలు వాడటం మంచిది. సాయంత్రం అవగానే కిటికీలు, తలుపులు మూసివేయండం మంచిది. ముఖ్యంగా పిల్లల పట్ల జాగ్రత్త మంచిది. ఇలాంటి చిన్న చిన్న నివారణ చర్యలు చేపట్టడం వల్ల డెంగ్యూ వ్యాధి వ్యాప్తి చెందకుండా చూసుకోవచ్చు.

# జగన్ వర్సెస్ లోకేశ్

## సోషల్ మీడియా వార్

**విజయవాడ, జూన్13( వెలుతురు):**
సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావును పోలీసులు అరెస్టు చేయడం పట్ల ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఓ ట్వీట్ చేశారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్, ఎమ్మెల్యే బాలకృష్ణకు సంబంధించిన వీడియోలను ఆయన పోస్ట్ చేశారు. గతంలో చంద్రబాబు, బాలకృష్ణ చేసిన కామెంట్లు ఇందులో ఉన్నాయి. అలాగే, నారా లోకేశ్ పలువురు అమ్మాయిలతో దిగిన ఫొటోలను కూడా వీడియో రూపంలో జగన్ పోస్ట్ చేశారు.వైసీపీ ప్రభుత్వ హయాంలో పారదదర్శకంగా పాలన కొనసాగిందని, ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా మోసపూరితంగా వ్యవహరిస్తోందని అన్నారు. ఏపీలో రెడ్ బుక్ పాలన నడుస్తోందని చెప్పారు. సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావుని అన్యాయంగా కేసులో ఇరికించి, అరెస్టు చేశారని తెలిపారు. కూటమి పాలనలో 188 లైంగిక దాడులు జరిగాయని అన్నారు.జగన్ ట్వీట్‌పై నారా లోకేశ్ దీటుగా స్పందించారు. జగన్ సహా వైసీపీ నేతలు చేసిన కామెంట్లకు సంబంధించిన వీడియోలను ఆయన పోస్ట్ చేశారు. మహిళలంటే ఎందుకింత ద్వేషమని ప్రశ్నించారు. తనకు కాలేజీ లైఫ్ ఉందని, జగన్‌కు జైలు జీవితం ఉందని తెలిపారు. తనకు క్లాస్‌మేట్స్ ఉన్నారని, జగన్‌కు జైల్‌మేట్స్ ఉన్నారని అన్నారు.మహిళలను గౌరవించడాన్ని తాను చిన్నప్పటినుంచు నేర్చుకున్నానని, జగన్ మాత్రం కన్న తల్లితో పాటు సొంత చెల్లిని ఇంటి నుంచి గెంటేశారని, న్యాయస్థానానికి లాగారని అన్నారు. వారిపై మీడియాతో పాటు సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేయిస్తున్నారని ఆరోపించారు. ఏపీలో జగన్ ఐదేళ్ల పాలన ఒక చీకటి అధ్యాయమని విమర్శించారు.

# కొండను తవ్వి ఎలుకను పట్టిన కేబినెట్ విస్తరణ




**హైదరాబాద్, జూన్13( వెలుతురు):**
తెలంగాణలో ఏడాదిన్నర తర్వాత మంత్రివర్గ విస్తరణ జరిగింది. కొత్తగా ముగ్గురు మంత్రులను సీఎం రేవంత్‌రెడ్డి తన కేబినెట్‌లోకి తీసుకున్నారు. అయితే వారికి శాఖల కేటాయింపునకు మూడు రోజుల సమయం పట్టింది. ఇందుకోసం అధిష్టానం.. క్షీరసాగర మథనం చేసినంత బిల్డప్ ఇచ్చింది. కానీ చివరకు కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా శాఖలు కేటాయించింది.తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి.. కాంగ్రెస్ అధిష్టానం ఆదేశాలతో జూన్ 8న మంత్రివర్గ విస్తరణ చేశారు. ఏడాదిన్నర పాలనలో మంత్రివర్గ విస్తరణ అనేకమార్లు వాయిదా పడింది. చివరకు అధిష్టాన్ గ్రీన్ సిగ్నల్‌తో ఆరు ఖాళీల్లో మూడు భర్తీ చేశారు. ఇద్దరు ఎస్సీలు, ఒక బీసీకి పదవి ఇచ్చారు. అయితే వారికి శాఖల కేటాయింపునకు సీఎం రేవంత్ మళ్లీ ఢిల్లీ వెళ్లాల్సి వచ్చింది. అధిష్టానం కూడా ముగ్గురికి పదవులు ఇచ్చేందుకు మూడు రోజులు మేధో మథనం చేసింది. చివరకు కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు ఎలాంటి మార్పులు లేకుండా ముగ్గురికి శాఖలు కేటాయించింది. దీంతో ముగ్గురు కొత్త మంత్రులకు శాఖలను కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులను జారీ చేసింది. ఈ కేటాయంపు ప్రక్రియలో కాంగ్రెస్ అధిష్టానం సీనియారిటీ, అనుభవం, పార్టీ లోయల్టీని దష్టిలో ఉంచుకొని నిర్ణయాలు తీసుకుంది.

కొత్త మంత్రులకు కేటాయించిన శాఖలు ఇవీ..

ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం, కొత్త మంత్రులకు కేటాయించిన శాఖల వివరాలు ఇలా ఉన్నాయి.

గడ్డం వివేక్: కార్మిక, మైనింగ్ శాఖలు

వాకిటి శ్రీహరి: పశుసంవర్ధక, క్రీడలు, యువజన శాఖలు

అడ్లూరి లక్ష్మణ్: ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ

శాఖల కేటాయింపుపై పార్టీలో హాట్ టాపిక్

కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు అంశం కాంగ్రెస్ పార్టీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారిన సంగతి తెలిసిందే. ఈ ప్రక్రియలో ఎవరికి ఏ శాఖ దక్కుతుందనే చర్చలు రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తిని రేకెత్తించాయి. పార్టీ అధిష్టానం ఈ కేటాయంపులపై లోతైన చర్చలు జరిపి, సమతుల్యతను కాపాడేలా నిర్ణయాలు తీసుకుంది.శాఖల కేటాయింపు విషయంలో సమగ్ర చర్చల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం ఢిల్లీకి వెళ్లారు. మంగళవారం ఏఐసీసీ ప్రధాన కార్యాలయం ఇందిరా భవన్‌లో ఆయన పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, పార్టీ సంస్థాగత వ్యవహారాల కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో సమావేశమయ్యారు. సుమారు గంటన్నర పాటు జరిగిన ఈ సమావేశంలో శాఖల కేటాయింపుపై విస్తతంగా చర్చించి, అంతిమ నిర్ణయానికి వచ్చారు.కాంగ్రెస్ అధిష్టానం ఈ శాఖల కేటాయింపు విషయంలో సీనియారిటీ, అనుభవం, ప్రాంతీయ సమతుల్యతను దృష్టిలో ఉంచుకొని నిర్ణయాలు తీసుకుంది. ఈ కేటాయంపులు పార్టీలో ఐక్యతను, రాష్ట్రంలో పరిపాలనా సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేస్తాయని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. తెలంగాణ కేబినెట్ విస్తరణ తర్వాత ప్రస్తుతం ఉన మంత్రుల శాఖలు కూడా మారుతాయని అంతా భావించరు. ఈమేరకు అధిష్టానం కూడా.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని ఢిల్లీకి పిలిపించింది. దీంతో చాలా మంది శాఖలు మారుతాయన్న సంకేతాలు వెలువడ్డాయి. కానీ అధిష్టానం మాత్రం పెద్ద హైప్ తీసుకొచ్చి.. తుస్సుమనిపించింది. ప్రస్తుత మంత్రుల శాఖలు మార్చకుండా.. కొత్తవారికి శాఖలు కేటాయించింది.కొత్త మంత్రులకు శాఖల కేటాయింపుతో తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో కొత్త అధ్యాయం ప్రారంభమైంది. ఈ నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనలో సమర్థవంతమైనితీరుకు దోహదపడుతుందని భావిస్తున్నారు.

# నిధులు లేక నీరసంగా పంచాయితీలు

**మహబూబ్ నగర్, జూన్13( వెలుతురు):**
గ్రామ పంచాయతీల్లో పరిశుభ్రతే లక్ష్యంగా చెత్త సేకరణ నిమిత్తం గత ప్రభుత్వ హయాంలో ట్రాక్టర్లను కొనుగోలు చేశారు. గ్రామాల్లో జనాభాకు అనుగుణంగా ట్రాక్టర్లతో పాటు ట్రక్కు, ట్యాంకర్ లను తీసుకున్నారు. వాటితో చెత్త సేకరణతో పాటు మొక్కలకు నీటిని సరఫరా చేశారు. పాలకవర్గాలు ఉన్న సమయంలో ట్రాక్టర్ కిస్తీలతో పాటు నిర్వహణ సక్రమం గా ఉండేది.ప్రత్యేక పాలన వచ్చిన తర్వాత పంచాయతీలకు నిధులు రాకపోవడంతో వాటి నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. ట్రా క్టర్లు మరమ్మతు చేయించలేక అధికారులు చేతులెత్తేస్తున్నారు. పెద్ద పంచాయతీల్లో కొన్ని నెలలుగా చెత్త సేకరణ నత్తనడకన సాగుతుండగా, చిన్న పంచాయతీల్లో పూర్తిగా నిలిచిపోయింది.కిస్తీలు చెల్లించలేక, మరమ్మతులు చేయించలేని పరిస్థితి ఉండడంతో పల్లెల్లో అపరిశుభ్రత తాండవిస్తోంది. దీంతో పంచాయతీ కార్యదర్శులు ట్రాక్టర్ల తాళాలను అధికారులకు అప్పగించి చేతులు దులుపుకుంటున్నారు.జిల్లాలో 469 పంచాయతీలుండగా అన్ని చోట్ల చెత్త సేకరణ కోసం ట్రాక్టర్లను కొ నుగోలు చేశారు. వాటికి సంబంధించిన కిస్తీ లు ప్రతినెల రూ.6 వేల నుంచి రూ.12 వేల వరకు చెల్లించాల్సి ఉండగా పంచాయతీల్లో నిధులు లేక ఏడాదిన్నర కాలంగా పెండింగ్లో ఉన్నా యి. పంచాయతీల్లో ఉన్న కొద్ది నిధులు పారిశుద్ధ్య పనులకే సరిపోతుండగా మిగతా పనులకు ఆటంకంగా మారింది.ట్రాక్టర్లు తీసుకుని ఐదేళ్లు దాటడంతో తరచూ మరమ్మతులకు గురవుతున్నాయి. వాటిని బాగు




చేయించాలంటే రూ.30 వేల వరకు ఖర్చవుతుండడం తో పంచాయతీలకు భారంగా మారింది. కనీసం డీజీల్కు డబ్బులు లేక కొన్ని పల్లెల్లో వారానికి ఓసారి మా త్రమే చెత్త సేకరణ చేస్తున్నారు. పెద్ద పంచాయతీల్లో డీజిల్, కిస్తీలకు సంబంధించిన నగదు సర్దుబాటు చేస్తున్నా..చిన్న పంచాయతీల్లో మాత్రం ట్రాక్టర్లు తిప్పలేని పరిస్థితి ఉంది. జిల్లాలోని చాలా మండలాల్లోని చిన్న పంచాయతీల్లో పన్నుల రూపంలో వచ్చే ఆదాయం సుమారు రూ.50 వేల లోపే ఉంటుంది. ఇప్పటికే విద్యుత్ దీపాలు, బ్లీచింగ్, సభలు నిర్వహించిన సందర్భాల్లో షామియానాలు, భోజనా ల ఖర్చులకు అప్పులు చేస్తున్నారు.నిధులు కొరతతో ట్రాక్టర్లకు డీజిల్ ఖర్చులెందుకని ప్రకృతి వనాలకు నీళ్లు పో యడం కూడా విస్మరిస్తున్నారు. మరో పక్క బ్యాంకులు బకాయిలు చెల్లించనందుకు వడ్డీ వేస్తూనే.. ఇంకో పక్క వాహనం సీజ్ చేస్తామని నోటీసులు జారీ చేస్తున్నారు.

కొరవడిన అధికారుల పర్యవేక్షణ

పారిశ్రామిక ప్రాంతమైన అప్పటి పాల్వంచ పురపాలకన్, ప్రస్తుతం కొత్తగూ డెం నగరపాలక సంస్థలో క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ కొరవడింది. గత 30 సంవత్సరాలుగా పాలకవర్గం లేకపోవడం, ప్రత్యేక అధికారుల పాలనలో సమస్యలపై క్షేత్రస్థాయి పర్యవేక్షణ లేకపోవడం ప్రజల్లో అనేక ఇబ్బందులను గురిచేస్తున్నాయి.గత ఏడాది కాంట్రాక్ట్ కాలనీలో ఏర్పాటు చేసిన డ్రైనేజ్ ఏడాది గడవకముందే కుంగిపోవటంతో మురుగునీరు నిలిచి దుర్గంధం వెదజల్లుతోంది. మూడు నెలలైనా అధికారులు అటువైపు చూసిన దాఖలాలు లేవు. వనమా కాలనీలో రోడ్డుపైన నిర్మించిన ఇల్లు ద్విచక్ర వాహన చోదకులకు ప్రమాద భరితంగా మా రింది. ఒక స న్ను నుంచి ప్ర ధాన రోడ్డుకు ప్రయాణించాలంటే ర్యాంప్ ఎత్తు భాగంలో ఉంది.దీంతో వాహనం వేగంగా వస్తే తప్ప ప్రధాన రోడ్డు పైకి వచ్చే పరిస్థితి లేదు. ఈ క్రమంలో ప్రధాన రోడ్డుపై వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. ఆ ప్రాంతంలో నిర్మించిన ఇల్లు కారణంగా ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఇవి కేవలం మచ్చుతులకాల మాత్రమే. పాల్వంచలోని 22 వార్డుల్లో ఇలాంటి సమస్యలే నెలకొని ఉన్నాయి. ఇప్పటికైనా పట్టణ ప్రణాళిక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలు పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

# 20 లక్షల ఇళ్ల నిర్మాణమే లెక్క

**ఖమ్మం, జూన్13( వెలుతురు):**
తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ వేడి రాజుకుంది. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, గత బీఆర్ఎస్ పాలనలో చేపట్టిన భారీ ప్రాజెక్టులపై తీవ్ర ఆరోపణలు గుప్పిస్తోంది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనుల ప్రారంభోత్సవం సందర్భంగా.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాత ప్రభుత్వ విధానాలపై నిప్పులు చెరిగారు. తమ ప్రభుత్వం 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి తీరుతుందని ఆయన ధీమా వ్యక్తం చేయగా.. కాళేశ్వరం , మిషన్ భగీరథ , ధరణి వంటి గత ప్రభుత్వ ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను అతిపెద్ద కుంభకోణాలుగా అభివర్ణించారు. తెలంగాణ జాతిపితగా స్వయంగా ప్రకటించుకున్న వ్యక్తి (మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్) ఇప్పుడు దర్యాప్తు సంస్థ ముందుకు వచ్చారన్నారు.ములుగు మండలం ఇంచర్ల గ్రామంలో మంత్రి సీతక్కతో కలిసి ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ చేసిన అనంతరం.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విలేకరులతో మాట్లాడారు. గత పాలకులు అభివృద్ధి ముసుగులో రాష్ట్రాన్ని దోచుకోవడానికి కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు, ఇంటింటికీ తాగునీటిని అందించే మిషన్ భగీరథ, భూ రికార్డుల డిజిటలైజేషన్ కోసం రూపొందించిన ధరణి పోర్టల్‌ను ఎంచుకున్నారని ఆక్షేపించారు.కాళేశ్వరం ప్రాజెక్టును 'ఎనిమిదో వింత'గా ప్రచారం చేసి, సుమారు రూ.లక్ష కోట్లకుపైగా తెలంగాణ ప్రజల సొమ్మును దుర్వినియోగం చేశారని ఆరోపించారు. ప్రాజెక్టులోని మేడిగడ్డ



బ్యారేజీ పిల్లర్లు కుంగిపోయిన విషయాన్ని గుర్తుచేస్తూ, 'ఆ ప్రభుత్వం ఉన్నప్పుడే ఆ ప్రాజెక్టు కూలిపోయింది' అని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం రూపశిల్పినని చెప్పుకున్న మహానుభావుడు తాజాగా న్యాయ విచారణ కమిషన్ ఎదుట హాజరు కావాల్సి వచ్చిందని విమర్శించారు.అదేవిధంగా.. మిషన్ భగీరథ పథకంలోనూ భారీ ఎత్తున అవినీతి జరిగిందని, నిర్వహణ లోపాలతో అనేక ప్రాంతాల్లో ప్రజలకు తాగునీరు సక్రమంగా అందడం లేదని ఆరోపించారు. ధరణి పోర్టల్ రైతులకు సౌలభ్యం కల్పించినప్పటికీ, అనేక మంది రైతులు తమ భూములకు సంబంధించిన సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, రియల్ ఎస్టేట్ మాఫియాకు ఇది అక్రమ మార్గంగా మారిందని విమర్శించారు. ఈ మూడు ప్రాజెక్టులను గత ప్రభుత్వం తమ 'గులాబీ' వ్యవస్థను, వ్యక్తిగత ప్రయోజనాలను బలోపేతం చేసుకోవడానికే ఉపయోగించుకుందని పొంగులేటి మండిపడ్డారు.తెలంగాణ ప్రజలకు ఇంటింటికీ ఇళ్లు అందించాలన్న నిబద్ధతను కాంగ్రెస్ ప్రభుత్వం చాటుకుందన్నారు. రాష్ట్రంలోని ఏ గ్రామానికి వెళ్లి చూసినా ఇందిరమ్మ ఇళ్లు కనిపిస్తాయని, రాష్ట్ర విభజనకు ముందు తొమ్మిదేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ పరిధిలో 24,50,000 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరిగిందని గుర్తు చేశారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత పదేళ్ల అధికారంలో ఉన్న పాలకులు కేవలం 'డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల బొమ్మలు' చూపించి అన్ని ఎన్నికల్లో గెలిచారని, కానీ ఆచరణలో ఇళ్లు కట్టడంలో విఫలమయ్యారని ఎద్దేవా చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కేవలం 92,000 ఇళ్ల నిర్మాణానికే టెండర్లు పిలిచిందని, వాటిలో పూర్తయింది 60 వేలేనని మంత్రి పొంగులేటి గణాంకాలు వివరించారు. 'మొండి గోడలతో ఉన్న మిగిలిన సుమారు 30 వేల ఇళ్లను మా ప్రభుత్వం వేగంగా పూర్తిచేసింది' అని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం చేసిన అప్పుల కారణంగా ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, తమ హయాంలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి తీరుతామని గట్టి హామీ ఇచ్చారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న 4.50 లక్షల ఇళ్లకు ప్రత్యేక కూపన్లతో ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని అన్ని జిల్లాల కలెక్టర్లకు ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి ఆదేశాలు జారీ చేశారు. ఈ చర్యలు తెలంగాణ ప్రజలకు సొంత ఇంటి కలను నిజం చేయడమే కాకుండా, నిర్మాణ రంగానికి కూడా ఊతమిస్తాయని ప్రభుత్వం భావిస్తోంది.

# మూడో తరం...

## కాకా ఫ్యామిలీకి కలిసొస్తున్న కార్మిక శాఖ

**అదిలాబాద్, జూన్13( వెలుతురు):**
ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని చెన్నూర్ నియోజకవర్గంకు 4సార్లు మంత్రిత్వ శాఖ దక్కడం చర్చనీయాంశంగా మారింది. అందులో మూడుసార్లు కార్మిక శాఖ చెన్నూర్ నియోజకవర్గానికే దక్కింది. 1962లో చెన్నూర్ ఎస్సీ నియోజకవర్గం ఏర్పడగా.. 1967–1972 వరకు కోదాటి రాజమల్లు ఆరోగ్యశాఖ మంత్రిగా పనిచేశారు. అయితే ఇందులో ముఖ్యంగా ఒకే శాఖను తండ్రి, ఇద్దరు కొడుకులు నిర్వహించడం ఒక రకంగా చరిత్రలో రికార్డే.. కాక వెంకటస్వామి కుటుంబ సభ్యులు ఈ రికార్డును సృష్టించారు. ఈ ముగ్గురు కూడా కార్మిక శాఖ మంత్రులుగా నియామకం కావడం రాష్ట్రంలోనే చర్చనీయాంశంగా మారింది.గడ్డం కుటుంబానికి కార్మిక శాఖ కలిసి వస్తోంది. అటు తండ్రి, ఇటు కుమారులు ఇద్దరూ ఆ శాఖ మంత్రులుగా పని చేయడం గమనార్హం. తండ్రి వెంకట స్వామి కేంద్ర, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రిగా చేయగా.. కొడుకులు ఇద్దరూ రాష్ట్ర కార్మిక మంత్రులుగా నియామకం అయ్యారు. కార్మిక నేతగా ఎదిగిన వెంకటస్వామి ఒకసారి రాష్ట్ర, రెండు సార్లు కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా నియమితులయ్యారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 101 కార్మిక సంఘాలకు అధ్యక్షునిగా కొనసాగిన ఏకైక నాయకుడు కాకా వెంకటస్వామి. 1973, 1995లలో కేంద్ర కార్మిక మంత్రిగా పనిచేశారు. 1978లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కార్మిక శాఖ బాధ్యతలు చేపట్టారు.ఇక గడ్డం వెంకట స్వామి పెద్ద కుమారుడు గడ్డం వినోద్ రాష్ట్ర కార్మిక మంత్రిగా పనిచేసారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సీఎం డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి క్యాబినెట్లో వినోద్ 2004 నుండి 2009 వరకు కార్మిక శాఖ మంత్రిగా పనిచేసారు. ప్రస్తుతం 2025లో ఆయన తమ్ముడు గడ్డం వివేక్ సైతం కార్మిక శాఖ మంత్రిగా నియమితులు కావడంతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని పలువురు సీనియర్ నేతలు ఆ నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.కార్మిక శాఖ మంత్రి పదవి చెన్నూర్ నియోజకవర్గానికి దక్కడం కూడా ఇది మూడో సారి కావడం గమనార్హం. చెన్నూర్ నియోజకవర్గంలో మొదటగా 1985 అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బోడ జనార్ధన్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోదాటి ప్రదీప్ పై గెలిచి.. నందమూరి తారక రామారావు మంత్రివర్గంలో కార్మిక శాఖ మంత్రిగా పనిచేశారు. ఇక గడ్డం వినోద్ సైతం 2004లో చెన్నూర్ నుండే ఎమ్మెల్యేగా గెలుపొంది 2009 వరకు డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి మంత్రివర్గంలో కార్మిక శాఖ మంత్రిగా పనిచేశారు.ఇప్పుడు ఆయన తమ్ముడు గడ్డం వివేక్ సైతం 2023 అసెంబ్లీ ఎన్నికల్లో చెన్నూర్ నుండి గెలుపొంది సీఎం రేవంత్ రెడ్డి క్యాబినెట్ లో 2025లో కార్మిక శాఖ మంత్రిగా నియమితులయ్యారు. మూడుసార్లు చెన్నూర్ నియోజకవర్గానికి కార్మిక శాఖ మంత్రి పదవి దక్కడంతో సర్వత్ర చర్చనీయాంశంగా మారింది. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వివేక్ వెంకటస్వామి.. చెన్నూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి దశలో నడిపించే దిశగా, కార్మికుల సమస్యలను పరిష్కరించి, వెన్నుదన్నుగా నిలవాలని, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# అస్ట్రో శర్మిష్ట ..

**హైదరాబాద్, జూన్13( వెలుతురు):**



అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి 242 మందితో లండన్‌లోని గాట్విక్ ఎయిర్‌పోర్ట్‌కు బయలుదేరింది ఎయిరిండియా విమానం. మధ్యాహ్నం 1.17 నిమిషాలకు టేకాఫ్ తీసుకుని 2 నిమిషాల్లోనే మేఘానిలోని గుజ్‌సెల్ విమానాశ్రయ సమీపంలో కుప్పకూలింది. భారీ పేలుడు కారణంగా దట్టమైన పొగలు వ్యాపించాయి. గురువారం మధ్యాహ్నం సంభవించిన ఈ ఘోర విమాన దృశ్యాలు అందరి హృదయాలను కలచివేస్తున్నాయి. అయితే ఈ విమాన ప్రమాదంపై ఓ మహిళ ఆరు నెలల ముందే ట్వీట్ చేసింది. ప్రస్తుతం ఇంటర్నెట్‌లో ఆ ట్వీట్ వైరల్ అవుతోంది.ఈ ప్రమాదాన్ని 'ఆస్ట్రో షర్మిష్టా' అనే మహిళ డిసెంబర్ 29, 2024లోనే ట్వీట్ చేసింది. '2025లో ఏవియేషన్ వృద్ధి అద్భుతంగా ఉంటుంది. కాకపోతే సేఫ్టీ, సెక్యూరిటీ పరంగా ఇబ్బందులు ఉంటాయి. అలాగే, విమానం కూలింది అనే బ్రేకింగ్ వార్తలు మనల్ని కలిచి వేస్తాయి'. అని ఆ మహిళ 6 నెలలకు ముందే అంచనా వేసి చెప్పింది. అలాగే జూన్ 5, 2025న కూడా ఇదే ట్వీట్‌ను రీ-ట్వీట్ చేస్తూ.. 'ఓ విమాన ప్రమాదం జరుగుతుందని.. అది విమానయాన సంస్థను 2025లో నాశనం చేస్తుందని గట్టిగా అంచనా వేస్తున్నట్టు మళ్లీ చెప్పుకొచ్చింది'. ప్రస్తుతం ఆ మహిళ ట్వీట్లు వైరలవుతున్నాయి.

# నా పోరాటం ఇక్కడితో ఆగదు..

- ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఆసక్తికర పోస్ట్



**హైదరాబాద్, జూన్13( వెలుతురు):**

తెలంగాణ కాంగ్రెస్ పార్టీలోని కీలకమైన నేతల్లో కోమటిరెడ్డి బ్రదర్స్ కూడా ఉన్నారు. వీరిలో ఇప్పటికే ఒకరు మంత్రి వర్గంలో ఉండగా మరొకరు ఎమ్మెల్యేగా ఉన్నారు. గత ఎన్నికల సమయంలో బీజేపీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన ఈయన అసెంబ్లీ ఎన్నికల్లో భారీ విజయం సాధించి కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. ఆయనకు ఉన్న పలుకుబడి, ప్రజాదరణతో ఎంపీ ఎన్నికల్లో పార్టీ ఇచ్చిన బాధ్యతలను విజయవంతం చేసిన ఆయన మంత్రి పదవిపై అనేక ఆశలు పెట్టుకున్నారు. కానీ సామాజిక సమీకరణల నేపథ్యంలో ఇటీవల జరిగిన కేబినెట్ విస్తరణలో ఆయనకు చోటు దక్కకపోవడంతో రాజగోపాల్ రెడ్డి తీవ్ర అసంతృప్తికి లోనయ్యారు. దీంతో పార్టీ పెద్దలు ఆయన ఇంటికి వెళ్లి బుజ్జగించారు.అయితే, సామాజిక సమీకరణల నేపథ్యంలో కేబినెట్‌లో చోటును కోల్పోయిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇవాళ ఎక్స్ వేదికగా ఓ ఆసక్తికర పోస్ట్ చేశారు. తెలంగాణ కేబినెట్‌లో నూతనంగా నియమితులైన వారికి ఎమ్మెల్యే రాజ గోపాల్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు సేవ చేయడంలో వారికి సంపూర్ణ విజయం చేకూరాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. తనకు రాజకీయాలు అంటే పదవులు గానీ, అధికారాలు గానీ కాదని.. ప్రజల పట్ల తన నిబద్ధత, తెలంగాణ పునర్నిర్మాణం పట్ల తన కలలే తనకు ప్రేరణగా నిలిచాయని అన్నారు. అదే కారణంగా తాను తిరిగి కాంగ్రెస్ పార్టీకి వచ్చానని రాసుకొచ్చారు. తాను మంత్రిగా లేకపోయినా, పార్టీని బలపరిచే ప్రయత్నాల్లో, ప్రజల మద్దతుతో ముందుకు సాగుతానని తెలిపారు. ప్రజల సమస్యలు వినడంలో, వారి హక్కుల కోసం పోరాడడంలో, వారి గొంతుకను ప్రభుత్వం వరకు తీసుకెళ్లడంలో తాను ఎప్పటికీ ముందుంటానని రాజగోపాల్ రెడ్డి తెలిపారు. తన రాజకీయ ప్రయాణం ఇక్కడితో ఆగదని కొన్నిసార్లు, పదవి లేకుండానే ప్రజల మధ్య పనిచేసే అవకాశం ఎంతో శక్తివంతంగా మారుతుందని.. తాను కూడా అదే మార్గాన్ని ఎంచుకున్నాని రాజగోపాల్ రెడ్డి తాను చేసిన పోస్ట్‌లో రాసుకొచ్చారు.

# వరంగల్ లో మరో ఆర్టీసీ డిపో

**వరంగల్, జూన్13( వెలుతురు):**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బలోపేతంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ప్రజా రవాణాను మెరుగుపరచడం, మారుమూల ప్రాంతాలకు కూడా అనుసంధానాన్ని కల్పించడం, ప్రయాణికులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణ అనుభూతిని అందించడం లక్ష్యంగా పలు చర్యలు చేపడుతోంది. ఈ దిశగా కొత్త బస్సుల కొనుగోలు, బస్సు డిపోల ఏర్పాటు, బస్ స్టేషన్ల ఆధునీకరణ, అలాగే సిబ్బంది నియామకాలపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందిపాతబడిన బస్సుల స్థానంలో ఆధునిక సాంకేతికతతో కూడిన, పర్యావరణ హితమైన బస్సులను ప్రవేశపెడుతున్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం ఎయిర్ కండిషన్డ్ బస్సులు, స్లీపర్ బస్సులు, విద్యుత్ బస్సులను కూడా అందుబాటులోకి తెస్తున్నారు. ఇది ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాన్ని అందిస్తూనే.. కాలుష్య నియంత్రణకు కూడా దోహదపడుతుంది. ప్రజారవాణాను మరింత విస్తృతం చేయడానికి ప్రభుత్వం కొత్త బస్సు డిపోలను ఏర్పాటు చేస్తోంది. తాజాగా ములుగు జిల్లా ఏటూరునాగారంలో 99వ ఆర్టీసీ డిపోకు నేడు శంకుస్థాపన చేశారు. రూ.4.5 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఈ డిపో ద్వారా ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా సరిహద్దుల్లోని ఏటూరునాగారం ప్రజలకు రవాణా కష్టాలను తీర్చనున్నారు. ఈ మేరకు రవాణాశాఖ మంత్రి పొన్నం ట్విట్టర్ వేదికగా వివరాలు వెల్లడించారు.ములుగు జిల్లాలో ఆర్టీసీ బస్సు డిపోకు శంకుస్థాపన సందర్భంగా ములుగు జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు. ఈ బస్సు డిపో ద్వారా ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా సరిహద్దుల్లోని ఏటూరు నాగారంలో బస్సు డిపో నెలకొల్పడంతో అక్కడి ప్రజల రవాణా కష్టాలు తీరనున్నాయి. రాష్ట్రంలో మారుమూల ప్రాంతాలలో కూడా ప్రజా రవాణాను మెరుగుపర్చడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్త బస్సులు ,కొత్త డిపోలు,కొత్త బస్ స్టేషన్‌ల అభివృద్ధి ,కొత్త నియామకాలు చేపడుతుంది.' అని పొన్నం ట్వీట్ చేశారు.బస్సు డిపోలతో పాటు, రాష్ట్రవ్యాప్తంగా బస్ స్టేషన్ల ఆధునీకరణపై కూడా ప్రభుత్వం దృష్టి సారించింది. ప్రయాణికులకు మెరుగైన వెయిటింగ్ రూమ్‌లు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయాలు వంటి మౌలిక వసతులను కల్పించడం ద్వారా ప్రయాణ అనుభవాన్ని మెరుగుపరుస్తుంది.

# యోగ సాధనతో శారీరకంగా మరింత శక్తివంతం...

- పరిశ్రమల్లో "వర్క్ బిఫోర్ యోగ" అమలు చేయండి...
- యోగ సాధన ప్రయోజనాలను అందరికీ తెలియజేద్దాం...
- మహిళా పారిశ్రామికవేత్తల యోగ సాధన అభినందనీయం..
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ, జూన్13( వెలుతురు):**



పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికులకు యోగ సాధన ద్వారా శారీరకంగా మరింత శక్తి లభిస్తుందని పరిశ్రమలలో పనికి ముందు కొంత సమయం యోగాసనాలకు కేటాయించేలా పారిశ్రామికవేత్తలు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ అన్నారు. యోగాంధ్ర మాసోత్సవంలో భాగంగా శుక్రవారం బీఆర్‌టీఎస్ యోగా స్ట్రీట్‌లో మహిళా పరిశ్రమికవేత్తలతో కలిసి జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ యోగాసనాలలో పాల్గొన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారతీయ వారసత్వ సంపద అయిన యోగాసనాల సాధనను నేడు ప్రపంచమంతా అనుసరించడం మన దేశానికి గర్వకారణమన్నారు. యోగా సాధన ద్వారా శరీరానికి మరింత శక్తి చేకూరుతుందన్నారు. యోగాంధ్ర మాసోత్సవంలో భాగంగా గత 24 రోజులుగా వివిధ వర్గాల వారిని భాగస్వాములను చేసి వారి ద్వారా ప్రజలను చైతన్యవంతులు చేసేందుకు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ మండలాలు పట్టణాలలో శిక్షకులతో యోగాసనాలను సాధన చేయిస్తున్నట్లు ఆయన తెలిపారు.పరిశ్రమలో పనిచేసే ఉద్యోగులు, కార్మికులు ప్రతి రోజు కనీస సమయాన్ని యోగ సాధనకు కేటాయించేలా పారిశ్రామికవేత్తలు చర్యలు తీసుకుని, యోగాను ప్రోత్సహించేందుకు ముందుకు రావాలన్నారు. రుగ్మతల నుంచి రక్షణ పొందేందుకు యోగాసనాలను ఆచరించడం ఉత్తమ మార్గంగా కార్మికులు ఎంచుకోవాల్సిన అవసరముందన్నారు.మనసును లగ్నం చేసి యోగా శిక్షకుల సూచన మేరకు ఆసనాలను ఆచరించడం ద్వారా మనసును, శరీరాన్ని ఆధీనంలో ఉంచుకొని దృఢత్వం పొందేందుకు కార్మిక సోదరసోదరీమణులు కృషిచేయాలన్నారు. ప్రతిఒక్కరూ దిన చర్యలలో యోగా సాధన భాగంగా చేసుకోవాలన్నారు. ప్రస్తుత ఆధునిక జీవనశైలిలో మానసిక ఒత్తిడితో పాటు శరీరక శ్రమ ఆధికమై అనేక అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నామన్నారు. రోజువారి జీవితంలో ఎదురయ్యే ఒత్తిడిని యోగా సాధన ద్వారా అధిగమించవచ్చునని.. ఇది పరిశోధనల్లో తేలిందని యోగా సాధన శరీరానికి నూతన శక్తిని ఇస్తుందన్నారు. రుగ్మతుల నుండి రక్షణ పొంది ఆరోగ్యకరమైన జీవితాన్ని సొంతం చేసుకునేందుకు యోగాసనాల సాధనే ప్రధానమన్నారు. భారతదేశ వారసత్వ, సాంస్కృతిక సంపద అయిన యోగాను నేడు ప్రపంచంలోని అనేక దేశాలు అనుసరిస్తున్నాయన్నారు. జూన్ 21 నాటికి ఎన్‌టీఆర్ జిల్లాలో దాదాపు 10 లక్షల మందికి యోగాసనాలు నేర్పించేందుకు జిల్లా యంత్రాంగం 5 వేల మంది శిక్షకులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ప్రతి గ్రామం, మండలం, పట్టణం, నగరాల్లో వైభవంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ఇప్పటికే వేదికలు సిద్ధంచేసినట్లు వివరించారు. నిత్యం శారీరక శ్రమతో సతమతమయ్యే కార్మికులకు యోగాసనాలు దివ్య ఔషధం వంటివని, ఆసనాలను ఆచరించి నూతనోత్సాహం పొందడం ద్వారా మరింత సమర్థవంతంగా పనిచేసే అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్‌ప్రన్యూర్స్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (ఎలిప్) కార్యదర్శి కె. కనకదుర్గా, ఫెడరేషన్ అఫ్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ అధ్యక్షులు వి. మురళికృష్ణ, దళిత్ ఇడియన్ ఇండస్ట్రీస్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ జిల్లా కో-ఆర్డినేటర్ రాజామణి, జెఆర్‌డి టాటా అసోసియేషన్ చైర్మన్ వినోద్, ఇండస్ట్రీస్ జిఎం బి. సాంబయ్య, ఏపి ఎస్ఐసి జోనల్ మేనేజర్ బాబ్జి, డిఆర్‌డిఏ పిడి నాంచారయ్య, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇఇ శ్రీనివాసరావు, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, జిల్లా ఆయుష్ యోగాంధ్ర నోడల్ అధికారి డా. వి.రాణి, ఆయుష్ అధికారి డా. రామత్లేహి, ఎన్‌టిఆర్ వైద్య సేవా ట్రస్ట్ జిల్లా కో-ఆర్డినేటర్ డా. జె.సుమన్, డా. రత్నప్రియదర్శిని, యోగా శిక్షకులు సత్యనారాయణ ఎన్ఎస్-ఎస్ కో-ఆర్డినేటర్ యుగేందర్ పాల్గొన్నారు.

# వైఎస్ నుంచి విజయ్ రూపానీ వరకు...

**హైదరాబాద్, జూన్13( వెలుతురు):**



మనదేశంలో గతంలో చోటు చేసుకున్న విమాన ప్రమాదాలలో చాలామంది రాజకీయ ప్రముఖులు కన్నుమూశారు. ఇందులో సినీ రంగానికి చెందిన వారి కూడా ఉన్నారు. దివంగత ఇందిరాగాంధీ కుమారుడు సంజయ్ గాంధీ విమాన ప్రమాదంలో దుర్మరణం చెందారు. కేంద్ర మాజీ మంత్రి మాధవరావు సింధియా కూడా విమాన ప్రమాదంలో దుర్మరణం చెందారు. పార్లమెంట్ స్పీకర్ జిఎంసి బాలయోగి కూడా విమాన ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కూడా ఈ తరహా ప్రమాదంలోనే కన్నుమూశారు. దోర్జీ ఖండు, ఓపి జిందాల్, విజయ్ రూపాని వంటి రాజకీయ ప్రముఖులు కూడా విమాన ప్రమాదాలలో దుర్మరణం చెందారు. మన దేశాన్ని చెందిన మొట్టమొదటి సిడిఎస్ బిపిన్ రావత్, అనుశాస్త్రవేత్త హొమి జె బాబా, సినీనటి సౌందర్య విమాన ప్రమాదాలలో దుర్మరణం పాలయ్యారు. ఇక ప్రఖ్యాత వైద్యుడు నాయుడమ్మ విమానంలో ప్రయాణిస్తుండగా గుండెపోటు రావడంతో ఆయన దుర్మరణం పాలయ్యారు.. ఇక అహ్మదాబాద్ ప్రాంతంలో చోటు చేసుకున్న ఘటన మన దేశ చరిత్రలో అత్యంత విషాదం నింపింది. అక్కడ దృశ్యాలు చూస్తుంటే వెన్నులో వణుకు పుడుతోంది. విమానాలు మాత్రమే కాదు. హెలికాప్టర్ ప్రమాదాల్లోనూ వీరు చనిపోయారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పదవిలో ఉండగానే హెలికాప్టర్ క్రాష్ అయి చనిపోయారు. అంతకు ముందు లోక్ సభ స్పీకర్ గా పని చేసిన జీఎంసీ బాలయోగి కూడా హెలికాప్టర్ ప్రమాదంలో చనిపోయారు. విమాన ప్రమాదాల్లో అయితే అత్యంత ప్రముఖులు పనిచోయారు. భారత అణు శాస్త్రవేత్తగా ప్రపంచ ప్రసిద్ధి చెందిన హోమీ జహాంగీర్ భాభా ఎయిర్ ఇండియా ఫ్లైట్‌లో ప్రయాణిస్తూ స్విస్ ఆల్ప్స్ పర్వత శ్రేణిలో కుప్పకూలిపోవడంతో మరమించారు. ఇది 1966లో జరిగింది. విమానం జెనీవా ఎయిర్ కంట్రోల్‌తో సమాచార లోపం కారణంగా కూలిపోయింది. మొత్తం 117 మంది మరణించారు. హోమీ బాబా మరణం భారత అణు కార్యక్రమానికి ఆటంకం కల్పించింది. 1973లో జరిగిన ఇండియన్ ఎయిర్‌లైన్స్ ఫ్లైట్ ప్రమాదంలో కుమార మంగళం బిర్లా చనిపోయారు. ఇందిరా గాంధీ ప్రభుత్వంలో స్టీల్ మంత్రిగా ఉన్నారు. 1980లో ఇందిరా గాంధీ కుమారుడు సంజయ్ గాంధీ సఫ్దర్‌జంగ్ ఎయిర్‌పోర్ట్ సమీపంలో జరిగిన ప్రమాదంలో చనిపోయారు. ఢిల్లీ ఫ్లైయింగ్ క్లబ్‌కు చెందిన పిట్స్ S-2A గ్లైడర్‌ను నడుపుతూ మరణించారు. అతను ప్రమాదకరమైన మాన్యువర్‌లు చేస్తుండగా ఈ ఘటన జరిగింది. 1994లో పంజాబ్ గవర్నర్ విధులతో పాటు హిమాచల్ ప్రదేశ్ యాక్టింగ్ గవర్నర్ ఉన్న సురేంద్ర నాథ్, తన కుటుంబంలోని 9 మంది సభ్యులతో సహా, రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన సూపర్-కింగ్ విమానంలో ప్రయాణిస్తూ హిమాచల్ ప్రదేశ్‌లోని పర్వతాల్లో కూలిపోవడంతో మరణించారు. ఇక కాంగ్రెస్ నాయకుడు , మాజీ కేంద్ర మంత్రి మాధవరావు సింధియా, కాన్పూర్‌కు వెళుతున్న చార్టర్డ్ సెస్నా విమానం యూపీలోని మొయిన్ పురీ సమీపంలో ఒక గ్రామంలో కూలిపోవడంతో మరణించారు. తెలుగుదేశం పార్టీ నాయకుడు , లోక్‌సభ స్పీకర్ జీ.ఎం.సీ. బాలయోగి, హెలికాప్టర్ ప్రమాదంలో మరణించారు. లోక్‌సభ స్పీకర్‌గా అతని మరణం జాతీయ రాజకీయాలలో గణనీయమైన నష్టం చేసింది. రముఖ దక్షిణ భారత నటి మరియు భారతీయ జనతా పార్టీ సభ్యురాలు సౌందర్య, ఎన్నికల ప్రచారంలో భాగంగా బెంగళూరు నుండి కరీంనగర్‌కు వెళుతున్న హెలికాప్టర్ ప్రమాదంలో మరణించారు. హర్యానా పవర్ మంత్రి మరియు ప్రముఖ పారిశ్రామికవేత్త ఓ.పి. జిందాల్, హర్యానా వ్యవసాయ మంత్రి సురేంద్ర సింగ్‌తో కలిసి, ఢిల్లీ నుండి చండీగఢ్‌కు వెళుతున్న హెలికాప్టర్‌లో సాంకేతిక సమస్య కారణంగా కూలిపోవడంతో మరణించారు. ఇక ఏపీ సీఎం హోదాలో ఉన్న వై.ఎస్. రాజశేఖర రెడ్డి, చిత్తూర్ జిల్లాకు వెళుతున్న బెల్ 430 హెలికాప్టర్ నల్లమల్ల అడవుల్లో కూలిపోవడంతో మరణించారు. అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి దోర్జీ ఖండూ, పవన్ హన్స్ హెలికాప్టర్‌లో ప్రయాణిస్తుండగా, గ్రౌండ్ కంట్రోల్‌తో సంబంధం కోల్పోయిన తర్వాత కూలిపోయింది. ఐదు రోజుల తర్వాత శిథిలాలు కనిపెట్టారు. భారతదేశం యొక్క మొదటి చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (CDS) జనరల్ బిపిన్ రావత్, తన భార్య మధులికా రావత్‌తో సహా 12 మందితో కలిసి, ఇండియన్ ఎయిర్ ఫోర్స్ మి-17V5 హెలికాప్టర్ లో వెళ్తూ ప్రమాదానికి గురయ్యారు. అహ్మదాబాద్ లో జరిన విమాన ప్రమాదంలో విజయ్ రూపానీ చనిపోయారు. గుజరాత్ కు 2016-2021 వరకు విజయ్ రూపానీ సీఎంగ వ్యవహరించారు. అలాగే 2004లో అరుణాచల్ ప్రదేశ్ మంత్రి డెరా నటుంగ్, మేఘాలయ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ మంత్రి సి. సంగ్మా, హెలికాప్టర్ ప్రమాదంలో మరణించారు.

# మళ్లీ ట్రంప్, మస్క్ మధ్య స్నేహం

**న్యూయార్క్, జూన్13( వెలుతురు):**



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రపంచ కుబేరుడు, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ మధ్య ఇటీవలి వివాదాలు ఊహించని మలుపు తిరిగాయి. గతంలో ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేసుకున్న ఈ ఇద్దరు ప్రముఖులు, ఇప్పుడు సయోధ్య మార్గంలో అడుగులు వేస్తున్నారు. మస్క్ తన ఆరోపణలపై పశ్చాత్తాపం వ్యక్తం చేయడం, ట్రంప్ ఆ క్షమాపణను స్వీకరించడం ఈ సంఘటనలో కీలక పరిణామాలు. ట్రంప్, మస్క్ మధ్య విభేదాలు అమెరికా ప్రభుత్వం రూపొందించిన 'బిగ్ బ్యూటిఫుల్ బిల్' చుట్టూ ప్రారంభమయ్యాయి. ఈ బిల్లును మస్క్ వ్యతిరేకించడం ట్రంప్‌కు ఆగ్రహం తెప్పించింది. ఈ నేపథ్యంలో, మస్క్ సంచలన ఆరోపణలతో ట్రంప్‌ను లక్ష్యంగా చేసుకున్నారు. సెక్స్ కుంభకోణంలో నిందితుడైన జెఫ్రీ ఎప్‌స్టీన్‌తో ట్రంప్‌కు సంబంధాలు ఉన్నాయని, తన మద్దతు లేకుంటే ట్రంప్, రిపబ్లికన్ పార్టీ ఎన్నికల్లో ఓడిపోయేవారని మస్క్ వ్యాఖ్యానించారు. ఈ ఆరోపణలు ట్రంప్‌ను తీవ్రంగా కలచివేశాయి. ఆయన మస్క్‌పై ప్రతిదాడి చేస్తూ, తన ఎన్నికల విజయానికి మస్క్ అవసరం లేదని, ఆయన వ్యాపారాలకు సంబంధించిన ప్రభుత్వ ఒప్పందాలపై సమీక్ష చేపడతామని హెచ్చరించారు.వివాదం తీవ్రతరం కాకముందే, మస్క్ తన వైఖరిని మార్చుకున్నారు. అమెరికా కాలమానం ప్రకారం జూన్ 11, 2025 బుధవారం తెల్లవారుజామున, మస్క్ తన 'ఎక్స్' ఖాతాలో ఒక పోస్ట్ ద్వారా తన ఆరోపణలపై చింతిస్తున్నట్లు వెల్లడించారు. 'అమెరికా అధ్యక్షుడిపై నా పోస్టులు చాలా దూరం వెళ్లాయి' అని ఆయన విచారం వ్యక్తం చేశారు. అంతకుముందు, సోమవారం అర్ధరాత్రి ట్రంప్‌కు ప్రైవేట్ ఫోన్ కాల్ ద్వారా మస్క్ క్షమాపణ చెప్పినట్లు అమెరికా మీడియా కథనాలు తెలిపాయి. ఈ క్షమాపణలో మస్క్ తన ఆరోపణలను ఉపసంహరించుకున్నట్లు సమాచారం. అంతేకాక, గత శుక్రవారం ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, వైట్ హౌస్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ సూసీ విల్స్‌తో జరిగిన సంభాషణలు మస్క్‌ను సయోధ్య మార్గంలో నడిపించాయని తెలుస్తోంది.మస్క్ క్షమాపణను ట్రంప్ సానుకూలంగా స్వీకరించారు. వైట్ హౌస్ మీడియా కార్యదర్శి కరోలిన్ లివిట్ ఈ విషయాన్ని ధ్రువీకరిస్తూ, 'ఎలాన్ మస్క్ క్షమాపణను అధ్యక్షుడు ట్రంప్ స్వాగతించారు. ఈ పరిణామాన్ని ఆయన అభినందించారు. అమెరికా ప్రజల ప్రయోజనాలపై మా దృష్టి కొనసాగుతోంది' అని వెల్లడించారు. అయితే, మస్క్ వ్యాపారాలకు సంబంధించిన ప్రభుత్వ కాంట్రాక్టులపై సమీక్ష జరుగుతోందా అనే మీడియా ప్రశ్నకు, అలాంటిదేమీ లేదని లివిట్ స్పష్టం చేశారు. ఈ సమాధానం ట్రంప్ సయోధ్య వైఖరిని సూచిస్తోందిట్రంప్, మస్క్ మధ్య ఈ వివాదం, దాని పరిష్కారం వెనుక రాజకీయ, వ్యాపార ప్రయోజనాలు కీలక పాత్ర పోషించాయని భావించవచ్చు. మస్క్ టెస్లా, స్పేస్‌ఎక్స్ వంటి సంస్థలు అమెరికా ప్రభుత్వ ఒప్పందాలపై గణనీయంగా ఆధారపడతాయి. ట్రంప్ హెచ్చరికలు మస్క్‌ను తన వైఖరిని సమీక్షించుకునేలా చేసి ఉండవచ్చు. అదే సమయంలో, ట్రంప్‌కు మస్క్ వంటి ప్రభావవంతమైన వ్యాపారవేత్త మద్దతు రాజకీయంగా కీలకం. ఈ సయోధ్య ఇరు పక్షాలకు ప్రయోజనకరంగా ఉండే అవకాశం ఉంది. మస్క్ యొక్క 'ఎక్స్' ప్లాట్‌ఫారమ్ ద్వారా బహిరంగ క్షమాపణ, ట్రంప్ యొక్క సానుకూల స్పందన ఈ ఇద్దరి మధ్య సంబంధాలు మెరుగుపడుతున్నాయని సూచిస్తున్నాయి. అయితే, ఈ సయోధ్య దీర్ఘకాలికంగా కొనసాగుతుందా లేదా మరో వివాదంతో మళ్లీ గాడి తప్పుతుందా అనేది భవిష్యత్తులోనే తేలనుంది.ట్రంప్, మస్క్ మధ్య ఈ ఘటన రాజకీయ, వ్యాపార లోకంలో సంబంధాలు ఎలా ఒడిదొడుకులతో ముందుకు సాగుతాయో చూపిస్తుంది. మస్క్ యొక్క క్షమాపణ, ట్రంప్ యొక్క స్వీకరణ ఇరు పక్షాలు సంఘర్షణ కంటే సహకారాన్ని ఎంచుకున్నట్లు సూచిస్తోంది. ఈ పరిణామం అమెరికా రాజకీయ, వ్యాపార రంగాలపై ఎలాంటి ప్రభావం చూపుతుందో చూడాలి.

# కాళేశ్వరం విచారణ పూర్తి

- 115 మందిని ఎంక్వయిరీ చేసిన పీసీఘోష్



**హైదరాబాద్, జూన్13( వెలుతురు):**
కేసీఆర్ మాత్రమే కాదు.. అప్పట్లో సీనియర్ ఎన్టీఆర్ కూడా బీఆర్కే భవన్ కు వెళ్లారు.. ఒకసారి వాయిదా పడిన తర్వాత.. ఎట్టకేలకు కాళేశ్వరం విచారణ కమిషన్ ఎదుట తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరయ్యారు. కమిషన్ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పారు. ఆ తర్వాత పార్టీ కార్యకర్తలకు అభివాదం చేసుకుంటూ వెళ్లిపోయారు.కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో కమిషన్ కు తప్పు అనిపించిన విషయాలను ప్రశ్నల రూపంలో కేసీఆర్ ఎదుట సంధించింది. దానికి ఆయన సమాధానం చెప్పారు. కొన్ని దస్త్రాలు కూడా అందించారు. ఒక పుస్తకాన్ని కూడా కమిషన్ సభ్యులకు ఇచ్చారు. మధ్యాహ్నం 12 గంటలకు మొదలైన విచారణ దాదాపు 50 నిమిషాల పాటు సాగింది. విచారణ పూర్తయిన తర్వాత ఎర్రవల్లి ప్రాంతంలోని తన వ్యవసాయ క్షేత్రానికి కేసీఆర్ వెళ్లిపోయారు. కాళేశ్వరం కమిషన్ లో జస్టిస్ ఘోష్, కమిషన్ సెక్రటరీ మురళీధర్ కెసిఆర్ ను ప్రశ్నించినట్టు తెలుస్తోంది.. విచారణ నేపథ్యంలో బిఆర్కె భవన్ మొత్తాన్ని పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. పకడ్బందీగా భద్రత ఏర్పాటు చేశారు. అక్కడికి మీడియా ప్రతినిధులను రాకుండా కట్టుదిట్టంగా చర్యలు తీసుకున్నారు. ఇక గులాబీ కార్యకర్తలను చాలా దూరం నుంచే పోలీసులు నిలువరించారు. గులాబీ పార్టీకి సంబంధించిన ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులును విచారించారు, సీనియర్ నాబి ఆర్ కే భవన్ లో విచారణకు హాజరైంది కేసీఆర్ మాత్రమే కాదు. గతంలో సీనియర్ ఎన్టీఆర్ కూడా ఈ భవనంలో జరిగిన విచారణకు హాజరయ్యారు. మొత్తంగా ఈ భవనంలో అధికారులు నిర్వహించిన విచారణకు హాజరైన రెండవ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్. గతంలో మల్లెల బాబ్జి పై హత్యాయత్నం జరిగినప్పుడు సీనియర్ ఎన్టీఆర్ ఆరోపణలు ఎదుర్కొన్నారు. ఆ కేసులో ఆయన విచారణకు హాజరు కావాల్సి వచ్చింది.. మాజీ ముఖ్యమంత్రి హోదాలో సీనియర్ ఎన్టీఆర్ తర్వాత బిఆర్కే భవన్లో విచారణ ఎదుర్కొన్న రెండవ మాజీ ముఖ్యమంత్రిగా కేసీఆర్ గెలిచారు.. వాస్తవానికి ఓపెన్ కోర్టులో విచారణ జరుగుతుందని భావించారు. కమిషన్ కూడా మీడియాకు ఇదేవిధంగా లీకులు ఇచ్చింది. కానీ తనకు ఆరోగ్యం బాగా లేకపోవడంతో కెసిఆర్ వన్ టు వన్ విచారణను కోరారు. ఆయన విజ్ఞప్తిని అంగీకారంలోకి తీసుకున్న ఘోష్.. లోపలికి 9 మందిని అనుమతించింది. అందులోకి వెళ్ళిన వారిలో హరీష్ రావు, పద్మారావు గౌడ్, బండారు లక్ష్మారెడ్డి, ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదనా చారి, వద్దిరాజు రామచంద్రను లోపలికి అనుమతించారు. అయితే ఈలోగా బయట ఉన్న కేటీఆర్ మీడియా సమక్షంలో సంచలన వ్యాఖ్యలు చేశారు. కెసిఆర్ పై బిజెపి, కాంగ్రెస్ సంయుక్తంగా కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. కమిషన్ చేసిన విచారణలో నిజాలు మొత్తం బయటపడతాయని కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బిజెపికి తగిన బుద్ధి చెబుతామని స్పష్టం చేశారు. ఇక ఇప్పటివరకు అధికారులు మొత్తం 114 మందిని విచారించింది. 115వ వ్యక్తిగా కేసీఆర్ ను విచారించింది. కేసీఆర్ ను విచారించడం ద్వారా.. కమిషన్ తుది ఘట్టాన్ని పూర్తి చేసింది.

# సర్కారీ స్కూళ్లలో ప్రీ ప్రైమరీ...

**హైదరాబాద్, జూన్13( వెలుతురు):**
రాష్ట్రంలోని ప్రభు త్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతుల నిర్వహణ కు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తు తం ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి




చదువుకునే అవకాశం ఉండగా ప్రైవేట్ స్కూళ్లలో నర్స రీ, ఎల్కెజి, యుకెజి తరగతులు నడుస్తున్నాయి. పిల్లలకు మూడేళ్ల వయసు నిండగానే తల్లిదండ్రు లు ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పించేందుకు ఆసక్తి చూ పుతున్నారని, దానివల్ల ప్రభుత్వ పాఠశాలల్లో ఏటే టా విద్యార్థుల సంఖ్య తగ్గుతోందని భావించిన రా ష్ట్ర ప్రభుత్వం సర్కారు బడుల్లో ప్రైమరీ ప్రైమరీ ప్రా రంభించాలని నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా 210 పాఠశాలల్లో ప్రీప్రైమరీ తరగతు లు నిర్వహించాలని ఆదేశాలు ఇచ్చింది. 202526 విద్యాసంవత్సరానికి సంబంధించి నర్సరీ, ఎల్కెజి, యుకెజి తరగతుల్లో విద్యార్థులను చేర్చుకోవాలని జిల్లా విద్యాధికారులు(డిఇఒ)లకు సూ చించింది.రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులు, ఇంగ్లీష్ మీడియం విద్య లేకపోవడమే విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడానికి ప్రధా న కారణాలు ప్రభుత్వం గుర్తించినట్లు తెలుస్తోంది.2022-23 విద్యాసంవత్సరం నుంచి ప్రభుత్వ పా ఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం ప్రారంభించింది. అ యినప్పటికీ విద్యార్థుల సంఖ్య పెరగకపోగా, తగ్గు తూ వచ్చింది. తాజాగా రాష్ట్రంలో 210 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభించాలని నిర్ణయించిన నేపథ్యంలో సర్కారు బడుల్లో వి ద్యార్థులు సంఖ్య పెరిగే అవకాశం ఉంది. అయితే ప్రీ ప్రైమరీ తరగతులు నిర్వహించాలన్న ఉత్తర్వు లు ఆలస్యంగా వెలువడినట్లు తెలుస్తోంది. గురువారం(జూన్ 12) నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కానుండగా, బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే తమ పిల్లలను ప్రీ ప్రైమరీ పాఠశాలల్లో చేర్పించాలనుకునే విద్యార్థులు ఇప్పటికే ప్రైవేట్ పాఠశాలల్లో లేదా అంగన్వాడీల్లో చేర్పించినట్లు తెలుస్తోంది. కొత్త ప్రభుత్వ ప్రీ ప్రైమరీ పాఠశాలల్లో ఈసారి ఎంతమంది వి ద్యార్థులను తల్లిదండ్రులు చేర్పిస్తారో వేచిచూడా లి. అయితే ప్రయోగాత్మకంగా ఈసారి ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభిస్తున్నప్పటికీ, వచ్చే ఏడాది నుంచి పాఠశాలలను పెంచే అవకాశం కూడా ఉంది.దాంతో ప్రభుత్వ ప్రీ ప్రైమ రీ పాఠశాలల్లో విద్యార్థులసంఖ్య క్రమంగా పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ప్రీ ప్రైమరీలో ప్రవేశాలు పొందిన విద్యార్థులు, ప్రభుత్వ పాఠశాలల్లోనే ఒకటో తరగతి నుంచి కొనసాగించే అవకాశం ఉండటంతో ప్రభుత్వ బడుల్లో కూడా వి ద్యార్థుల సంఖ్య పెరగనున్నట్లు తెలుస్తోంది. విద్యా కమిషన్ కూడా ప్రీ ప్రైమరీ తరగతులను ప్రవేశపెట్టాలని ఇటీవల ప్రభుత్వానికి సూచించిన విష యం తెలిసిందే. దీనివల్ల విద్యార్థుల సంఖ్య పెరుగుతుందా..? అన్నది వేచిచూడాలి. ప్రస్తుతం రాష్ట్రంలో ఒక్కో తరగతికి సగటున 6 లక్షల మంది విద్యార్థులున్నారు. ఒకటో తరగతిలో 6 లక్షల మంది చదువుతుండగా.. వారిలో 1.66 లక్షల మంది (27.66 శాతం) మాత్రమే ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నారు.

# జేఎన్టీయూ విద్యార్థులకు షాక్..

## ఆ కోర్సు ఎత్తివేస్తూ సంచలన నిర్ణయం!

**హైదరాబాద్, జూన్13( వెలుతురు):**
జేఎన్టీయూలో బీబీఏ చదవాలనుకుంటున్న విద్యార్థులకు వర్శిటీ షాక్ ఇచ్చింది. జేఎన్టీయూ వర్సిటీ కోర్సుల్లోంచి బీబీఏ కోర్సును రద్దు చేస్తున్నట్టు ప్రకటించింది. విద్యార్థులకు బోధించేందుకు లెక్చరర్లు లేని కారణంగా బ్యాచులర్ ఆఫ్ బిజినెస్ మేనేజ్మెంట్ (బీబీఏ) కోర్సును రద్దు చేస్తున్నట్టు వర్శిటీ యాజమాన్యం ప్రకటించింది. 2025-26 విద్యా సంవత్సరానికి ప్రవేశాలను నిలిపివేస్తూ'దోస్త్' పోర్టల్ నుంచి బీబీఏ కోర్సును తీసివేయాలని ఉన్నత విద్యా మండలిని జేఎన్టీయూ కోరింది.దేశంలోనే మొట్టమొదటి టెక్నాలజీ యూనివర్సిటీగా పేరొందింది యూనివర్సిటీ హైదరాబాద్ జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటి. అంతటి ప్రతిష్టాత్మక జేఎన్టీయూను సమస్యలు వీడటం లేదు. ముఖ్యంగా ప్రొఫెసర్ల కొరత ఈ వర్సిటీని పట్టిపీడిస్తోంది. మూడేళ్ల, క్రితం కొత్తగా ప్రవేశ పెట్టిన బ్యాచులర్ ఆఫ్ బిజినెస్ మేనేజ్ మెంట్ (బీబీఏ) కోర్సు



బోధించేందుకు అధ్యాపకులు అందుబాటులో లేకపోవడంతో ఈ కోర్సును జేఎన్టీయూ రద్దు చేస్తున్నట్టు సంచలన నిర్ణయాన్ని ప్రకటించింది. 2025-26 విద్యా సంవత్సరానికి ప్రవేశాలను నిలిపివేస్తూ 'దోస్త్' పోర్టల్ నుంచి బీబీఏ కోర్సును తొలగించాలని ఉన్నత విద్యా మండలిని కోరింది.మేనేజ్ మెంట్ కోర్సుల్లో భాగంగా మార్కెటింగ్, ఫైనాన్స్, మానవ వనరుల నిర్వహణ, ప్రొడక్షన్, ఆపరేషన్లో భాగంగా మూడేళ్ల క్రితం బీబీఏ కోర్సును జేఎన్టీయూ ప్రవేశపెట్టింది. ఇందులో భాగంగా ఒక్కో కోర్సులో 60 మందికి ప్రవేశం కల్పించారు. జేఎన్టీయూలో బీబీఏ కోర్సు పూర్తి చేస్తే క్యాంపస్ ఇంటర్వ్యూలతో పాటు ఎంబీఏ చదివేందుకు అవకాశాలు ఈజీగా లభించే అవకాశాలు ఉండడంతో ఈ కోర్సుకు భారీగా డిమాండ్ పెరిగింది. దీంతో భారీ సంఖ్యలో విద్యార్థులు ఈ కోర్సుల్లో చేరారు. అయితే, తాజాగా ఈ కోర్సు బోధించే లెక్చరర్లు రిటైర్ కావడంతో వర్సిటీలో స్టాఫ్ కొరత ఏర్పడినట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో అఖిల భారత సాంకేతిక విద్యామండలి నిబంధనల మేరకు.. వర్సిటీలో బీబీఏ కోర్సును భోదించేందుకు రెగ్యులర్ లెక్చరర్లు లేకపోవడంతో కోర్సును రద్దు చేయాల్సి వచ్చిందని వర్సిటీ అధికారులు చెబుతున్నారు.అయితే యూనివర్సిటీ అధికారుల నిర్ణయంపై విద్యార్థులు, విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్టు తెలుస్తోంది. టీచింగ్ స్టాఫ్ రిక్రూట్మెంట్ పై సరైన అవగాహన లేకుండా కోర్సును ప్రవేశపెట్టమే కాకుండా.. ఇప్పుడు అంతే అనాలోచితంగా కోర్సును రద్దు చేస్తున్నారని మండిపడుతున్నారు. నార్త్, సౌత్ ఇండియాలో బీబీఏ కోర్సు ఫుల్ డిమాండ్ ఉందని.. అలాంటి కోర్సును తొలగించడమేంటని ప్రశ్నిస్తున్నారు. బీబీఏ కోర్సులను భోదించే లెక్చరర్లు రిక్రూట్ చేసుకోవాలని.. కోర్సును తొలగించకుండా కొనసాగించాలని విద్యార్థి సంఘ నాయకులు అంటున్నారు.


# అమెరికాలో లూటీ...

**లాస్ ఏంజిల్స్, జూన్13( వెలుతురు):**
అగ్రరాజ్యంలోని లాస్ ఏంజెల్స్ ప్రాంతంలో ప్రస్తుతం గొడవలు జరుగుతున్నాయి. అక్కడ పరిస్థితి ఏమాత్రం బాగోలేదు. ప్రజలు వీధుల్లోకి వచ్చి గొడవలు చేస్తున్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్నారు.. ఇప్పటి అక్కడ భారీ స్థాయిలో నష్టం చోటుచేసుకుంది. కార్యాలయాలు మూతపడ్డాయి. ప్రభుత్వం అత్యవసర పరిస్థితిని విధించింది. పోలీసులు కర్ఫ్యూ విధిస్తున్నారు. అయినప్పటికీ నిరసనకారులు ఆగడం లేదు. ఇక కొన్నిచోట్ల నిరసనకారులు విధ్వంసాలకు పాల్పడుతున్నారు. ముఖ్యంగా షాపింగ్ మాల్స్ లో దొంగతనాలకు పాల్పడుతున్నారు. గుంపులుగా వెళ్లి లూటీలు చేస్తున్నారు. ఆ దారుణానికి సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో విపరీతంగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా శ్వేత దేశంలో స్థిరపడిన ఇతర దేశస్తులు ఈ వీడియోలను సోషల్ మీడియాలో ప్రముఖంగా ప్రచారం చేస్తున్నారు. మొత్తంగా చూస్తే అమెరికాలో కూడా అత్యంత అధ్వానమైన పరిస్థితులు ఉన్నాయని తెలుస్తోంది.పిల్లిని ఒక గదిలో బంధిస్తే.. దానిపై దాడికి పాల్పడితే అది ఒక్కసారిగా ప్రతి దాడి చేసినట్టు.. లాస్ ఏంజిల్స్ లో కూడా పరిస్థితి అలానే ఉంది. అక్కడ ప్రజలు



నిర్బంధించడంతో వారిలో ఆగ్రహం కట్టలు తెంచుకున్నది. ప్రభుత్వంపై తిరుగుబాటు మొదలైంది. పోలీసులపై దాడులు చేసే స్థాయికి దిగజారింది. అయితే కొంతమంది నిరసనకారులు సహనం కోల్పోయి అడ్డగోలుగా విధ్వంస కార్యక్రమాలు చేపడుతున్నారు. దుకాణాలలో లూటీలకు పాల్పడుతున్నారు. ప్రభుత్వ ఆస్తులకు నష్టం చేకూర్చుతున్నారు. అందువల్లే అక్కడ పోలీసులు కర్ఫ్యూ విధిస్తున్నారు.షాపింగ్ మాల్స్ మూసివేసినప్పటికీ దొడ్డి దారిన వెళ్తున్న నిరసనకారులు వాటిలో ఉన్న సామాగ్రి.. డబ్బులు దొంగిలిస్తున్నారు. అయితే ఈ తరహా దారుణాలు గత రెండు రోజుల వ్యవధిలో పెరిగిపోయాయని గ్లోబల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ప్రపంచానికి నాగరికత నేర్పామని గొప్పలు చెప్పే అమెరికాలో ఇటువంటి దారుణాలు చోటు చేసుకోవడం నిజంగా ఆశ్చర్యకరంగా ఉందని అంతర్జాతీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. అమెరికా కూడా ఒక సాధారణ దేశమేనని.. దానిని ప్రత్యేకంగా చూడాల్సిన అవసరం లేదని వారు ఉటంకిస్తున్నారు. ” అమెరికాలో కూడా అంత గొప్పగా పరిస్థితి లేదు. ఇప్పటికే ట్రంప్ ఆధ్వర్యంలో అక్కడ ఏం జరుగుతుందో అర్థం కావడం లేదు.. రోజురోజుకు ప్రజలలో ఆగ్రహం పెరుగుతోంది. ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు ప్రపంచ వ్యాప్తంగా ప్రభావాన్ని చూపిస్తున్నాయి. ముఖ్యంగా ప్రపంచ దేశాలలో అమెరికా పరపతిని తగ్గిస్తున్నాయి.. ఇది ఎక్కడదాకా వెళ్తుందో తెలియదు. ఇప్పటికైతే జరుగుతున్న దారుణాలు విపరీతమైన పరిణామాలకు కారణమవుతున్నాయి. ఇదంతా చూస్తుంటే బాధ కలుగుతుందని” నెటిజన్లు సోషల్ మీడియాలో పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ఈ సమస్య పరిష్కారానికి అమెరికా అధికార ప్రభుత్వం చొరవ తీసుకోవాలని వారు సూచిస్తున్నారు.

# మస్క్‌కు పుతిన్ పిలుపు






**మాస్కో, జూన్13( వెలుతురు):**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మధ్య సంబంధాలు గత కొంతకాలంగా ఒడిదొడుకులకు లోనవుతున్నాయి. మే నెలలో రిపబ్లికన్ పార్టీ ప్రవేశపెట్టిన ట్యాక్స్ బిల్లును మస్క్ వ్యతిరేకించడం ఈ వివాదానికి ప్రధాన కారణంగా మారింది. ఇరువురూ ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేసుకున్నారు. ట్రంప్ సన్నిహితుడు, గతంలో శ్వేతసౌధం సలహాదారుడిగా పనిచేసిన స్టీవ్ బెనాన్, మస్క్‌ను 'అక్రమ వలసదారు'గా అభివర్ణించి, అతన్ని దేశం నుంచి బహిష్కరించాలని, అలాగే స్పేస్ఎక్స్ సంస్థను సీజ్ చేయాలని అమెరికా ప్రభుత్వాన్ని కోరారు. ఈ ఘటనలు మస్క్‌పై రాజకీయ ఒత్తిడిని మరింత పెంచాయి.ఈ వివాదం నడుస్తున్న తరుణంలో రష్యా నుంచి మస్క్‌కు ఊహించని ఆఫర్ వచ్చింది. రష్యాకు చెందిన స్టేట్ డూమా ఫెడరేషన్ కమిటీ ఛైర్మన్ దిమిత్రి నోవికోవ్, మస్క్‌కు రాజకీయ శరణార్థిగా ఆశ్రయం కల్పించేందుకు రష్యా సిద్ధంగా ఉందని ప్రకటించారు. ఎడ్వర్డ్ స్నోడెన్‌కు రష్యా ఆశ్రయం కల్పించిన విధంగానే మస్క్‌కు కూడా అవకాశం ఇవ్వవచ్చని ఆయన సూచించారు. అయితే, మస్క్‌కు రాజకీయ శరణార్థిగా ఉండాల్సిన అవసరం లేదని, అతను తనదైన రాజకీయ వ్యూహంతో ముందుకెళ్తున్నాడని నోవికోవ్ అభిప్రాయపడ్డారు. ఈ ప్రతిపాదన మస్క్ రాజకీయ భవిష్యత్తుపై అంతర్జాతీయ చర్చను రేకెత్తించింది.ట్రంప్‌తో విభేదాల నేపథ్యంలో మస్క్ కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు గురించి ఆలోచిస్తున్నట్లు సూచనలు ఇచ్చారు. ఎక్స్ ప్లాట్‌ఫామ్‌లో తన ఫాలోవర్లను ఉద్దేశించి, 80 శాతం అమెరికన్లకు ప్రాతినిధ్యం వహించే కొత్త రాజకీయ పార్టీ స్థాపనకు ఇది సరైన సమయమా అని ప్రశ్నించారు. ఈ వ్యాఖ్యలు అమెరికా రాజకీయ వ్యవస్థలో మస్క్ ప్రభావాన్ని మరింత పెంచే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. అదే సమయంలో, డెమోక్రట్లు తిరిగి అధికారంలోకి రావడాన్ని మస్క్ కోరుకోవడం లేదని దిమిత్రి నోవికోవ్ అభిప్రాయపడ్డారు, ఇది మస్క్ రాజకీయ ధోరణిని సూచిస్తుంది.ట్రంప్%-%మస్క్ వివాదంపై రష్యా క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ జోక్యం చేసుకోవడానికి నిరాకరించారు. ఈ సమస్యను అమెరికా అంతర్గత వ్యవహారంగా పేర్కొంటూ, దీనిని ట్రంప్ స్వయంగా పరిష్కరించుకుంటారని ఆయన అభిప్రాయపడ్డారు. రష్యా ఈ విషయంలో తటస్థ వైఖరిని కొనసాగిస్తున్నప్పటికీ, మస్క్‌కు రాజకీయ ఆశ్రయం కల్పించే ప్రతిపాదన అంతర్జాతీయ రాజకీయాల్లో ఆసక్తికరమైన చర్చకు దారితీసింది.ఎలాన్ మస్క్‌కు రష్యా రాజకీయ ఆశ్రయం ప్రతిపాదించడం ఒక వైపు ఆశ్చర్యకరమైన పరిణామం కాగా, మరోవైపు ట్రంప్‌తో అతని విభేదాల కారణంగా ఆశ్రయం కల్పించడం రాజకీయ ఒత్తిడి వల్లనే జరిగినట్లు తెలుస్తోంది. మస్క్ రాజకీయ ఆలోచనలు, కొత్త పార్టీ ఏర్పాటు గురించిన ప్రస్తావన అతని రాజకీయ ఆసక్తిని సూచిస్తున్నాయి. అయితే, రష్యా ప్రతిపాదనను మస్క్ స్వీకరించే అవకాశం తక్కువగా కనిపిస్తున్నప్పటికీ, ఈ ఆఫర్ అతని అంతర్జాతీయ ప్రభావాన్ని హైలైట్ చేస్తుంది. ఈ ఘటనలు మస్క్ రాజకీయ, వ్యాపార జీవితంలో కీలకమైన మలుపును సూచిస్తున్నాయి, అలాగే అమెరికా రాజకీయ వ్యవస్థలో అతని పాత్రను మరింత బలపరుస్తున్నాయి.

# అమ్మకానికి బీ కేటగిరి సీట్లు

**హైదరాబాద్, జూన్13( వెలుతురు):**
తెలంగాణలో ఇంటర్ పూర్తి చేసి ఇంజినీరింగ్ ప్రవేశాల కోసం ఎదురుచూస్తున్న విద్యార్థులకు ఉన్నత విద్యామండలి గుడ్ న్యూస్ చెప్పింది. జులై మొదటి వారంలో ఎప్ సెట్/ఇంజినీరింగ్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు హైయర్ ఎడ్యూకేషన్ చైర్మన్ బాలకిష్టారెడ్డి తెలిపారు. ఏఐసీటీయూ సూచనల మేరకు ఆగస్టు 14 నుంచి ఇంజినీరింగ్ క్లాసులు ప్రారంభం కావాల్సి ఉన్నందున జులైలో కౌన్సిలింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని భావిస్తున్నట్లు ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి చెప్పారు. జేఈఈ కౌన్సిలింగ్ కాకుండా రాష్ట్రంలో ఎప్ సెట్ కౌన్సిలింగ్ ప్రారంభించలేమని తెలిపారు.ఇంజినీరింగ్ చదవాలనుకునే విద్యార్థుల కోసం కౌన్సిలింగ్ పై అవగాహన కల్పించేలా చర్యలు తీసుకంటున్నట్లు ఉన్నత విద్య మండలి చెప్పింది. టెలికాల్ సౌకర్యం ఎర్పాటు చేసి విద్యార్థుల అనుమానాలు నివృత్తి చేయనున్నట్లు చైర్మన వెల్లడించారు. అంతేకాకుండా రెండురోజుల పాటు మాక్ కౌన్సిలింగ్ కూడా నిర్వహించి ఎక్కడా విద్యార్థులకు వారి ర్యాంకుల ఆధారంగా సీటు దొరికే అవకాశం ఉందో అవగాహన కల్పిస్తామన్నారు. ఎప్ సెట్ రిజల్ట్స్ వచ్చినప్పటి నుంచే పలువురు విద్యార్థులు ఇంజినీరింగ్ సీట్ల కోసం ప్రైవేటు కాలేజీలకు క్యూ కట్టారు. బీ-కేటగిరి సీట్ల భర్తీ ప్రక్రియ కూడా ప్రారంభం కాలేదని.. ఉన్నత విద్యామండలి నోటిఫికేషన్ ఇచ్చే వరకు కూడా బీ-కేటగిరీ సీట్ల తీసుకొవద్దని పేరేంట్స్, స్టూడెంట్స్ కు హైయర్ ఎడ్యూకేషన్ సూచించింది. కానీ కొంతమంది సీట్లు దొరకవని లక్షలు పోసీ ముందే బుక్ చేసుకుంటున్నట్లు తమ దృష్టికి వచ్చినా అథెంటింక్ ఇన్ఫర్మేషన్ కాకపోవడంతో చర్యలు తీసుకోలేని పరిస్థితి ఉందన్నారు. బీ-కేటగిరీ సీట్లపై ప్రభుత్వం నుంచి నిర్ణయం వెలువడాల్సి ఉందని చైర్మన్ బాలకిష్టా రెడ్డి




చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఇన్ స్టిట్యూషన్స్ కు నోటీసులుబీ ఎలాంటి అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా కొన్ని ఇన్ స్టిట్యూట్ లు అడ్మిషన్లు తీసుకుంటున్నట్లు ఫిర్యాదులు అందాయని ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకిష్టా రెడ్డి తెలిపారు. ఫిర్యాదులు వచ్చిన నాలుగు విద్యాసంస్థలకు నోటీసులు జారీ చేసి జూన్ 13 నాటికి వివరణ ఇవ్వాలని కోరినట్లు ఆయన చెప్పారు. ఆ 4 ఇన్స్టిట్యూషన్స్ ల అనుమతులు, తరగతుల నిర్వహణ అర్హతపై వివరణ అడిగారు. డీమ్డ్ వర్శిటీలతో టైఅప్ అయ్యి ఇంజనీరింగ్ కోర్స్ లు అందిస్తామని విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదు అందాయని.. సరైన వివరణ ఇవ్వకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని చైర్మన్ హెచ్చరించారు.

https://epaper.velthuru.com

# వెలుతురు




## కుబేరా ప్రీ ఈవెంట్ వాయిదా... 15కు రీషెడ్యూల్

ధనుష్ హీరోగా శేఖర్ కమ్ముల రూపొందించిన చిత్రం 'కుబేర ప్రీ రిలీజ్ ఈవెంట్ వాయిదా పడింది. అహ్మదాబాద్ విమానప్రమాదం కారణంగా వాయిదా వేశారు. ధనుష్, రష్మిక ,నాగార్జున కీలక పాత్రలో నటించారు. త్వరలో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానున్న నేపథ్యంలో శుక్రవారం 'కుబేర' ఈవెంట్ నిర్వహించాలని టీమ్ భావించింది. గురువారం జరిగిన ఎయిరిండియా విమాన ప్రమాదం దృష్ట్యా ఆ ఈవెంట్‌ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను తిరిగి జూన్ 15న ఆదివారం సాయంత్రం నిర్వహించనున్నట్లు చెప్పింది. ముందు అనుకున్నవిధంగానే హైదరాబాద్‌లోనే ఈ కార్యక్రమం జరగనుందని తెలిపింది. సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్‌మోహన్‌రావు ఈ చిత్రాన్ని నిర్మించారు. ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడైన వ్యక్తికి.. వీధుల్లో జీవించే ఓ అతి పేదవాడికి మధ్య జరిగే సంఘర్షణే ఈ చిత్ర ప్రధాన ఇతివృత్తం. ఇందులో హవాలా, మనీలాండరింగ్ తదితర అంశాలు మిళితమై ఉంటాయి. దీంట్లో నటులు ఎక్కడా కనిపించరు. కేవలం పాత్రలు మాత్రమే కనిపిస్తాయని పుస్కూర్ రామ్‌మోహన్‌రావు ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో దీనిని విడుదల చేయనున్నట్లు- చెప్పారు. పాన్ ఇండియా స్థాయిలో రూపొందిన 'కుబేర' ఈనెల 20న విడుదల కానుంది.




## జూన్ 22న జననాయగన్ గ్లింప్స్ విడుదల

తమిళ సూపర్ స్టార్ దళపతి విజయ్ మరికొన్ని రోజుల్లో సినిమాలు దూరమవుతున్న విషయం తెలిసిందే. గత ఏడాది రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చిన విజయ్ తమిళ వెట్రి కళగం అనే పార్టీని స్థాపించాడు. ఇక నుంచి తాను పూర్తిగా రాజకీయల్లోనే ఉంటానని.. ఇదే తన చివరి చిత్రం అంటూ దళపతి69 ప్రాజెక్ట్‌ను ప్రారంభించాడు. జన నాయగన్ (ప్రజల నాయకుడు) అనే టైటిల్‌తో వస్తున్న ఈ ప్రాజెక్ట్‌ను కార్తీ సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న హెచ్.వినోద్ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి తాజాగా ఒక సాలిడ్ అప్‌డేట్ వచ్చింది. మరో 8 రోజుల్లో విజయ్ పుట్టినరోజు రాబోతుంది. ఈ సందర్భంగా అభిమానుల కోసం మేకర్స్ భారీ సర్‌ప్రైజ్ ప్లాన్ చేసినట్లు- తెలుస్తుంది. జూన్ 22న జననాయగన్ ఫస్ట్ గ్లింప్స్‌ను మేకర్స్ విడుదల చేస్తున్నట్లు- సమాచారం. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ చిత్రానికి అనిరుధ్ సంగీతం అందించనుండగా.. కన్నడ టాప్ బ్యానర్ కేవీఎన్ ప్రొడక్షన్ ఈ మూవీని నిర్మిస్తుంది. పూజ హెగ్దేతో పాటు- ప్రేమలు ఫేమ్ మమితా బైజు ఈ సినిమాలో కథానాయికలుగా నటిస్తున్నారు. ఈ సినిమాను జనవరి 09 2026న వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు- చిత్రబృందం ఇప్పటికే వెల్లడించింది.

## రాజాసాబ్ టీజర్ విజువల్స్ లీక్

### షేర్ చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక





ప్రభాస్ కథానాయకుడిగా మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న రొమాంటిక్ కామెడీ హారర్ ఫిల్మ్ 'ది రాజా సాబ్' జూన్ 16న ఈ సినిమా టీజర్ విడుదల కానున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో దీనికి లీకుల బెడద మొదలైంది. టీజర్ విజువల్ వీడియోలు కొన్ని నెట్టింట లీక్ అయ్యాయి. దీనిపై టీమ్ స్పందించింది. లీక్ కంటెంట్‌ను షేర్ చేసేవాళ్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ఎవరైనా 'రాజాసాబ్' కంటెంట్‌కు సంబంధించిన అనధికారక వీడియోలు, ఫొటోలు షేర్ చేస్తే వారి సోషల్ మీడియా అకౌంట్‌ను తక్షణమే నిలిపివేసేలా చర్యలు తీసుకుంటామని పేర్కొంది. సినిమాటిక్ అనుభూతిని అందించేందుకు చిత్రబృందం ఎంతో కష్టపడుతోందని దానికి అందరూ సహకరించాలని కోరింది.ప్రభాస్ మొదటిసారి హారర్ నేపథ్యంలో ఉన్న కథలో నటిస్తుండటంతో అందరి దృష్టి 'ది రాజాసాబ్' పైనే ఉంది. డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా ఇది విడుదల కానుంది. దీని టీజర్ జూన్ 16న రిలీజ్ చేయనున్నట్లు టీ-మ్ ఇప్పటికే ప్రకటించింది. ఈ టీజర్ రిలీజ్ కోసం ఓ భారీ ఈవెంట్‌ను ఏర్పాటు చేసినట్లు- వార్తలు వస్తున్నాయి. దీనికోసం జాతీయ మీడియాకు కూడా ఆహ్వానాలు అందినట్లు- సమాచారం. ఈ ఈవెంట్‌లో 'రాజాసాబ్' కోసం వేసిన భారీ సెట్‌ను కూడా చూపించనున్నట్లు- తెలుస్తోంది. ఇందులో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధికుమార్, సంజయ్‌దత్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## జూలై18న లాక్ చేసిన హరిహరవీరమల్లు?

ఎన్నో వాయిదాల తర్వాత హరిహర వీరమల్లు సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తుందని అందరూ భావించిన తరుణంలో, సిజీ వర్క్స్ పూర్తి కాకపోవడంతో సినిమాను నిరవధికంగా వాయిదా వేశారు. నిజానికి, ఈ సినిమా 12న రిలీజ్ కావాల్సి ఉంది. విజువల ఎఫెక్ట్స్ కోసం రిలీజ్ చేయడం లేదని అనౌన్స్ చేశారు.




తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమాను వచ్చే నెల 18వ తేదీన ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమాను డైరెక్టర్ క్రిష్ మొదలుపెట్టారు, కానీ బడ్జెట్ సమస్యల కారణంగా ఆయన తప్పుకోవడంతో, నిర్మాత ఏ.ఎమ్. రత్నం కుమారుడు జ్యోతి కృష్ణ దర్శకత్వం వహించి సినిమాను పూర్తి చేశాడు. ఈ సినిమా రెండు భాగాలుగా రూపొందుతోంది. మొదటి భాగం ఇప్పుడు రిలీజ్‌కు సిద్ధమవుతోంది. నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోంది.ఈ సినిమా వచ్చే నెల రిలీజ్ అయితే, ఈ నెల మొత్తం బాక్స్ ఆఫీస్ కాస్త డల్‌గానే ఉండే అవకాశం కనిపిస్తుంది. తెలంగాణ రాబిన్ హుడ్‌గా పేరున్న పండుగ సాయన్న బయోపిక్‌గా ఈ సినిమాను రూపొందిస్తున్నట్లు- గతంలో ప్రచారం జరిగింది. మొగల్ కాలంలో వారిని ఎదిరించి, దోచి, పేదలకు పంచిపెట్టాడని ప్రచారం ఉంది. ఈ పాత్రలో పవన్ కళ్యాణ్ ఒదిగిపోయాడని అంటు-న్నారు. మొత్తానికి, ఈ సినిమా రిలీజ్ డేట్‌ను అధికారికంగా ప్రకటించే వరకు నమ్మలేం. అధికారికంగా ప్రకటించినా, సినిమా రిలీజ్ అయ్యే వరకు వస్తుందా లేదా అనేది చెప్పలేని పరిస్థితి.

## రామ్‌చరణ్‌తో త్రివిక్రమ్ మూవీ లేనట్లేనా?

రామ్ చరణ్ హీరోగా త్రివిక్రమ్ దర్శకత్వంలో ఒక సినిమా రూపొందే అవకాశం ఉందని ప్రచారం జరిగింది. నిజానికి అదేమీ లేదని అర్థమయ్యేలా త్రివిక్రమ్ తరపున నిర్మాత నాగ వంశీ ఒక ట్వీట్ వేశాడు. ప్రస్తుతానికి వెంకటేష్, జూనియర్ ఎన్టీఆర్ సినిమాలను మాత్రమే త్రివిక్రమ్ ఫైనల్ చేశారని, ఆయనకు సంబంధించిన ఏ అప్‌డేట్ అయినా తాను సోషల్ మీడియా వేదికగా వెల్లడిస్తానని చెప్పాడు. అయితే, రామ్ చరణ్‌తో సినిమా ఉంటుందా, ఉండదా అనే చర్చపై అనేక వార్తలు వస్తున్నాయి. కానీ, ఇప్పట్లో రామ్ చరణ్ త్రివిక్రమ్‌తో సినిమా చేసే అవకాశం లేదు. ప్రస్తుతం రామ్ చరణ్, బుచ్చిబాబు దర్శకత్వంలో పెద్ది అనే సినిమాలో నటిస్తున్నాడు. ఈ సినిమా పూర్తయిన వెంటనే సుకుమార్ దర్శకత్వంలో మరో సినిమా సైన్ చేశాడు. ఆ సినిమా పూర్తయిన తర్వాత త్రివిక్రమ్‌తో సినిమా చేయాలనుకున్నాడు, కానీ కొన్ని అంతర్గత కారణాల వల్ల ఆ సినిమాను పక్కన పెట్టేశాడు. తాజా సమాచారం ప్రకారం, రామ్ చరణ్ సుకుమార్ సినిమా పూర్తయిన వెంటనే సందీప్ రెడ్డి వంగాతో సినిమా చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడు. ఈ సినిమా దాదాపు ఫైనల్ అయినప్పటికీ, అధికారికంగా అనౌన్స్ చేయకపోతే నిజమని చెప్పలేం. కాబట్టి, త్రివిక్రమ్-రామ్ చరణ్ సినిమా ప్రస్తుతానికి ఆగిపోయింది. భవిష్యత్తులో ఉండొచ్చు లేదా ఉండకపోవచ్చు. త్రివిక్రమ్ చెప్పిన కథ రామ్ చరణ్‌కు నచ్చినప్పటికీ, అంతర్గత కారణాల వల్ల ఆ సినిమాను పక్కన పెట్టినట్లు- తెలుస్తోంది.



## కూలీలో ఉంది నేనేనా అన్న అనుమానం

### నటుడు నాగార్జున వెల్లడి




టాలీవుడ్ అగ్ర కథానాయకుడు నాగార్జున ప్రస్తుతం రెండు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఇప్పటికే 'కుబేర' విడుదలకు సిద్ధం కాగా.. మరోవైపు ఆయన నటించిన 'కూలీ' చిత్రం కూడా ఆగస్టులో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ రెండు సినిమాలకు సంబంధించి తాజాగా ఆసక్తికర విషయాలను పంచుకున్నారు నాగార్జున. ఒక ఇంటర్వ్యూలో నాగార్జున మాట్లాడుతూ.. దర్శకుడు శేఖర్ కమ్ముల అంటే తనకెంతో అభిమానమని తెలిపారు. తనతో 15 ఏళ్లుగా సినిమా చేయాలని చూస్తున్నాను. 'కుబేర'తో ఆ కల నెరవేరింది. శేఖర్ చిత్రాలు మిగతా సినిమాలకంటే చాలా భిన్నంగా ఉంటాయి. అయితే 'కుబేర' కథతో నా దగ్గరికి వచ్చినప్పుడు నేను షాక్ అయ్యాను. శేఖర్... నువ్వు నిజంగానే ఈ సినిమా చేయాలనుకుంటు న్నావా?' అని అడిగాను. అప్పుడు శేఖర్ అవును అని తెలిపాడు. 'కుబేర' కోసం శేఖర్ ఎంతో రీసెర్చ్ చేశాడు. ఈ సినిమాలో ఆయన చెప్పిన కొన్ని ఆసక్తికర విషయాలు విని నేనే షాక్ అయ్యాను. న్యాయంపై ఆయనకు బలమైన నమ్మకం ఉంది. ఏదో ఒక స్కామ్‌నో లేదా ఏ ఒక్కరినో ఆధారంగా చేసుకొని ఈ కథ రాయలేదు. సమాజంలో చూస్తున్న విషయాలనే ఇందులో చెప్పారు. పేద, ధనిక, మధ్యతరగతి కుటుంబాల్లో ఏం జరుగుతుందనే దాన్ని ఇందులో చూపించారు. తాను అనుకున్న కథను చాలా అందంగా స్క్రీన్ మీదకు తీసుకువచ్చాడని నాగార్జున చెప్పుకొచ్చారు. ఇక 'కూలీ' సినిమా విషయానికి వస్తే, ఈ చిత్రంలో నా పాత్ర కీలకంగా ఉండబోతుంది. ఈ సినిమాలో నన్ను నేను చూసుకుని షాక్ అయ్యాను. దర్శకుడు లోకేష్ కనగరాజ్ నన్ను కొత్తగా చూపించబోతున్నాడు. ఇది పూర్తిగా మాస్ ఎంటర్-టైనర్‌గా రాబోతోంది అంటూ నాగార్జున వివరించారు.

## అమితాబ్ వర్క్ హాలిక్

### 2గంటల్లోనే యాడ్ ఫిలిం పూర్తి చేశా

అమితాబ్ బచ్చన్ 82 ఏళ్ల వయసులోనూ చలాకీగా చురుకుగా ఉంటారు. పని ఉంటే రక్కున పూర్తి చేస్తారు. సినిమా షూటింగ్‌లు కూడా ఇలాగే పూర్తి చేస్తారు. తన డైలీ లైఫ్ ÷-టసైల్‌ను తెలియజేస్తూ అగ్ర నటుడు అమితాబ్ బచ్చన్ తరచూ బ్లాగ్‌లో పోస్టులు పెడుతుంటారు. తాజాగా ఆయన తన వర్క్ లైఫ్ గురించి పోస్ట్ పెట్టారు. సుమారు 2 గంటల్లోనే తాను చాలా వర్క్స్ చేశానని చెప్పారు. వర్క్‌లో తన స్పీడ్ చూసి ఒక దర్శకుడు చమత్కారం చేశాడని అన్నారు. ఇంత స్పీడ్‌గా వర్క్ చేయడం కరెక్ట్ కాదని దర్శకుడు తనతో చెప్పారని ఆయన పేర్కొన్నారు. పని చేయడంలో ఎంతో ఆనందం ఉంటుంది. కేవలం రెండు గంటల్లో ఐదు సినిమాలు, రెండు ఫొటోషూట్‌ల కోసం వర్క్ చేశా. అవన్నీ కూడా ఒక వాణిజ్య ప్రకటన కోసమే అయినప్పటికీ ఇంత త్వరగా వాటిని పూర్తి చేసినందుకు ఎంతో సంతోషంగా అనిపించింది. వర్క్‌లో నా స్పీడ్ చూసి దర్శకుడు, సిబ్బంది షాకయ్యారు. పని చేసే విధానాన్ని నేను పాడుచేస్తున్నానంటూ ఆయన చమత్కారం చేశారు. కానీ, నాకు మాత్రం ఇలా వర్క్ చేయడం చాలా సంతోషంగా అనిపించింది. సినిమా పైనే ఆధారపడే ఎంతోమంది కార్మికులను దృష్టిలో ఉంచుకుని వారి కోసమే నేను వరుస వర్క్స్ చేస్తున్నా అని అమితాబ్ బచ్చన్ పేర్కొన్నారు. తాను కెరీర్ ప్రారంభించిన నాటినుంచి ఇప్పటివరకూ సినీ ప్రపంచంలో తాను ఎన్నో మార్పులు చూశానని ఆయన రాసుకొచ్చారు. ఈ వయసులోనూ ఆయన వరుసగా ప్రాజెక్టులు చేయడంపై నెటిజన్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## దళితులపై అక్రమకేసులు దారుణం


- జైలులో ములాఖత్‌లో పరామర్శించిన ఎంపి కొండా



**హైదరాబాద్,జూన్13( వెలుతురు):**
దళితులపై రేవంత్‌రెడ్డి సర్కారు అక్రమ కేసులు నమోదు చేసి జైళ్లకు తరలించడం అన్యాయమని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ నగర శివారు మైలార్‌దేవ్‌పల్లి పరిధి అత్తాపూర్‌లోని స్థానికులపై పెట్టిన అక్రమ కేసులపై పార్లమెంటు-లో ప్రస్తావించనున్నట్లు- తెలిపారు. మూడు రోజుల క్రితం జంతు కళేబరాలను వాంబే కాలనీలోని దళిత వాడకు తరలిస్తుండగా కొందరు యువకులు అడ్డుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో పోలీసులు సుమారు 21 మందిని అరెస్టు చేసి చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఈక్రమంలో చంచల్‌గూడ జైలులో ఉన్న హిందూ దళిత కార్యకర్తలను కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ములాఖత్ ద్వారా పరామర్శించారు. దళిత వాడలో జంతు వ్యర్థ పదార్థాలను వేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ కేసులపై పార్లమెంటులో ప్రస్తావించడమే కాకుండా జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను కలుస్తామన్నారు.

## బిఆర్ఎస్ చేసిన తప్పలను
# మీరూ చేయకండి

- కాంగ్రెస్ ప్రభుత్వానికి కూనంనేని సలహా



**సిద్దిపేట,జూన్13( వెలుతురు):**
మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంపన్నమైన తెలంగాణ రాష్ట్రాన్ని కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టి అప్పుల రాష్ట్రంగా మార్చారని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆరోపించారు. తెలంగాణలో కాళేశ్వరంపై విచారణ జరుగుతోందని అన్నారు. కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో ఇంజనీర్స్‌దే పాత్ర ఉందని తమకు ఏం తెలియదని అనడం సరికాదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తీర్చలేక కుంగిపోతోందని విమర్శించారు. బీఆర్ఎస్ చేసిన తప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం చేయొద్దని కూనంనేని సాంబశివరావు కోరారు.సిద్ధిపేట మాజీ ఎమ్మెల్యే ఎడ్ల గురువారెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కూనంనేని సాంబశివరావు మీడియాతో మాట్లాడారు. దేశ వ్యాప్తంగా చాలా అంశాలపై చర్చ జరుగుతోందని చెప్పుకొచ్చారు. ప్రజలకు హామీలు నెరవేరుస్తామని పార్టీలు మభ్య పెట్టవద్దని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రైతు భరోసా, రుణమాఫీ పూర్తిగా ఇచ్చినట్లు చెబుతూ చేతులు ఎత్తేస్తున్నారని మండిపడ్డారు. జర్నలిస్టుల కోసం ప్రభుత్వం ప్రత్యేక పాలసీని ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. ఎయిర్ ఇండియా ప్రమాదంలో మరణించిన వారికి సంతాపం తెలిపారు. ఈ ప్రమాద ఘటనపై కేంద్రం ప్రభుత్వం పెయిల్ అయిందని విమర్శించారు. మాజీ సీఎం ఈ ప్రమాదంలో మరణించడం దురదృష్టకరమని అన్నారు. ఆర్థికంగా జర్మనీని దాటినట్లు- చెబుతూ కేంద్రం అసంబద్ధ వ్యాఖ్యలు చేస్తూ ప్రజలను మభ్య పెడుతోందని ధ్వజమెత్తారు. అనేక మంది చాలీచాలని జీతాలతో అర్ధాకలితో చాలామంది ఉన్నారని చెప్పారు. విద్య, వైద్యపరంగా మనం 126వ స్థానంలో ఉన్నామని కూనంనేని సాంబశివరావు వివరించారు. ప్రజలను చైతన్యం చేయడంలో సీపీఐ తన కర్తవ్యాన్ని నిర్వహిస్తోందని ఉద్ఘాటించారు. డిసెంబర్ 26వ తేదీన ఖమ్మంలో శతాబ్ది ఉత్సవాలను 5లక్షల మందితో నిర్వహిస్తామని ప్రకటించారు. కేందప్రభుత్వం ఉగ్రవాదులతో చర్చల కోసం సిద్ధంగా ఉన్నది కానీ నక్సలైట్లతో చర్చలకి ఎందుకు ముందుకు రావడం లేదని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రశ్నల వర్షం కురిపించారు.

## మృతుల కుటుంబాలకు తక్షణ పరిహారం

- సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు

**న్యూఢిల్లీ,జూన్13( వెలుతురు):**
అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమానం ప్రమాదానికి సంబంధించి ఇద్దరు వైద్యులు సుప్రీంకోర్టులో ఓ పిటిషన్ దాఖలు చేశారు. తక్షణమే సుమోటోగా విచారణ చేపట్టి, బాధిత కుటుంబాలకు తగిన పరిహారం అందించేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని పిటిషన్‌లో విజ్ఞప్తి చేశారు. మృతుల కుటుంబాలకు అహ్మదాబాద్‌లోని బిజె మెడికల్ కాలేజీ రెసిడెంట్ వైద్యులతో సహా ఒక్కొక్కరికి రూ.50 లక్షల మధ్యంతర పరిహారాన్ని వెంటనే ప్రకటించాలని, వెంటనే పంపిణీ చేయాలని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు లేదా హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తులు, విమానయాన నిపుణులు, ఆర్థికవేత్తలు, బీమా సంస్థల నిపుణులతో కూడిన ఉన్నత స్థాయి నిపుణుల కమిటీని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు- చేయాలని పిటిషన్‌లో అభ్యర్థించారు. త్రివేణి కోడ్కనీ వర్సెస్ ఎయిర్ ఇండియా లిమిటెడ్ కేసులో సుప్రీంకోర్టు ఏర్పాటు- చేసిన సూత్రాల ప్రకారం.. బాధిత కుటుంబాలకు తుది పరిహారాన్ని ఈ కమిటీ నిర్ణయించాలని స్పష్టం చేశారు. దీనితో పాటు-, బాధిత కుటుంబాలు సుదీర్ఘ న్యాయ పక్రియ ద్వారా వెళ్ళాల్సిన అవసరం లేకుండా.. పరిహారం క్లెయిమ్‌లను త్వరగా పరిష్కరించడానికి ఎయిర్ ఇండియా లిమిటెడ్‌ను ఆదేశించాలని పిటిషన్ కోరారు. మృతులకు అర్హులైన బంధువులకు పునరావాస సహాయం, ఉపాధి అవకాశాలు కల్పించేలా కేంద్ర ప్రభుత్వానికి దిశానిర్దేశర చేయాలని పిటిషన్‌లో కోరారు. అలాగే.. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర దర్యాప్తు నిర్వహించి, భవిష్యత్తులో ఇలాంటి విషాదాలు జరగకుండా అవసరమైన చర్యలు తీసుకునేలా సంబంధిత అధికారులను ఆదేశించాలని పిటిషనర్లు సుప్రీంకోర్టును అభ్యర్థించారు.

# తప్పలు కప్పిపుచ్చుకునేందుకు బురదజల్లే యత్నం

- నకిలీ పట్టాలతో పేదలను మోసం చేసిన పేర్నినాని
- దొంగపట్టాలపై విచారణతో వణికి పోతున్నాడు
- అరెస్ట్ భయంతో పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్న నాని
- మండిపడ్డ మంత్రి కొల్లు రవీంద్ర







**మచిలీపట్టణం,జూన్13( వెలుతురు):**
చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు బురదజల్లే కార్యక్రమాలకు మాజీమంత్రి పేర్ని నాని పాల్పడుతున్నాడని మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు. ఎన్నికల్లో తన కొడుకుని గెలిపిచుకోవడం కోసం పడరానిపాట్లు పడి, చేయరాని తప్పులు చేశారని ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి పేర్ని నాని నకిలీ పట్టాల వ్యవహారంపై మంత్రి కొల్లు రవీంద్ర షాకింగ్ కామెంట్స్ చేశారు. పేర్ని నానికి మతిభ్రమించిందని ఆరోపించారు. అరెస్ట్ భయంతో పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇలాంటి నేతలను ఎందరినో చరిత్రలో చూశామని.. అవాకులు చవాకులు పేలిన చాలమంది నేతలు కాలగర్భంలో కలిసిపోయారని ఆక్షేపించారు. దొంగ పట్టాలు సృష్టించి అమాయక పేద ప్రజలకు పంచి పెట్టి మోసం చేశారని మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. ఆనాడు తహసీల్దార్ కార్యాలయంలో అర్ధరాత్రి పూట దొంగ పట్టాలు తయారు చేయడాన్ని తాము రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నామని అన్నారు. స్టేట్ ఫీల్డ్ పేరుతో పట్టాలు ఇచ్చి పేదలను మోసం చేశారని మండిపడ్డారు. నాడు పేర్ని నాని ఇచ్చిన దొంగ పట్టాలపై విచారణ జరుగుతుంటే గజ గజ వణికిపోతున్నాడని సెటైర్లు గుప్పించారు. తండ్రీ కొడుకులు ఇద్దరూ పారిపోయి హైకోర్టుకు వెళ్లి ముందస్తు బెయిల్ పిటీషన్లు వేశారని మంత్రి కొల్లు రవీంద్ర చెప్పారు. ఎన్నికల కోడ్ వచ్చే వరకు తహసీల్దార్‌గా సునీల్ ఉన్నారని చెబుతున్నావ్.. ఎక్కడ ఉన్నారో చెప్పాలని మంత్రి కొల్లు రవీంద్ర సవాల్ విసిరారు. కోడ్ వచ్చిన సమయంలో సునీల్ అనపర్తిలో ఉన్నారని గుర్తుచేశారు. పేర్ని నానికి ఆయన భార్య మీద అంత ప్రేమ ఉంటే పేదల బియ్యం బొక్కేవారా అని ప్రశ్నల వర్షం కురిపించారు. పేర్ని నాని గోడౌన్ నుంచి కాకినాడ పోర్టుకు వెళ్లిన ప్రతి లారీ సీసీ ఫుటేజ్ టోల్ గేట్ల దగ్గర సీసీ కెమెరాల్లో రికార్డ్ అయ్యాయని తెలిపారు. న్యాయాధికారి ఆదేశాలతోనే పేర్ని నాని భార్యను విచారించారని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ప్రెస్‌మీట్‌లు పెట్టి ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్న పేర్ని నానిని చూసి రాష్ట్ర ప్రజలంతా ఒక బఫూన్‌లా చూస్తున్నారు. నీలాంటి వాళ్లు రాజకీయాల్లో అనర్హులు.. నీపై అనర్హత వేటు- వేయాలి. గతంలో 6400 టిడ్కో ఇళ్లు కడితే పేదలు ఇవ్వడానికి మీకెందుకు మనసు రాలేదు.. ఇళ్ల స్థలాల పేరుతో భూములు కొని కమిషన్లకు పాల్పడ్డాడు. గ్రామాల్లో స్మశానాలను సైతం కాజేశారు. మెడికల్ కాలేజ్ భూముల కొనుగోళ్లలో అవినీతి జరిగిందని కాగ్ మొట్టికాయలు వేయడం నిజం కాదా..? గిలకలదిండిలో సీఆర్జెడ్ భూములిస్తే పట్టాలు రావని ఆ నాడు మేము పోరాడం. కలెక్టర్‌ని నకిలీ పట్టాల విషయంలో కోర్టు మెట్లు- ఎక్కే పరిస్థితి తీసుకొచ్చావ్.. ఆ నాడు నేను పోరాట ఫలితంగానే నువ్వు అక్కడి పేదలకు భూములు కొని ఇచ్చారు.. ఆ భూముల కొనుగోళ్లలోనూ కమిషన్లు కొట్టు-కున్నారు. బందరుకోటలో గతంలో నువ్వు ఇచ్చిన దేవనబోయిన రాము భూములకు ఇప్పటికీ పట్టాలు రాని పరిస్థితి.. బందరు పోర్టును నేనే కట్టా.. నేనే కట్టా అంటు-న్నావ్..నాడు మేం చేసిన ఉద్యమ ఫలితమే బందర్ పోర్టు. 2006లో బందర్ పోర్టును రాజశేఖరరెడ్డి గోగులేరుకు తరలిస్తే నాకు అభ్యంతరం లేదని సంతకం పెట్టిన వ్యక్తివి నువ్వు.. ఆ తర్వాత మేం చేసిన ప్రజా ఉద్యమానికి దిగి వచ్చి మా అమ్మ మీద ఒట్టు-.. పెదపట్నంలోనే పోర్టు అన్న వ్యక్తివి కూడా నువ్వే.. 2014 ఎన్నికల్లో పోర్టు పనులు ప్రారంభించకపోతే కోనేరుసెంటర్‌లో మోకాళ్లపై నిలబడి ముక్కును నేలకు రాసి రాజకీయ సన్యాసం తీసుకుంటానన్న వ్యక్తి నువ్వు కాదా' అని మంత్రి కొల్లు రవీంద్ర ప్రశ్నల వర్షం కురిపించారు. గత టీడీపీ ప్రభుత్వం 2014లో వచ్చిన తర్వాత ల్యాండ్ పూలింగ్, ల్యాండ్ పర్చేజింగ్, భూసేకరణ పాలసీల కింద భూములు సేకరించాం. భూముల సేకరణలో అనేక ఇబ్బందులు పెట్టావ్. రెండుసార్లు జగన్‌ని తీసుకొచ్చి భూములు ఇవ్వకుండా అడ్డుకునే ప్రయత్నం చేశావ్.. వీటన్నింటినీ అధిగమించి గత టీ-డీపీ ప్రభుత్వంలో పోర్టు పనులు ప్రారంభిస్తే 2019లో అధికారంలోకి వచ్చిన మీరు ఆ పనులు ఆపివేశారు. గతంలో బాలశౌరి పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి కొంత నిధులు తెస్తే ఎన్నికల ముందు పోర్టు పనులు ప్రారంభించారు. నేడు ఆ పనులను 67శాతం మేం పూర్తి చేశాం. 2026 జూన్ తర్వాత పోర్టును ఆపరేషన్‌లోకి తీసుకువస్తాం. ప్రభుత్వ అధికారులను, ఉద్యోగులను బెదిరించాలని చూస్తే సహించేది లేదు. అధికారులపై అభియోగాలు మోపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. మసులా బీచ్ ఫెస్టివల్ గురించి మాట్లాడే అర్హత నీకు లేదు.. మంగినపూడి బీచ్‌ను పర్యాటకంగా తీర్చిదిద్దేందుకు బీచ్ ఫెస్టివల్ నిర్వహించాం. మచిలీపట్నం అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నాం' అని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు.

## ఇక్రిశాట్ స్కూల్‌ను సందర్శించిన పవన్

- మార్క్ శంకర్ అడ్మిషన్ కోసమేనని సమాచారం





**పటాన్‌చెరు,జూన్13( వెలుతురు):**
ఏపి డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ హైదరాబాద్ శివారు సంగారెడ్డి జిల్లాలోని పటాన్ చెరు వెళ్లారు. శుక్రవారం మధ్యాహ్నం ఆయన ఇక్రిశాట్‌లోని ఇంటర్నేషనల్ స్కూల్ ఆఫ్ హైదరాబాద్‌ను సందర్శించారు. ఒక తండ్రిగా తన విధి నిర్వహణ కోసం డిప్యూటీ- సిఎం సెలవు తీసుకున్నారని, కుమారుని అడ్మిషన్ కోసం ఆయన అక్కడికి వెళ్లారని సమాచారం. అడ్మిషన్‌కు సంబంధించి వివరాలను సేకరించారని, పాఠశాలలో సౌకర్యాలను కూడా తనిఖీ చేసినట్లు తెలుస్తోంది. అయితే దీనిపై అధికారిక వార్త వెలువడలేదు. ఇటీవల సింగపూర్‌లో మార్క్ శంకర్ చదువుతున్న పాఠశాలలో అగ్ని ప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. మార్క్ శంకర్‌ను తీసుకువచ్చేందుకు చిరంజీవి, ఆయన భార్య సురేఖలతో కలిసి డిప్యూటీ- సిఎం పవన్ కళ్యాణ్ సింగపూర్ వెళ్లారు. మార్క్ శంకర్‌ను ఇక్కడికి తీసుకుని వచ్చేందుకు నిర్ణయించి ఇక్రిశాట్ ఐఎస్‌హెచ్‌ను సందర్శించి.. అక్కడి టీచర్లతో మాట్లాడారు. కుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్‌ను ఇక్రిశాట్‌లో చేర్పించేందుకే పవన్ అక్కడకు వెళ్లినట్లు- తెలుస్తోంది. సింగపూర్‌లోని స్కూల్‌లో జరిగిన ప్రమాదంలో పవన్, అన్నా లెజినోవా కుమారుడు మార్క్ శంకర్ గాయపడ్డారు. ఈ ఘటనలో మార్క్ కాళ్లు, చేతులకు గాయాలయ్యాయి. అంతేకాకుండా ఊపిరితిత్తుల్లోకి పొగ వెళ్లడంతో ఇబ్బందిపడ్డాడు. ప్రమాదం జరిగిన వెంటనే మార్క్ శంకర్‌ను ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేశారు. కుమారిడికి ప్రమాదం జరిగిన సమయంలో పవన్ కళ్యాణ్ అల్లూరి సీతారామారాజు జిల్లా అరకు పర్యటనలో ఉన్నారు. ప్రమాదం విషయం తెలిసిన వెంటనే డిప్యూటీ- సీఎం హుటాహుటిన సింగపూర్‌కు వెళ్లారు. అక్కడ చికిత్స తరువాత మార్క్ శంకర్‌ను ఇండియాకు తీసుకుని వచ్చేశారు. అనంతరం ఇక్కడ కూడా కొద్దిరోజుల పాటు- చిన్నారికి చికిత్స చేయించారు. ఇప్పుడు మార్క్ శంకర్ పూర్తిగా కోలుకున్నారు. ఈ ఘటన తర్వాత కుమారుడు మార్క్ శంకర్‌ను ఇండియాలోనే చదవించాలని పవన్ నిర్ణయించినట్లు- సమాచారం. అందులో భాగంగానే పటాన్‌చెరులోని ఇక్రిశాట్‌లో మార్క్‌ను చేర్పించేందుకే అడ్మిషన్ కోసం పవన్ అక్కడకు వెళ్లినట్లు- తెలుస్తోంది.

## అక్రిడేషన్ పాలసీని సరళీకృతం చేయాలి

### వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు సంజయ్





**హైదరాబాద్,జూన్13( వెలుతురు):**
తెలంగాణలో జర్నలిస్టుల అక్రిడేషన్ల విధివిధానాలను వెంటనే ప్రకటించి, అర్హులైన వారందరికీ వీలైనంత త్వరగా కార్డులు ఇవ్వాలని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు సంజయ్ ఉపాధ్యాయ డిమాండ్ చేశారు. అక్రిడేషన్ పాలసీని సరళీకృతం చేయాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ఏడాది నుంచి ఈ అంశాన్ని తేల్చకపోవడం సమంజసం కాదన్నారు. తెలంగాణ పర్యటనలో భాగంగా శుక్రవారం హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు- చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పటిష్ఠమైన ఇన్సూరెన్స్, ఆసుపత్రులలో ఉచిత చికిత్స, ఆరోగ్య కార్డులు తదితర అంశాలతో పాటు- తెలంగాణ పాత్రికేయుల సమస్యలపై ముఖ్యమంత్రిని కలిసి త్వరలో వినతిపత్రం ఇవ్వనున్నట్లు- సంజయ్ పేర్కొన్నారు. రైళ్లు, విమానాల టికెట్లలో జర్నలిస్టులకు రాయితీ ఇవ్వాలని, టోల్ ఛార్జీలను పూర్తిగా రద్దు చేయాలని తాము పోరాడుతున్నట్లు తెలిపారు. సెప్టెంబరులో దిల్లీలో భారీ ర్యాలీ నిర్వహించి, ఈ అంశాలను ప్రధాని నరేంద్ర మోదీకి విన్నవిస్తామని చెప్పారు. జర్నలిజం ప్రింట్ మీడియా నుంచి మొదలై వివిధ రూపాలకు విస్తరించినందున పాత చట్టాలను సవరించాల్సిన అవసరం ఉందన్నారు. ఆ పక్రియలో పాత్రికేయులకూ భాగస్వామ్యం కల్పించాలని కోరారు. ఎమ్మెల్యేలు, మంత్రులు, గెజిటెడ్ అధికారులకు కల్పించే సౌకర్యాలను జర్నలిస్టులకు వర్తింపజేయాలన్నారు. ప్రస్తుతం దేశంలోని 16 రాష్ట్రాల్లో తమ పాత్రికేయుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నామని, దేశంలోని అన్ని రాష్ట్రాల్లో తమ సభ్యులు ఉన్నారని సంజయ్ ఉపాధ్యాయ తెలిపారు. జాతీయ స్థాయిలో బీఎంఎస్‌కు అనుబంధంగా పనిచేస్తున్నామని, త్వరలో నేపాల్‌కు కూడా విస్తరించబోతున్నట్లు- వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యూజేఐ రాష్ట్ర అధ్యక్షుడు రాణా ప్రతాప్, ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు అనిల్ దేశాయ్, సిద్ధిరెడ్డి శ్రీనివాసరెడ్డి , కార్యదర్శి క్రాంతి, హైదరాబాద్ సిటీ- అధ్యక్షుడు బాలకృష్ణ పాల్గొన్నారు. జాతీయ విద్యా విధానం-2020, మీడియా పాత్ర అనే అంశంపై డబ్ల్యూజేఐ ఆధ్వర్యంలో శనివారం ఉదయం ఉస్మానియా యూనివర్సిటీలో జాతీయ సెమినార్ నిర్వహించనున్నట్లు- డబ్ల్యూజేఐ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు నందనం కృపాకర్ తెలిపారు. సాయంత్రం 5 గంటలకు ఉత్తమ జర్నలిస్టులకు పురస్కార ప్రదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు- చెప్పారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

## మానసిక ఆరోగ్యానికి వన్ స్టాప్ వన్ సొల్యూషన్

- అమృత సంకల్ప్ క్లినిక్ ప్రారంభించిన కెటిఆర్



**హైదరాబాద్,జూన్13( వెలుతురు):**
మానసిక ఆరోగ్యానికి వన్ స్టాప్ వన్ సొల్యూషన్ సరైన మార్గమని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. హైదరాబాద్ మాదాపూర్‌లో అమృత సంకల్ప్ పేరుతో ఏర్పాటు చేసిన క్లినిక్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మానసిక అనారోగ్యాన్ని కేవలం అనారోగ్య సమస్యగా మాత్రమే కాదని, వెల్‌నెస్ లెన్స్ ద్వారా కూడా చూడాలని అన్నారు. ఈ మార్పునకు నాయకత్వం వహించడానికి డాక్టర్ సురేంద్ర ముందుకు రావడం ప్రశంస నీయమని కొనియాడారు. దీర్ఘకాలిక భావోద్వేగ స్థితిస్థాపకతను పెంపొందించడంతో పాటు- మానసిక అనారోగ్యానికి చికిత్స చేసే క్లినిక్ సమగ్ర విధానాన్ని ఆయన ప్రశంసించారు. మీ క్లినిక్ పిల్లలు, పెద్దలు, వృద్ధులకు క్రమబద్ధమైన సంరక్షణను అందిస్తుందని పేర్కొన్నారు. దీంతో ఒత్తిడి, ఆందోళన, నిరాశ, సంబంధ సమస్యలు, ఓసీడీ, వ్యసనంతో పాటు- మరింత తీవ్రమైన పరిస్థితులతో సహా విస్తృతశ్రేణి సమస్యలను పరిష్కరిస్తుందని అన్నారు. మానసిక ఆరోగ్యం శారీరక ఆరోగ్యంతో పాటు- ముఖ్యమైనదని కేటీ-ఆర్ అన్నారు. ప్రస్తుతం ఉన్న జీవనశైలి వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు- మానసిక ఆరోగ్యం కూడా అత్యంత ముఖ్యమైనదిగా ప్రపంచవ్యాప్తంగా గుర్తించబడుతోంది. కేవలం శారీరక బాధలు మాత్రమే కాకుండా, మానసిక రుగ్మతలు, సమస్యల విషయంలో కూడా ప్రజలు అవసరమైన వైద్యుల సహాయాన్ని పొందాల్సిన అవసరం ఉంది. ఇలాంటి సందర్భంలో ఈ రోజు ప్రారంభించిన ఈ తరహా సౌకర్యాలు అందరికీ ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. అనేక మానసిక సమస్యలను తల్లిదండ్రులకు, స్నేహితులకు చెప్పుకునే పరిస్థితి లేకపోవడం వల్ల... మానసిక నిపుణులు, మానసిక వైద్యుల సహకారంతో స్వాంతన పొందే అవకాశం కలుగుతుంది. మానసిక సమస్యలకు చికిత్స తీసుకోవడం అనేది అవమానకరం కాదనే విషయాన్ని సమాజం అర్థం చేసుకోవాలి. దీనిపై ఉన్న నెగటివ్ అభిప్రాయం మారాల్సిన అవసరం ఉంది.' అని కేటీఆర్ అన్నారు. మానసిక సమస్యల కారణంగా చాలామంది ఆత్మహత్య లాంటి తీవ్రమైన నిర్ణయాలు తీసుకుంటున్నారని.. ప్రాణం కోల్పోవడం కంటే మానసిక చికిత్స తీసుకోవడం ఎంతో సులభమనీ విషయం ప్రతి ఒక్కరూ గ్రహించాలని సూచించారు. అమృత సంకల్ప్ మానసిక శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇవ్వడం, సమాజానికి తిరిగి ఇవ్వడం నా మార్గం అని డాక్టర్ సురేంద్ర అన్నారు. అమృత సంకల్ప్ అనేది కేవలం ఒక క్లినిక్ మాత్రమే కాదని, మానసిక ఆరోగ్యాన్ని ఎలా అర్థం చేసుకోవాలి, ఎలా పరిష్కరించాలి అనే దానిని పునర్నిర్మించడానికి ఇది ఒక ఉద్యమం అని తెలియజేశారు.




Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com